సాహితీ
గత వారం నుంచి పై వెన్నెల
ఇతర రాష్ట్రాలు, ప్రపంచ దేశాల
ముఖ్యమైన పరిణామాలు
సామాజిక, ఆర్థిక, రాజకీయ
పుస్తక సమీక్షలు
ప్రతి ఆదివారం 'వార్త' మెయిన్‌లో
ఒక పూర్తి పేజీ

తెలుగు జాతీయ దినపత్రిక
# వార్త
epaper.vaartha.com WWW.VAARTHA.COM
అమరావతి fb.com/vaartha
PUBLISHED FROM VIJAYAWADA, HYDERABAD, VISAKHAPATNAM, RAJAHMUNDRY, KADAPA, NIZAMABAD, ONGOLE, WARANGAL, TIRUPATHI, ANANTAPUR, KURNOOL, KARIMNAGAR, MAHABUBNAGAR, KHAMMAM, NELLORE, NALGONDA, GUNTUR, TADEPALLIGUDEM,SRIKAKULAM
23-10-2022 ఆదివారం సంపుటి : 28 సంచిక : 263, పేజీలు : 12 వెల : 8.00

ఇటలీ మొదటి మహిళా ప్రధానిగా
## జార్జియామెలోని
9లో

సునాక్‌కు 100 మంది ఎంపీల మద్దతు

# సంక్షేమంపై అప్రమత్తం

### క్షేత్ర స్థాయిలో అధికారుల పర్యటనలు
### 'గడపగడపకు'లో పనుల పూర్తికి చర్యలు
### వ్యవసాయ సంస్కరణలపై నిరంతర పర్యవేక్షణ: సిఎం జగన్



**విజయవాడ,అక్టోబరు22,ప్రభాతవార్త ప్రతినిధి:** ప్రజాసంక్షేమ పథకాలు అమలు విషయంలో అధికారుల నిరంతర పర్యవేక్షణ కచ్చితంగా ఉండాలని ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి వైఎస్ జగన్మోహనరెడ్డి కీలకాదేశాలు జారీ చేసారు.అర్హులైన లబ్దిదారులకు సంక్షేమ పథకాలు అందుకుంటే,అందుబాటులోకి తేవాలన్నారు.వార్డు,గ్రామ సచివాలయాలకు రూ.20లక్షలు నిధులు కేటాయిస్తున్నట్లు తెలిపారు.గడప,గడపకు కార్యక్రమం ద్వారా ప్రజలనుంచి లభించిన ఫీడ్ బ్యాక్ ద్వారా అభివృద్ధి పనులకు ఈనిధులు వ్యయం చేయాలన్నారు.మురుగునీటి పారుదల వ్యవస్థ మెరుగుదల,ప్రతి ఇంటి మంచినీటి సరఫరా సదుపాయాలను కల్పించాలన్నారు.గ్రామ సచివాలయ వ్యవస్థలో అలసత్వం, అవినీతికి తావివ్వకూడదన్నారు. ప్రభుత్వ వ్యవస్థలో పనితీరుపై జిల్లా కలెక్టర్లు నిరంతరం పర్యవేక్షించాలన్నారు.కచ్చితంగా అధికారులు క్షేత్రస్థాయిలో ప్రభుత్వ వ్యవస్థలపై పర్యవేక్షణ కలిగివుండాలన్నారు. ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ అభివృద్ధి కార్యక్రమాలపై సీఎం జగన్ నిరంతరం అధికారులను ఆరా తీసుకున్నారు. సమాచారశాఖ ద్వారా లభించిన సమాచారాన్ని అనుసరించి సీఎం జగన్ అధికారులనుంచి అప్డేట్ సమాచారాన్ని తీసుకుంటున్నారు.ఈ సందర్భంగా ఆయన అధికారులకు మార్గదర్శనం చేస్తూ ప్రజలకు అందించే సేవలకు సంబంధించి ఇచ్చిన టైం లైన్‌లోనే పనిచేయాలన్నారు. వారానికి రెండు సార్లు కలెక్టరు,నాలుగు సార్లు జాయింట్ కలెక్టర్లు గ్రామ సచివాలయాలను సందర్శించాలన్నారు. నెలకు రెండు పార్లు హెచ్‌వోడీలు, సెక్రటరీలు ,గ్రామ సచివాలయాలకు వెళ్లాలన్నారు.200మందితో ఇప్పటికే కాల్‌సెంటరు ఏర్పాటు చేసామన్నారు.

ఎప్పటి కప్పుడు గ్రామ సచివాలయాల్లో సేవలను ఈ కాల్‌సెంటరు పర్యవేక్షిస్తుందని సిఎం జగన్ స్పష్టంచేసారు. నాడు,నేడు పాఠశాలల్లో తొమ్మిది అంశాలతో పాటు కిచెన్‌ను కుడా జత చేసామన్నారు. ఈ పది అంశాలకు సంబంధించి ఇకపై స్కూళ్లు తెరిచే సమయానికి అప్రమత్తంగా ఉండాలన్నారు.రెండో మన బడి.నాడు,నేడు పనుల్లో నాణ్యతపైన కలెక్టర్లు,జెసీలు పర్యవేక్షించాలన్నారు. 1085 టాయిలెట్లుపై స్లాబులు వేయాల్సివుందన్నారు. వాటిని కుడా పూర్తి చేయాలని సూచించారు. 55,607 అంగన్‌వాడీ కేంద్రాల్లో కుడా కుడా నాడు,నేడు కింద వసతులు ఏర్పాట్లు వేగంగా ఏర్పాటు చేయాలన్నారు. అద్దెభవానాల్లోఉన్న అంగన్‌వాడీ కేంద్రాలను సొంత భవనాల్లో మార్చే విషయంలో శ్రద్ధ ≫2



# నింగిలోకి మార్క్-3

### ఒకేసారి 36 యుకె ఉపగ్రహాల ప్రయోగం
### ప్రపంచ అంతరిక్ష వాణిజ్యరంగంలోకి భారత్

**పర్వతరెడ్డి శ్రీనివాసులురెడ్డి / శ్రీహరికోట**

సాధారణంగా ఉదయం పూట సూర్యుడు ఉదయిస్తాడు. అయితే ఆదివారం అర్ధరాత్రి ఈ దృశ్యం ఆవిష్కృతమైంది. భారత కాలమానం ప్రకారం 12 గంటల 7 నిమిషాల 40 సెకన్లకు మన తెలుగునేల శ్రీహరికోట నుంచి అతి బరువైన ఉపగ్రహ వాహక ప్రయోగ నౌక అంతరిక్షానికి దూసుకెళ్లింది. షార్‌లోని సెకండ్ లాంచ్ ప్యాడ్ నుంచి శాస్త్రవేత్తలు దీన్ని ప్రయోగించారు. సరిగ్గా 24 గంటల కౌంట్‌డౌన్ నిర్విఘ్నంగా పూర్తి చేసుకుంది. ప్రపంచ వాణిజ్య తీరాలకు భారత్ విజయగర్వంతో మెరిసిపోయేలా ఈ రాకెట్ ప్రయాణం కొనసాగింది. భూమికి 601 కిలోమీటర్ల లోఎర్త్‌ఆర్బిట్‌లో లండన్‌కుచెందిన వన్‌వెబ్‌కంపెనీవారి 36 కమ్యూనికేషన్ ≫2



# 75 వేలమందికి నియామక పత్రాలు

### 10 లక్షల పోస్టుల మేళాను ప్రారంభించిన ప్రధాని మోడీ

**న్యూఢిల్లీ:** ప్రధానమంత్రి నరేంద్రమోడీ శనివారం 'రోజ్‌గార్ మేళ్లాను ప్రారంభించారు. ఈ మేళాలో భాగంగా 10 లక్షల పోస్టులను భర్తీ చేస్తామని ప్రధాని ప్రకటించిన విషయం తెలిసిందే. అందులో భాగంగా దేశవ్యాప్తంగా ప్రభుత్వ ఉద్యోగాలకు ఎంపికైన 75 వేలమందికి ప్రధాని నియామక పత్రాలను ఎలక్ట్రానిక్ విధానంలో అందజేశారు. ఈ సందర్భంగా వీడియో కాన్ఫరెన్స్ ద్వారా ప్రధాని ప్రసంగించారు.

ఉపాధి కల్పన, స్వయం ఉపాధి కోసం కేంద్ర ప్రభుత్వం చేపట్టిన చర్యల్లో ఇదో కీలక మైలురాయి అని ప్రధాని అన్నారు. యువతకు అత్యధిక ఉద్యోగాల కల్పనకు కేంద్ర ప్రభుత్వం అనేక విధాలుగా కృషిచేస్తోందని ప్రధాని అన్నారు.

యువతను దేశానికి గొప్ప బలంగా తన ≫2

### ప్రపంచ వారసత్వ సంపదగా
# ధవళేశ్వరం

### బ్యారేజీ గుర్తింపు మనందరికీ గర్వకారణం
### ఐసిఐడి అవార్డు స్వీకరణ బహిరంగ సభలో రాష్ట్ర జలవనరులశాఖ మంత్రి అంబటి రాంబాబు, మంత్రి తానేటి వనిత, ఎంపి భరత్, ఎమ్మెల్యే జక్కంపూడి రాజా



శనివారం ధవళేశ్వరం బ్యారేజి వద్ద జరిగిన బహిరంగసభలో ప్రసంగిస్తున్న మంత్రి అంబటి

**ధవళేశ్వరం, అక్టోబరు 22, ప్రభాతవార్త :** ప్రపంచ వారసత్వ సంపదగా ధవళేశ్వరం బ్యారేజీ గుర్తింపు మనందరికీ గర్వకారణమని రాష్ట్ర జలవనరులశాఖా మంత్రి అంబటి రాంబాబు, జిల్లా ఇంచార్జి మంత్రి సిహెచ్ వేణుగోపాల్, హోంమంత్రి తానేటి వనితలు పేర్కొన్నారు. శనివారం స్థానిక ధవళేశ్వరం బ్యారేజీ ప్రాంతంలో ఐసిఐడి అవార్డు స్వీకరణ అనంతరం బహిరంగ సభను ఏర్పాటు చేశారు. ఈ సభకు ఎమ్మెల్యే జక్కంపూడి రాజా అధ్యక్షత వహించారు. ముఖ్య అతిథిగా మంత్రులు అంబటి, సిహెచ్ వేణుగోపాల్, తానేటి వనిత, స్పెషల్ కలెక్టర్ పోలవరం ఇరిగేషన్ ప్రాజెక్టు ప్రవీణ్ ఆదిత్య, ఇతర అధికారులు, రైతులు హాజరయ్యారు. ముందుగా మంత్రులు స్థానిక ప్రజా ప్రతినిధులు స్థానిక బ్యారేజీవద్ద ఉన్న సర్ ఆర్థర్ కాటన్ దొర, స్వర్గీయ వైఎస్ రాజశేఖర్‌రెడ్డి విగ్రహాలకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం గోదావరి నదికి పూజలు నిర్వహించారు. ఈ సందర్భంగా రాష్ట్ర జలవనరులశాఖా మంత్రి అంబటి రాంబాబు మాట్లాడారు. కరువు కాటకాలతో ఈ ప్రాంతం అల్లాడుతుంటే 1847లో బ్రిటీష్ ప్రభుత్వం కాటన్ దొరను ఇక్కడ అధ్యయనం చెయ్యడం కోసం పంపించడం జరిగిం దన్నారు. ఆనాడు సర్ ఆర్థర్ కాటన్ దొర బ్యారేజీ నిర్మాణం పనులు చేపట్టి పూర్తి చెయ్యడం ద్వారా నేడు కూడా ఇక్కడి ప్రజలు గుండెల్లో చిరస్థాయిగా నిలిచారన్నారు. ఇదే సందర్భంలో మరో వ్యక్తిని గుర్తు చేసుకోవాల్సి ఉందన్నారు. ఆయన డాక్టర్ వైఎస్ రాజశేఖరరెడ్డి అని పోలవరం ప్రాజెక్టు పనులు ప్రారంభించడం జరిగిందన్నారు.ఆనాడు కాటన్ మహాశయుడు నిర్మించిన ప్రాజెక్టు 100 ఏళ్లు దాటి ఇక్కడి ప్రాంతం సస్యశ్యామలం అవ్వడంతో ప్రపంచ వారసత్వ సంపదగా గుర్తింపు రావడం జరిగిందని తెలిపారు. వైఎస్ రాజశేఖరరెడ్డి పులిచింతల ప్రాజెక్టు నిర్మాణం చేపట్టి పూర్తి చేశార న్నారు. రెండు కోట్ల సిఎస్ఆర్ నిధులతో కాటన్ బ్యారేజీ రహదారి పనులు పూర్తి చెయ్యడం జరుగుతుందన్నారు. కాటన్ మ్యూజియంను కూడా అభివృద్ధి చేసే చర్యలు తీసుకుంటామన్నారు. ఐసిఐడి ఆధ్వర్యంలో ప్రపంచ హెరిటేజ్ స్ట్రక్చర్ కార్యక్రమం భారతదేశంలో జరుగుతుండగా, ఆ కార్యక్రమం విశాఖపట్నంలో నిర్వహించడం జరుగుతోందని మంత్రిఅన్నారు. మంత్రి తానేటి వనిత మాట్లాడుతూ కాటన్ బ్యారేజీ నిర్మాణం వల్ల ఉభయ గోదావరి జిల్లాలు అన్న పూర్ణగా ప్రత్యేక గుర్తింపు పొందడం జరిగింద న్నారు. రెండు పంటలు పండే దిశగా బ్యారేజీ నిర్మాణం చేపట్టడం జరిగిందన్నారు. బ్యారేజీపై రహదారిని పూర్తి స్థాయిలో అభివృద్ధి చేసేందుకు మరిన్ని నిధులు ఇవ్వాలని కోరారు. కాటన్ బ్యారేజీ గొప్పతనం గుర్తించి అవార్డు రావడం ప్రపంచ వ్యాప్తంగా మరింత ఆనందంగా ≫2

### కేంద్రాన్ని ప్రశ్నించే దమ్ము
# జగన్ సర్కార్‌కు లేదు

### ఎపిలో బిజెపికి నూకలైనా రావు: పిసిసి చీఫ్ శైలజానాథ్

**అనంతపురం, అక్టోబర్ 22 ప్రభాతవార్త బ్యూరో:** రాష్ట్ర సమస్యలపై కేంద్ర ప్రభుత్వంని ప్రశ్నించే దమ్ము, ధైర్యం వైఎస్ జగన్‌మోహన్‌రెడ్డి నేతృత్వంలోని ప్రభుత్వానికిలేదని ఏపిసిసిఅధ్యక్షుడు డా.సాకే శైలజానాథ్ ధ్వజమెత్తారు. శనివారం అనంతపురం జిల్లా కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో ప్రెస్‌మీట్‌నిర్వహించారు. ఈ కార్యక్రమం డిసిసి అధ్యక్షులు బండ్లపల్లి ప్రతాప్‌రెడ్డి అధ్యక్షతన జరిగింది. పిసిసిఅధ్యక్షులు శైలజానాథ్ మాట్లాడుతూ.. రాహుల్ గాంధీ పాదయాత్ర మనకు నాలుగు విషయాన్ని సూచిస్తుందన్నారు. గమనించండి ఈ దేశం ప్రమాదంలో పడింది. ఈదేశ రాజ్యాంగం ప్రమాదంలో పడింది. ప్రభుత్వ సంస్థలు ప్రమాదంలో పడ్డాయి. దేశ ప్రజల ఆస్తులు కూడా తమవి కాకుండా పోయిన రోజు చూస్తున్నాం. ఈ రాష్ట్రాన్ని పరిపాలిస్తున్నది బిజెపి పార్టీ అని మా నాయకుడు రాహుల్ గాంధీ స్పష్టంగా చెప్పారన్నారు. అధికార, ప్రతిపక్ష పార్టీలు రాష్ట్రానికి జరిగిన అన్యాయాన్ని అడిగే ధైర్యం కూడా చేయటం లేదన్నారు. రాజరిక వ్యవస్థ అంతానికి కాంగ్రెస్ పార్టీ పోరాడింది.

కానీ ఈరోజు ఢిల్లీలో ఒక రాజు రాష్ట్రంలో ఒక రాజు వారి చెప్పింది పోలీసు వారికి వేదం. రాష్ట్రానికి జరిగిన అన్యాయాన్ని కేంద్ర ప్రభుత్వాన్ని ప్రశ్నించే ధైర్యం వీరికి లేదు. ఆంధ్రప్రదేశ్‌కు ప్రత్యేక హోదా 10 సంవత్సరాలు కావాలని ఇస్తామని చెప్పిన బిజెపి పెద్దమనుషులు ఎక్కడికి పోయారు సిగ్గు లేకుండా ఏ మొహం పెట్టుకుని మాట్లాడుతారు. ఈ రాష్ట్రంలో బిజెపి పార్టీకి నూకలు కాదు కదా మంచి నీళ్లు కూడా ముట్టవు. ఈ రాష్ట్ర బిజెపి నాయకులకు అంత యోగ్యత ఉంటే విశాఖపట్నం ఉక్కు కర్మాగారాన్ని ప్రైవేటీకరణ చేయకుండా ఆపమనిచెప్పండి. అమరావతి రాజధాని ప్రకటించమని చెప్పండన్నారు.



శనివారం మీడియాతో మాట్లాడుతున్న శైలజానాథ్



### కాంగ్రెస్‌కు పూర్వ
# వైభవం తథ్యం

### కర్నూలు జిల్లాలో రాహుల్ పాదయాత్రలో పాల్గొన్న టిఎస్ఆర్

**కర్నూలు,అక్టోబరు 22,ప్రభాతవార్త బ్యూరో :** భారత్ జోడోయాత్రలో భాగంగా జాతీయ కాంగ్రెస్ పార్టీ ఉపాధ్యక్షుడు రాహుల్‌గాంధీని కేంద్ర మాజీ మంత్రి డా.టి సుబ్బరామిరెడ్డి కలిశారు. భారత్ జోడో యాత్ర ఏపిలోని కర్నూలు జిల్లాలో ఇటీవల దిగ్విజయంగా పూర్తి చేసుకుని కర్ణాటకలో అడుగు పెట్టారు. కర్నూల్‌లో పర్యటించిన సందర్భంగా ఆయనను కేంద్ర మాజీ మంత్రి,కాంగ్రెస్ వర్కింగ్ కమిటీ శాశ్వత ఆహ్వానితులు డా.టి సుబ్బరామిరెడ్డి కలిశారు.

ఈ సందర్భంగా టిఎస్సార్ మాట్లాడుతూ భారత్ జోడో యాత్రలో రాహుల్‌గాంధీకి జనం బ్రహ్మరథం పడుతున్నారని అన్నారు. కర్నూల్ జిల్లాలోకూడా విశేష స్పందన కనిపించిందన్నారు. ఆంధ్రప్రదేశ్‌లో కీలక అభివృద్ధి అంశాలపై కాంగ్రెస్ పార్టీ కట్టుబడి ఉన్నందున రాష్ట్రంలో కాంగ్రెస్‌కు పూర్వవైభవం వస్తుందనే ఆశాభావాన్ని టిఎస్సార్ వ్యక్తం చేశారు. మర్యాదపూర్వకంగా కలుసుకున్న టిఎస్సార్ శాలువాతో రాహుల్‌ని సత్కరించారు. పార్టీలో సీనియర్ నాయకుడిగా తనకంటూ ఓ ప్రత్యేకత కలిగిఉన్న సుబ్బరామిరెడ్డిని రాహుల్‌గాంధీ ఈ సందర్భంగా ఆప్యాయంగా పలకరించారు.

### అమరావతే
# గెలుస్తుంది
### - చంద్రబాబు నాయుడు



**మంగళగిరి, అక్టోబరు 22, ప్రభాతవార్త :** ఏడేళ్ల క్రితం ఇదే రోజున ఉద్దండ్రాయునిపాలెంలో ప్రధాని నరేంద్ర మోడీ చేతుల మీదుగా ప్రజా రాజధాని అమరావతికి శంకుస్థాపన జరిగింది.కనీసం వెయ్యేళ్ల పాటు తెలుగుజాతి గుండెచప్పుడుగా అమరావతి నగరం నిలుస్తుందని ఆనాడు అందరం ఆకాంక్షించాం, పాలకుల తుగ్లక్ ఆలో చనల కారణంగా అంతా నాశనం అయ్యింది.అమరావతి అంటే 28వేలమంది రైతుల త్యాగం,కోట్లమంది సంకల్పం ప్రాంతాలకు అతీతంగా ఆంధ్రులు అమరావతిని తమకు గర్వకారణంగా భావించారు. ఎన్నికల ముందు అమరావతిని స్వాగతించిన వ్యక్తి...అధికారంలోనికి రాగానే మాట మార్చి మోసం చేశాడు.అమరావతి రైతుల మహాపాదయాత్రపై వైఎస్సార్సీ కుతంత్రాలు సాగవు, ఆంధ్రుల రాజధాని అమరాతే.అమరావతి మళ్లీ ఊపిరి పోసుకుంటుంది.5కోట్ల ఆంధ్రుల ఆకాంక్ష నెరవేరుతుంది. నిజం, న్యాయం, త్యాగం, సంకల్పం ఉన్న అమరావతే నిలుస్తుంది,అమరావతే గెలుస్తుంది. ఇదే ఫైనల్, అని నారా చంద్రబాబు నాయుడు ట్విట్టర్ ద్వారా ప్రకటించారు.

## ఇద్దరు మావోయిస్టు దళ సభ్యులు అరెస్ట్

**చింతూరు, అక్టోబరు 22, ప్రభాతవార్త :** అల్లూరి సీతారామరాజు జిల్లా చింతూరు మండలం పోలీస్ స్టేషన్ పరిధిలో పుంగ్ గుట్ట శివారు అటవీ ప్రాంతంలో మావోయిస్టు పార్టీకి చెందిన ఏరియా కమిటీ సభ్యుడు మరియు శబరి ఏరియాల మిలిషియా కమాండర్ అయిన ముచ్చిక బుద్ర అలియాస్ సంతోష్, సంతు మరియు కొవ్వాసి, మణికుమార్‌లను పోలీసులు అరెస్టు చేశారు. ఈ సందర్భంగా శనివారం చింతూరు పోలీస్ సబ్ డివిజన్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన పాత్రికేయుల సమావేశంలో ఓఎస్డీ కృష్ణకాంత్ మాట్లాడుతూ మావోయిస్టు కార్యకలాపాలు అరికట్టడంలో భాగంగా స్టేట్ స్పెషల్ పోలీస్ పార్టీ మరియు సిఆర్పీఎఫ్ సిబ్బంది ముందస్తు సమాచారం మేరకు పొంగుట గ్రామ శివారు అటవీప్రాంతంలో నిర్వహిస్తు ండగా అనుమానితులుగా అడవిలో తిరుగుతూ ముందు పాతరలు అమర్చేందుకు ప్రయత్నిస్తున్నారు.

# ఇక్కట్లు దాటి గట్టెక్కుతున్న ధాన్యం

### ఇక వర్షాలు రాకపోతే కష్టం ఫలించినట్లే
### నవంబర్ 3 నుండి ధాన్యం కొనుగోలు
### ఖరీఫ్‌లో 6.11 లక్షల మెట్రిక్ టన్నుల సేకరణ



**నరసాపురం- ప్రభాతవార్త :** మూడు వరదలు ముప్పుతిప్పలు పెట్టిన వర్షాలు పొంగి ప్రవహించిన మురుగు కాలువలు గట్లు తెగి మీదపడ్డ పంటకాలువలు మురుగుకాలువలు వీటన్నిటిని తట్టుకుని రైతు కష్టానికి అండగా నిలవాలని ఎంతోకొంత ధాన్యలక్ష్మి కరుణించింది. ఉమ్మడి పశ్చిమగోదావరిజిల్లాల్లో దాదాపు 10 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని ఈ ఖరీఫ్‌లో సేకరించాలని సర్కారు లక్ష్యంగాపెట్టుకుంది. ఇందుకోసం గోనెసంచులు సిద్ధంచేస్తోంది. గతంలోవలె కాకుండా ఎంతోకొంత దళారులను తగ్గించి రైతు భరోసా కేంద్రాల ద్వారా ధాన్యాన్ని సేకరించాలని ఈ రెండు జిల్లాల్లోనూ దాదాపు 500 కొనుగోలు కేంద్రాలను కూడా ఏర్పాటుచేస్తోంది. తీరప్రాంతంలో కాకుండా ఎగువప్రాంతంలో ధాన్యం ఇప్పటికే నెమ్మదిగా గట్టుకుచేరుతోంది. ముదురు ఆకుమడులు ముగ్గడంతో బరకానికి చేరింది. పలుమండలాల్లో ఎగరపోతలు ప్రారంభించారు. పశ్చిమగోదావరి జిల్లాలో 2022 ఖరీఫ్ సీజన్‌లో 5.41 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం ఉత్పత్తి చేయడానికి అంచనా వేసారు. అయితే వాతావరణం అనుకూలించకపోవడంతో 3.61 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం సేకరించడానికి లక్ష్యంగా పెట్టుకున్నారు. జిల్లాలో 90 లక్షల గోనె సంచులు అవసరం కాగా ఎంఎల్ఎస్ పాయింట్ల వద్ద 5లక్షల 30 వేలు, మిల్లర్ల వద్ద 35 లక్షలు గోనె సంచులను అందుబాటులో ఉంచారు.

ఆర్‌బికెలకు అనుసంధానంగా తూకం కేంద్రాలను గుర్తించి ఇప్పటికే మ్యాపింగ్ పూర్తిచేసారు. 296 ఆర్‌బికెలకు 204 మిల్లులను అనుసంధానం చేస్తూ మ్యాపింగ్ పూర్తిచేయడం జరిగింది. ధాన్యం రవాణాకు 236 వాహనాలు అవసరం అవుతాయని అంచనావేసారు. ఖరీఫ్ సీజన్‌లో రైతుల నుండి ధాన్యం కొనుగోలుకు ఎటువంటి ఇబ్బంది లేకుండా తగిన కార్యాచరణను చేపట్టారు. మద్దత్తు ధర సాధారణ రకం క్వింటాకు రూ.2040లు, ఎ-గ్రేడ్ ధాన్యానికి రూ.2060లుగా రేటును నిర్ధారించారు.

కేవలం ధాన్యం కొనుగోలు చేయడమే కాకుండా బియ్యాన్ని కూడా ఇతర ప్రాంతాలకు ఎగుమతి చేయడానికి తగిన మార్గాలను కూడా ఈసారి అన్వేషిస్తున్నారు. ధాన్యం కొనుగోలు విషయంలో ఇప్పటికే జిల్లాకలెక్టర్ పి. ప్రశాంతి, పౌర సరఫరాల శాఖ మేనేజింగ్ డైరెక్టర్ జి. వీరపాండ్యన్ పర్యటించి అటు అధికారులకు ఇటు మిల్లర్లతోనూ అవగాహన సదస్సులు కూడా జరుపుతున్నారు.

## పవన్ కల్యాణ్‌పై మహిళా కమిషన్ అసహనం
### చర్యలు తీసుకొంటామన్న చైర్‌పర్సన్
3లో

# జిఎస్‌ఎల్‌వి మార్క్3 రాకెట్ ప్రయోగం ఎంతో ప్రత్యేకం

## భవిష్యత్‌లో భారత్ నుంచి మరిన్ని కమర్షియల్ ప్రయోగాలు: ఇస్రో ఛైర్మన్ ఎస్.సోమనాథ్

**శ్రీహరికోట (తడ), అక్టోబరు 22 ప్రభాతవార్త:** శ్రీహరికోట నుంచి ప్రయోగిస్తున్న జీఎస్‌ఎల్‌వీ మార్క్3 రాకెట్ ప్రయోగం ఎంతో ప్రత్యేకత కలిగి ఉందని, ఇది ప్రతిష్టాత్మకమని భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ ఛైర్మన్ ఎస్.సోమనాథ్ పేర్కొన్నారు. శనివారం అర్ధరాత్రి రాకెట్ ప్రయోగానికి ముందు సమీపంలోని సూళ్లూరుపేటలో ఉన్న శ్రీచెంగాళమ్మ ఆలయంలో ఆయన రాకెట్ ప్రయోగం విజయవంతం కావాలని కోరుతూ పూజలు చేశారు. ఈ సందర్భంగా మీడియాతో మాట్లాడుతూ ఇస్రో ఇప్పటిదాకా ప్రయోగించిన అన్ని తరహా రాకెట్ల లోనూ మార్క్3 అతిపెద్ద రాకెట్‌గా చెప్పారు. యూకేకు చెందిన వన్‌వెబ్ ఇండియా వారి 36 ఉపగ్రహాలను అంతరిక్షంలోకి మోసుకెళ్లనున్న జీఎస్‌ఎల్‌వీ మార్క్3ని ఎల్‌వీఎం3 ఎం2గా ప్రయోగిస్తున్నామన్నారు. ఈ తరహా రాకెట్‌ను 2004నుంచి ఇస్రో అభివృద్ధి చేసిందని చెప్పారు. పీఎస్‌ఎల్‌వీ, జీఎస్‌ఎల్‌వీ రాకెట్ల కన్నా భిన్నమైన మార్క్3 రాకెట్‌లో ఇప్పటికి జరిపిన నాలుగు ప్రయోగాలు సక్సెస్ సాధించాయని సోమనాథ్ గుర్తు చేశారు. అందులో చంద్రయాన్2 కూడా ఉందని ఆయన అన్నారు. శనివారం అర్ధరాత్రి 12 గంటల 7 నిమిషాల 40 సెకన్లకు జరిగే రాకెట్ ప్రయోగం ద్వారా ఒకేసారి 36 విదేశీ ఉపగ్రహాలను ప్రయోగిస్తున్నామని, ఇదే విధంగా మరో రాకెట్‌ను రూపొందించి వన్‌వెబ్ ఇండియా వారివే ఇంకో 36 ఉపగ్రహాలను వచ్చే ఏడాది ప్రథమార్థంలో ప్రయోగిస్తామని ఆయన చెప్పారు. కమర్షియల్ శాటిలైట్ల ప్రయోగాల వల్ల ఇస్రోకు ఏమాత్రం ఆదాయం వస్తోందని ప్రశ్నించగా, అది కమర్షియల్ అరేంజ్‌మెంట్ అంటూ నవ్వుతూ సమాధానం దాటవేశారు.



సూళ్లూరుపేటలో శ్రీచెంగాళమ్మకు పూజలు చేస్తున్న ఇస్రో ఛైర్మన్ సోమనాథ్

**వచ్చే నెలలోనే పీఎస్‌ఎల్‌వీ ప్రయోగం**

నవంబర్ నెలలో పిఎస్‌ఎల్‌వి సీ-54 రాకెట్ ప్రయోగం షార్ నుంచి జరుపుతున్నామని ఇస్రో ఛైర్మన్ సోమనాథ్ వెల్లడించారు. ఈ రాకెట్ ద్వారా నావిగేషన్ అవసరాల కోసం ఓషన్ శాట్-3 ఉపగ్రహంతో పాటు భూటాన్, ఇస్రో సంయుక్తంగా తయారు చేసిన ఇంకో ఉపగ్రహం, మరో నాలుగు కమర్షియల్ శాటిలైట్లను ప్రయోగిస్తున్నట్లు ఆయన చెప్పారు. పిఎస్‌ఎల్‌వీ రాకెట్‌కు సంబంధించి షార్‌లో చివరి ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. డిసెంబర్‌లో ఎస్ఎస్‌ఎల్‌వీ రాకెట్ ప్రయోగం ఉంటుందని సోమనాథ్ చెప్పారు. ఇటీవల ప్రయోగించిన తొలి ఎస్ఎస్‌ఎల్‌వీ ఆశించిన విధంగా విజయవంతం కాలేదని, ఇదే తరహా మరో రాకెట్‌ను రూపొందించి డిసెంబర్‌లో ప్రయోగిస్తున్నామన్నారు. భవిష్యత్‌లో అతిపెద్ద ప్రయోగాలకు, కమర్షియల్ లాభాలకు జీఎస్‌ఎల్‌వీ మార్క్3 రాకెట్ ప్రయోగపడుతుందని, చంద్రయాన్-3, మానవ రహిత, మానవ సహిత గగన్‌యాన్‌ల ప్రయోగానికి ఈతరహా రాకెట్లనే ఉపయోగిస్తామన్నారు. అయితే ఆదిత్య ఎల్-1 ఉపగ్రహ ప్రయోగానికి మాత్రం పీఎస్‌ఎల్‌వీ రాకెట్‌ను ఎంచుకున్నట్లు ఇస్రో ఛైర్మన్ తెలిపారు.

**శ్రీహరికోటలో అందరూ ఆసక్తిగా...**

అర్ధరాత్రి రాకెట్ ప్రయోగం కావడంతో షార్ అంతా సందడి నెలకొంది. శ్రీహరికోటలోని రెండవ ప్రయోగ వేదిక నుంచి 36 కమ్యూనికేషన్ శాటిలైట్లను మోసుకెళ్లే జీఎస్‌ఎల్‌వీ మార్క్3 (ఎల్‌వీఎం3-ఎం2) రాకెట్ ప్రయోగం కోసం దేశం మొత్తం ఆసక్తిగా ఎదురు చూస్తోంది. ఇక ఈ రాకెట్ ప్రయోగం జరుగుతున్న ప్రదేశంలో ఉత్సాహం చెప్పనక్కరలేదు. బాహుబలిగా పేరున్న ఈ అతిపెద్ద రాకెట్ రాత్రి పూట దూసుకెళితే ఆ వెలుగులు అత్యంత స్పష్టంగా కనిపిస్తాయని శ్రీహరికోటతో పాటు సమీప గ్రామాల ప్రజలు కూడా ఎదురు చూస్తూ కనిపించారు. దీనికితోడు షార్‌లో వీక్షకుల గ్యాలరీ సిద్ధం చేయడంతో శనివారం సాయంత్రం నుంచి ఆ పరిసర ప్రాంతాల్లో చిన్నారుల కేరింతలు సందడి నెలకొంది. షార్ అధికారులు సందర్శకుల కోసం కొన్ని ఏర్పాట్లు చేశారు. ప్రత్యేక వాహనాల్లో తరలివచ్చిన వీక్షకులు షార్ ప్రధాన గేటుకు సమీపం నుంచే పులికాట్ తీరంలో వేసిన రోడ్డుపై వీక్షకుల గ్యాలరీ చేరుకున్నారు. మరోవైపు మీడియా సెంటర్‌లో ఈ రాకెట్ ప్రయోగం కోసం ఉత్కంఠగా మీడియా ప్రతినిధులు ఎదురు చూశారు. ఇంకోవైపు మిషన్ కంట్రోల్ సెంటర్‌లో ఇస్రో శాస్త్రవేత్తలతో పాటు యూకేకి చెందిన ఈసా శాస్త్రవేత్తలు, న్యూస్పేస్ ఇండియా లిమిటెడ్ అధికారులు, వన్‌వెబ్ కంపెనీ ప్రతినిధులు ఆశీనులయ్యారు.




# ధవళేశ్వరం

≫ ఉందన్నారు. రెండు పంటలకు బ్యారేజీ ద్వారా నీరు అందించేలా ఇరిగేషన్ అధికారులు కృషి అభినందనీయమన్నారు. గతంలో వైఎస్ రాజశేఖరరెడ్డి నేడు వైఎస్ జగన్ మరిన్ని జలవనరుల ప్రాజెక్టుల నిర్మాణం చేస్తూ వ్యవసాయాన్ని పండుగగా చెయ్యడం జరిగిందన్నారు. కాటన్ బ్యారేజీకి పూర్వ వైభవాన్ని తీసుకుని వచ్చే దిశలో నిధులు కేటాయించాలని కోరారు. రాజమహేంద్ర వరం ఎంపి మార్గాని భరత్‌రామ్ మాట్లాడుతూ వంద సంవత్సరాల పాటు ఈ ప్రాంతం ప్రజలు ఉండటమే ఈ అవార్డు రావడానికి కారణమన్నారు. అందుకు కారణం వైఎస్ రాజశేఖరరెడ్డి అని కొనియాడారు. ధవళేశ్వరం బ్యారేజీ రోడ్డును పూర్తి స్థాయిలో అభివృద్ధి చెయ్యాలని కోరడం జరిగిందన్నారు. మనకు ఉన్న సంపదకు అంతర్జాతీయంగా గుర్తింపు పొందడం, దానిని పరిరక్షించడం కూడా అంతే ముఖ్యమన్నారు. ఎమ్మెల్యే జక్కంపూడి రాజా మాట్లాడుతూ తూర్పుగోదావరి జిల్లా వాసిగా ఈ రోజు ధవళేశ్వరం బ్యారేజీకి ప్రపంచ వారసత్వ సంపద గుర్తింపుపొందడం ఎంతో గర్వకారణమన్నారు. ఈ వేడుకలను రైతులు, మహిళలు, ఈ ప్రాంత ప్రజల మధ్య జరగడం చారిత్రాత్మకమైన ఘట్టంగా అభివర్ణించారు. జిల్లా పరిషత్ ఛైర్మన్, రిటైర్డ్ ఇరిగేషన్ ఎస్ఈ విప్పర్తి వేణుగోపాలరావు మాట్లాడుతూ రూ.3800 కోట్లు డెల్టా ఆధునీకరణకు నిధులు విడుదల చేసిన ఘనత వైఎస్ రాజశేఖరరెడ్డికే దక్కిందన్నారు. భావితరాలకు సర్ ఆర్థర్ కాటన్ గొప్పతనాన్ని తెలియజేసేలా కాటన్ మ్యూజియం ఆధునీకరించాలని కోరారు.

రాజమహేంద్ర వరం రూరల్ కోఆర్డినేటర్ చందన నాగేశ్వర్‌మాట్లాడుతూ ఈప్రాంతం ఎంతో సస్యశ్యామలంగా ఉందంటే దానికి గల ప్రధాన కారణం సర్‌ఆర్థర్ కాటన్ అని కొనియాడారు. కడియం మండలం నర్సరీ అభివృద్ధిచెందడానికి ఈ బ్యారేజీ ప్రధాన కారణమన్నారు. బ్యారేజీ ఉన్న ప్రాంతానికి రూరల్ కోఆర్డినేటర్‌గా నేను వ్యవహరించడం ఎంతో గర్వంగా ఉందన్నారు. తొలుత జ్యోతి ప్రజ్వలనతో కార్యక్రమాన్ని ప్రారంభించారు. అనంతరం సర్ ఆర్థర్ కాటన్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పించారు. ఈ కార్యక్రమంలో భాగంగా రాష్ట్ర వ్యాప్తంగా ఇరిగేషన్ శాఖ సహాయ ఇంజనీర్లుగా నియమించిన వారికి నియమాక పత్రాలు అందజేశారు.

# నియామక పత్రాలు

≫ ప్రభుత్వం భావిస్తుందన్నారు. యువతలో నైపుణ్యాభివృద్ధిపై దృష్టి సారించామని ప్రధాని తెలిపారు. ప్రధానమంత్రి కౌశల్ వికాస్ యోజన కింద దేశంలోని పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా యువతకు శిక్షణ ఇచ్చేందుకు పెద్ద కార్యక్రమాన్ని చేపట్టినట్లు ప్రధాని గుర్తు చేశారు. కోటీ 25 లక్షలమందికి స్కిల్ ఇండియా అభియాన్ కింద శిక్షణ ఇచ్చినట్లు పేర్కొన్నారు. గతంలో ఎన్నడూ లేనివిధంగా స్వయం ఉపాధి కార్యక్రమాల్ని చేపట్టినట్లు ప్రధాని గుర్తు చేశారు. అంతర్జాతీయంగా పరిస్థితి ఏమాత్రం బాగా లేకున్నా, ఆ ప్రభావం మన దేశంపై పడకుండా పలుచర్యలు చేపట్టినట్లు ప్రధానితెలిపారు. ఈ కార్యక్రమంలో దేశవ్యాప్తంగా పలురాష్ట్రాలనుంచి కేంద్రమంత్రులు, బిజెపిఎంపీలు పాల్గొన్నారు. కేంద్ర ప్రభుత్వ ఉద్యోగాలకు ఎంపికైనవారికి నియామక పత్రాలు పంపించగా, వాటిని మంత్రులు, ఎంపీలు అందజేశారు. ఇప్పుడు కొత్తగా నియమితులైన 75 వేలమంది కేంద్ర ప్రభుత్వ పరిధిలోని 38 మంత్రిత్వ విభాగాల్లో చేరనున్నారు. కరోనా మహమ్మారి వల్ల వందేళ్లలోనే అతిపెద్ద సంక్షోభాన్ని ప్రపంచం ఎదుర్కొన్నదని ప్రధాని గుర్తు చేస్తూ..ప్రస్తుత ప్రపంచ పరిస్థితి ఏమీ బాగాలేదన్నారు. మహమ్మారి ప్రభావం ప్రపంచమంతటా ఉన్నదని, పెద్దపెద్ద ఆర్థిక వ్యవస్థలు కూడా సతమతమయ్యాయన్నారు. కరోనా ప్రభావం వల్ల చాలా దేశాల్లో నిరుద్యోగం, ద్రవ్యోల్బణం గరిష్ఠాలకు చేరుకున్నాయన్నారు. ఇలాంటి సమస్యలను కేవలం 100 రోజుల్లో పరిష్కరించలేమన్నారు. అందుకోసం కొన్ని సాహసాలు చేయకతప్పదన్నారు. అడ్డంకులు ఎదురైనా ప్రజల సహకారంతో దేశాన్ని ఆర్థికంగా కాపాడుకోగలుగుతున్నామన్నారు.

### SINGAM KUIL WHITE SATURDAY
DrawDate on:22/10/22

**DAY - SINGAM SERIES Dr No:157**
1st Prize Rs.100000/- 486497
2nd Prize Rs.7000/- 66559
3rd Prize Rs.3500/-
12641 13833 21617 31091 59123
64662 73288 75433 77428 95083
4th Prize Rs.200/-
2450 2887 4026 4204 4311 4890 5196
7006 7957 8651
5th Prize Rs.100/-
1056 2314 5059 5451 5553 6281 6564
6874 8838 9373
6th Prize Rs.50/-
0034 2165 3397 4632 6518 8085 9339
0111 2194 3444 4718 6579 8092 9360
0157 2206 3587 4736 6585 8216 9393
0400 2350 3606 5133 6629 8277 9402
0420 2481 3614 5589 6787 8421 9429
0460 2540 3647 5851 7005 8501 9578
0893 2546 3662 5863 7046 8557 9599
0906 2551 3769 5882 7221 8562 9638
1183 2665 3809 5951 7365 8566 9662
1208 2687 3868 6122 7375 8704 9909
1291 2746 3948 6175 7538 8861
1584 2752 3954 6255 7665 8893
1732 2761 4059 6271 7762 8922
1754 2931 4260 6344 7988 9148
1973 3053 4417 6483 8063 9256

**DAY - KUIL SERIES Dr No:157**
1st Prize Rs.100000/- 857271
2nd Prize Rs.7000/- 59748
3rd Prize Rs.3500/-
05365 33676 52871 68278 71718
81864 82837 84203 86292 88935
4th Prize Rs.200/-
0662 0809 1546 1673 4382 5010 5212
6139 7452 8640
5th Prize Rs.100/-
0700 1428 1801 2816 4196 6485 6631
8997 9083 9883
6th Prize Rs.50/-
0110 1637 2752 4287 5845 7734 9155
0144 1762 3112 4302 5854 7833 9370
0186 1825 3233 4587 6003 7871 9497
0266 1866 3235 4657 6121 7952 9592
0318 1902 3344 4804 6127 7956 9678
0325 1969 3520 4836 6387 8009 9701
0513 2072 3556 4915 6395 8150 9734
0581 2144 3607 4936 6439 8513 9835
0636 2255 3744 5554 6500 8525 9930
0644 2291 3910 5601 6608 8584 9964
0854 2295 3929 5649 6839 8714
0895 2308 3997 5687 6999 8772
1269 2458 4040 5770 7274 8815
1486 2578 4180 5784 7321 8854
1498 2715 4218 5797 7509 8877

### ROSA DEER DIAMOND SATURDAY
DrawDate on:22/10/22

**DAY - ROSA SERIES Dr No:157**
1st Prize Rs.100000/- 173825
2nd Prize Rs.7000/- 36470
3rd Prize Rs.3500/-
03338 13429 22504 28241 47631
53418 58812 64370 73764 99815
4th Prize Rs.200/-
0175 1000 3377 4134 4360 4415 5839
7266 8154 8187
5th Prize Rs.100/-
0853 1452 4465 4574 5543 5637 6222
7018 8338 8550
6th Prize Rs.50/-
0049 1545 3096 4585 6216 7608 9161
0397 1653 3104 4704 6289 7693 9210
0422 1668 3230 4864 6318 7836 9211
0610 1777 3324 4903 6376 7918 9454
0650 1859 3348 5020 6416 7935 9472
0666 1883 3433 5034 6555 8181 9506
0729 1906 3518 5278 6609 8399 9774
0792 2178 3886 5286 6693 8554 9777
1011 2187 3905 5357 6909 8634 9787
1120 2212 3991 5423 7250 8765 9956
1140 2710 4096 5503 7325 8807
1301 2978 4163 5739 7366 8821
1460 2986 4221 5794 7428 8903
1505 3038 4225 5909 7472 8997
1507 3043 4305 5960 7587 9128

**DAY - DEER SERIES Dr No:157**
1st Prize Rs.100000/- 785184
2nd Prize Rs.7000/- 21782
3rd Prize Rs.3500/-
11304 16636 25663 37629 45204
48447 72300 76917 83334 90152
4th Prize Rs.200/-
0919 0974 1161 1675 2533 2887 6256
7497 9320 9683
5th Prize Rs.100/-
0523 1531 2468 5782 6446 7270 8216
8589 8647 9821
6th Prize Rs.50/-
0010 2231 3722 5021 5999 7463 9326
0034 2305 3808 5066 6074 7480 9415
0119 2408 3813 5077 6080 7518 9541
0183 2530 4069 5109 6264 7775 9568
0411 2692 4323 5170 6335 7919 9779
0469 2858 4424 5207 6363 8206 9791
0554 2999 4475 5345 6412 8304 9806
0941 3130 4505 5362 6435 8306 9923
1087 3219 4606 5457 6477 8324 9960
1212 3550 4607 5475 6574 8488 9991
1325 3555 4755 5527 6867 8588
1363 3598 4756 5538 7032 8854
1648 3642 4789 5748 7156 8911
1660 3652 4858 5844 7356 8975
1818 3657 4960 5992 7362 9322

### THANGAM VAIRAM SKILL SATURDAY
DrawDate on:22/10/22

**DAY - THANGAM SERIES Dr No:157**
1st Prize Rs.100000/- 375346
2nd Prize Rs.7000/- 12738
3rd Prize Rs.3500/-
04023 05590 10181 37080 44002
47141 68286 73375 79020 85738
4th Prize Rs.200/-
0037 2509 3398 4336 4631 5113 5290
7943 8273 8287
5th Prize Rs.100/-
0259 0696 1880 2361 3353 4379 4856
6035 6942 9175
6th Prize Rs.50/-
0097 1048 2529 4637 6509 8099 9468
0177 1117 2583 4640 6590 8261 9500
0211 1136 2612 5093 6600 8514 9513
0224 1289 2623 5196 6761 8516 9555
0257 1510 2805 5304 6915 8655 9580
0287 1535 2825 5311 6928 8664 9589
0339 1576 2971 5549 7061 8758 9678
0382 1610 3126 5825 7158 8931 9684
0479 1656 3531 5860 7210 9058 9924
0525 1709 3660 6114 7257 9060 9926
0723 1992 3663 6127 7469 9070
0799 2107 3847 6266 7490 9264
0880 2196 3938 6386 7909 9273
0913 2225 4141 6436 8002 9323
0988 2380 4542 6474 8088 9390

**DAY - VAIRAM SERIES Dr No:16**
1st Prize Rs.50000/- 299568
2nd Prize Rs.7000/- 25275
3rd Prize Rs.3500/-
07987 22679 23995 29526 36039
36323 51493 55593 60670 77271
4th Prize Rs.200/-
0362 0455 0813 1926 3068 5342 6558
8049 8863 9941
5th Prize Rs.100/-
0027 1741 2157 2786 5132 6327 7258
8184 8729 8797
6th Prize Rs.50/-
0074 1419 2858 4634 5933 7024 9166
0136 1453 2967 4771 5982 7176 9275
0137 1745 3006 4991 6062 7246 9573
0253 1760 3024 5058 6088 8155 9681
0416 1829 3033 5102 6197 8156 9774
0488 1954 3113 5141 6199 8541 9777
0506 2006 3145 5276 6259 8573 9840
0566 2185 3217 5389 6271 8650 9916
0580 2374 3259 5423 6288 8652 9967
0680 2414 3659 5459 6333 8671 9981
0839 2436 3708 5515 6512 8759
0965 2440 3959 5541 6534 8858
0991 2478 4243 5587 6680 8915
1128 2534 4250 5888 6779 9053
1351 2678 4302 5891 6829 9063

### NALLANERAM MANI SKILL SATURDAY
DrawDate on:22/10/22

**DAY - NALLANERAM SERIES Dr No:157**
1st Prize Rs.50000/- 252316
2nd Prize Rs.7000/- 31014
3rd Prize Rs.3500/-
15138 16421 19476 33223 35209
37093 49826 54256 67023 99951
4th Prize Rs.200/-
1314 2397 3308 5595 6508 6962 7478
8009 9699 9865
5th Prize Rs.100/-
0429 0982 2259 3402 7168 7980 8386
8698 8734 9507
6th Prize Rs.50/-
0050 1619 3013 4792 6023 7737 9165
0292 1630 3062 4793 6110 7743 9176
0358 1665 3158 4806 6240 7787 9244
0921 1821 3207 4819 6521 7850 9247
0929 1887 3438 4897 6530 8439 9253
0956 2002 3625 4924 6578 8556 9526
1036 2012 3835 4943 6642 8661 9628
1099 2115 3948 5030 6948 8665 9696
1294 2337 4147 5218 6983 8779 9703
1351 2434 4175 5224 7199 8807 9750
1383 2471 4272 5282 7237 8891
1445 2522 4338 5483 7396 8960
1488 2528 4591 5519 7490 8993
1504 2635 4727 5525 7557 9044
1537 2993 4751 5723 7584 9139

**DAY - MANI SERIES Dr No:16**
1st Prize Rs.50000/- 751411
2nd Prize Rs.7000/- 63955
3rd Prize Rs.3500/-
06933 13456 33419 36696 56237
59860 67107 70013 78659 89508
4th Prize Rs.200/-
2148 2622 3927 4397 5745 6233 6794
7134 8477 9043
5th Prize Rs.100/-
0322 0810 1521 1605 1925 2175 4184
7353 7729 9053
6th Prize Rs.50/-
0214 1742 3401 4329 5758 6839 9064
0543 2030 3487 4367 5819 6863 9127
0678 2058 3489 4399 5884 6874 9175
0701 2425 3528 4556 5979 7069 9250
0725 2591 3608 4584 6292 7106 9328
0819 2780 3663 4646 6317 7295 9489
0868 2795 3673 4647 6335 7640 9728
0970 2921 3688 4771 6392 7891 9795
0992 3007 3824 5080 6442 8344 9825
1036 3009 3946 5092 6447 8412 9968
1064 3024 4090 5118 6517 8588
1071 3084 4210 5426 6617 8597
1210 3128 4279 5432 6618 8705
1548 3190 4302 5565 6619 8938
1568 3196 4322 5597 6754 8975

### KUMARAN VISHNU WAVE SATURDAY
DrawDate on:22/10/22

**DAY - KUMARAN SERIES Dr No:157**
1st Prize Rs.50000/- 384838
2nd Prize Rs.7000/- 74604
3rd Prize Rs.3500/-
02688 09481 17781 25449 30882
37016 91181 92239 94572 98397
4th Prize Rs.200/-
1246 2487 2598 3165 4057 4619 5141
5290 6159 6861
5th Prize Rs.100/-
0381 1015 1335 1369 2633 4531 4728
5206 6851 7536
6th Prize Rs.50/-
0096 2294 3880 4864 6617 7520 8967
0165 2438 4019 4924 6658 7676 9061
0349 2509 4080 5171 6689 7844 9284
0355 2596 4084 5202 6782 7852 9313
0471 2609 4143 5240 6901 7880 9489
0520 2641 4230 5241 6908 7914 9495
1030 2950 4254 5666 7061 8058 9809
1324 3085 4284 5679 7116 8106 9816
1381 3261 4297 5730 7153 8113 9838
1450 3422 4425 5931 7323 8293 9977
1597 3570 4495 6104 7338 8302
1718 3610 4516 6140 7433 8357
1823 3776 4655 6436 7441 8364
1964 3838 4662 6505 7446 8486
2217 3861 4666 6587 7455 8857

**DAY - VISHNU SERIES Dr No:157**
1st Prize Rs.50000/- 936729
2nd Prize Rs.7000/- 67946
3rd Prize Rs.3500/-
05406 10400 16908 29645 35199
49433 58378 66015 81224 98965
4th Prize Rs.200/-
0018 0269 1280 2641 4260 5707 5763
6150 7110 9126
5th Prize Rs.100/-
4099 4191 5272 5661 6145 6680 7710
8357 8598 9599
6th Prize Rs.50/-
0030 1818 3366 4588 5828 7319 9047
0036 1827 3389 4594 5972 7575 9129
0159 1902 3450 4612 6055 7599 9161
1036 2123 3498 4681 6212 7717 9602
1065 2455 3556 4843 6230 7747 9635
1112 2462 3695 4879 6284 7837 9646
1143 2618 3791 4884 6395 7941 9844
1164 2650 3868 5045 6477 7961 9859
1273 2663 3941 5159 6560 8122 9909
1308 2753 3971 5242 6876 8160 9924
1321 2899 4043 5288 6906 8334
1518 2940 4108 5364 7146 8728
1599 3108 4185 5407 7197 8753
1627 3162 4306 5541 7232 8781
1811 3268 4495 5557 7259 8801

### SWARNALAXMI LION GOLD SATURDAY
DrawDate on:22/10/22

**SWARNALAXMI SERIES Dr No:157**
1st Prize Rs.50000/- 281302
2nd Prize Rs.7000/- 46801
3rd Prize Rs.3500/-
13433 24309 24800 35962 46330
57670 68620 79436 81740 92229
4th Prize Rs.200/-
0029 0120 0809 1143 1608 1770 4632
5530 5661 6420
5th Prize Rs.100/-
0383 1141 4061 4577 5295 5971 7456
7750 7877 9882
6th Prize Rs.50/-
0060 1995 3667 4587 5574 7631 9116
0222 2201 3717 4673 5586 7778 9166
0239 2303 3718 4687 5611 7950 9237
0240 2445 3743 4698 5866 7964 9426
0244 2488 3746 4772 6023 8082 9613
0373 2540 3755 5043 6084 8221 9614
0553 2593 3784 5078 6115 8461 9673
0612 2641 3841 5145 6222 8560 9798
0831 2822 4034 5172 6229 8594 9867
0845 2917 4105 5292 6522 8655 9912
1411 2997 4164 5310 6561 8758
1499 3282 4197 5317 6703 8763
1628 3307 4202 5371 6862 8848
1808 3475 4215 5448 6989 8865
1872 3609 4585 5567 7491 9000

**DAY - LION SERIES Dr No:16**
1st Prize Rs.50000/- 256720
2nd Prize Rs.7000/- 91210
3rd Prize Rs.3500/-
12990 23795 34437 45530 56277
67175 67735 67930 78968 89450
4th Prize Rs.200/-
0486 1211 1691 2947 3327 5109 5600
6201 6860 7258
5th Prize Rs.100/-
0171 1720 1978 2212 3437 3723 4588
5576 6847 9809
6th Prize Rs.50/-
0173 1529 2935 4386 6389 8128 9071
0267 1660 3057 4416 6401 8137 9077
0599 1686 3138 4946 6533 8143 9082
0618 1727 3190 5093 6539 8169 9087
0674 1983 3228 5210 6619 8231 9125
0761 2121 3320 5247 6673 8306 9274
0877 2402 3333 5525 6696 8576 9495
0901 2442 3441 5713 6890 8598 9501
0950 2548 3447 5758 7050 8679 9843
1071 2549 3497 5897 7073 8846 9992
1337 2591 3515 5910 7265 8933
1367 2690 3604 6156 7828 9024
1370 2732 3712 6175 7861 9026
1477 2840 3848 6255 8068 9047
1478 2923 4351 6312 8094 9061

# సంక్షేమంపై అప్రమత్తం

≫ పెట్టాలన్నారు. వాటిని వైఎస్సాఆర్ ప్రీప్రైమరీ స్కూల్స్ కింద తీసుకుని వచ్చిన నేపథ్యంలో అందుకు అనుగుణంఅ మౌళిక సదుపాయాలు,విద్యార్థులకు భాషజ్ఞానం, చదువు పట్ల అవగాహన కల్పించాలన్నారు. ఇంగ్లీషు మీడియంలో వారికి అన్ని చెప్పాలన్నారు.22979 కేంద్రాలు అద్దె భవనాల్లో ఉన్నాయని అధికారులు గతంలో నివేదిక ఇచ్చారు.వాటిలో ఇప్పటికి ఎన్నింటికి సొంత భవనాలు వచ్చాయో సమాచార నివేదికలు కావాలన్నారు.లేని వాటికి నూతన భవనాలను సమకూర్చాలన్నారు. ఎరువుల లభ్యతపై వ్యవసాయశాఖతో కలెక్టర్లు సమన్వయం చేసుకుని రైతులకు ఇబ్బంది లేకుండా అందించాలని సీఎం వైఎస్ జగన్ అన్నారు. మండల స్థాయిలో ఎంత అవసరమన్నారు.ఎంత లభ్యత ఉంది అనే అంశాలను పర్యవేక్షించాలని అధికారులను సూచించారు.ఈ నెలలో ఎరువులకు అధిక డిమాండ్ ఉంటుందని కలెక్టర్లు దానిపై దృష్టి సారించాలని సీఎం జగన్ సూచించారు. ఉపాధి హామీ పనులు(నరేగా)కు సంబంధించి ప్రతి జిల్లాలో రూ.10 కోట్లుకు సంబంధించిన మెటీరియల్ కాంపోనెంట్‌కు అవకాశం ఉందన్నారు.ప్రతి జిల్లాలో రూ.10కోట్లు ప్రతివారం మెటీరియల్ కాంపొనెంట్‌ను వినియోగించుకోవాలని లక్ష్యంగా పెట్టకుని పనులు చేపట్టాలన్నారు. గ్రామ సచివాలయాలు,రైతు భరోసా కేంద్రాలు,వైఎస్ఆర్ హెల్త్ క్లినిక్కులును పూర్తి చేయడం,అంగన్‌వాడీ కేంద్రాల నిర్మాణాలు,స్కూల్ కాంపౌండ్‌లను పూర్తి చేయడంపై దృష్టిపెట్టాలన్నారు.ఈ నెలాఖరు నాటికి ఈ నిర్మాణాలు పూర్తి చేయాలనే లక్ష్యంలో పనిచేయాలన్నారు.అక్టోబరు నుంచి డ్రైన్స్,గతంలో ఒక శాతం పనులు జరిగి,నిలిపివేసిన వాటికి కుడా అనుమతి ఇవ్వాలన్నారు...కొత్తగా 16 టీచింగ్ ఆస్పత్రులను నిర్మించబోతున్నామని తెలిపారు.వచ్చేనెలల్లో వీటికి టెండర్లు జరుగుతాయని చెప్పారు.ఇప్పటి వరకు మొత్తం పదకొండు టీచింగ్ ఆస్పత్రులున్నాయన్నారు. వాటికి కొత్తగా 16 కలిస్తే 27టీచింగ్ ఆస్పత్రులు అందుబాటులోకి వస్తాయని తెలిపారు. గ్రామ, వార్డు సచివాలయాల్లో బయోమెట్రిక్ అటెండెన్సులు ప్రవేశపెట్టాలన్నారు.ప్రతి సచివాలయ ఉద్యోగి సచివాలయంలో కూర్చుని విధులు నిర్వహించాల్సివుంది. వాలంటీర్లు వారంలో కనీసం మూడు రోజులు సచివాలయంలో అటెండెన్ ఇవ్వాలన్నారు.వాలంటీర్లు వారంలో కనీసం మూడు రోజులు సచివాలయంలో అటెండెన్స్ ఇవ్వాలన్నారు.ఖాళీగా ఉన్న వాలంటరీ పోస్టులను భర్తీ చేయాలన్నారు.రూ.రెండు వేల కోట్లు పనులు ఒక శాతం కన్నా ఎక్కువ ఖర్చు చేసినవి వున్నాయన్నారు.వాటికి అనుమతులు ఇస్తామన్నారు.ఆంధ్రప్రదేశ్ సహకార బ్యాంకు ఆర్థిక సహకారంతో ఈ సంఘాలు పరికరాలను సమకూర్చుకునే వెసులుబాటు కల్పించింది.రాష్ట్ర వ్యాప్తంగా ఏర్పాటయిన రైతు సంఘాలనుసంఘాలను గ్రామ స్థాయి కమిటీలు గుర్తిస్తాయి.వ్యవసాయ పరికరాలు కొనుగోలుకు దరఖాస్తు చేసుకునే సంఘాలు గతంఒ ఏ బ్యాంకులోను రుణం ఎగవేసి ఉండకూడదు. కనిష్టంగా రూ.12లక్షల నుంచి రూ.15లక్షలు,గరిష్టంగా రూ.1.20 కోట్లు నుంచి రూ.1,30కోట్లును ఆప్కాబ్ రుణంగా మంజూరు చేస్తారు.గ్రూపులకు పరికరాలను సరఫరా చేసిన తరువాతనే,ఉత్పత్తిదారులకు రాయితీ మొత్తాలను ప్రభుత్వం జమచేస్తుంది.ఈ విధానం అమలు తీరుపైన అధికారుల పర్యవేక్షణ అత్యవసరమన్నారు.ఏ సంక్షేమ పథకమైనా సరిగ్గా అమలవుతున్నది లేనిది తెలసుకోవాలంటే క్షేత్రస్థాయికి వెళ్లాల్సిఉందేనన్నారు. తదనుగుణంగా లభించిన సమాచారాన్ని అనుసరించి ఆయా పథకాలను మరింతగా మెరుగుపర్చవచ్చునన్నారు.



మార్క్-3 గమనాన్ని ఉత్కంఠతో చూస్తున్న శాస్త్రజ్ఞులు

# నింగిలోకి మార్క్-3

≫ఉపగ్రహాలను 20 నిమిషాల వ్యవధిలో ప్రవేశపెట్టింది. ఈ దృశ్యాలను హిందూ మహాసముద్రంలో మన శాస్త్రవేత్తలు ప్రత్యేకంగా ఏర్పాటు చేసుకున్న గ్రౌండ్ స్టేషన్లకు సంకేతాలు అందాయి. అక్కడి నుంచి ఈ ప్రయోగాన్ని ఉత్కంఠగా వీక్షించిన ఇస్రో పెద్దలకు సమాచారం అందించారు. దీనితో భారత అంతరిక్ష పరిశోధనా సంస్థ అమెరికా, రష్యా, చైనా దేశాలకు ఏమాత్రం తీసిపోని విధంగా సరికొత్త ఘటనలో మైలురాయిని చేరుకుంది. ఇప్పటిదాకా కేవలం పీఎస్‌ఎల్‌వీ రాకెట్ల ద్వారా మాత్రమే విదేశీ ఉపగ్రహాలను ప్రయోగించిన ఇస్రో ఇక నుంచి అత్యంత బరువైన విదేశీ ఉపగ్రహాలను కూడా మన రాకెట్ల ద్వారా ప్రయోగించవచ్చని ప్రపంచానికి స్పష్టం చేసింది. దీంతో అంతరిక్ష ప్రయోగ కేంద్రాలు లేని ఎన్నో దేశాలు మన దేశ అంతరిక్ష విజ్ఞానానికి వాణిజ్య ఒప్పందాలు చేసుకునే అవకాశం ఏర్పడింది. బ్రిటన్‌కు చెందిన వన్‌వెబ్ కంపెనీ ఇప్పటికి 13 ప్రయోగాలు వివిధ అంతరిక్ష పరిశోధన కేంద్రాల ద్వారా చేపట్టింది. ఈ 14వ ప్రయోగం కోసం మన రాకెట్‌ను ఎంచుకుంది. శ్రీహరికోటలో గత కొన్నిరోజులుగా జీఎస్‌ఎల్‌వీ మార్క్3 రాకెట్ నిర్మాణం కోసం, ఉపగ్రహాల అనుసంధానం కోసం శాస్త్రవేత్తలు నిర్విరామంగా పనిచేశారు. న్యూస్పేస్ ఇండియా లిమిటెడ్‌తో ఇస్రోకు ఒప్పందం కుదిరిన తర్వాత వన్‌వెబ్ వంటి ప్రతిష్టాత్మక కంపెనీతో ఉపగ్రహాలను ప్రయోగించడానికి చురుగ్గా వ్యవహరించి ఒప్పందం కుదుర్చుకున్నారు. ఈ వన్‌వెబ్ కంపెనీతో భారత్‌కు చెందిన భారతి ఎంటర్‌ప్రైజస్ సంస్థకు సంబంధం ఉంది. మన దేశ వసరాలకు కూడా ఈ ఉపగ్రహాల కమ్యూనికేషన్ వ్యవస్థ ఉపయోగపడుతుందని నమ్ముతున్నారు. పైగా వచ్చే మూడు నెలల్లోనే ఇటువంటి మరో రాకెట్‌ను నిర్మించుకొని ఇదే రీతిలో కేయూ కేప బాండ్ల వ్యవస్థ కలిగిన మరో 36 ఉపగ్రహాలను మన శ్రీహరికోట నుంచి ప్రయోగించడానికి అప్పుడే ప్రయత్నాలు జోరందుకున్నాయి. ఈ ప్రయోగ విజయానికి ముందు ఇస్రో ఛైర్మన్, భారతి ఎంటర్‌ప్రైజస్ ఛైర్మన్, న్యూస్పేస్ ఇండియా ఛైర్మన్‌లు దేశ ప్రజలను ఉద్దేశించి మాట్లాడారు. వీరంతా షార్‌లోనే ఉండి రాకెట్ ప్రయోగాన్ని దగ్గరగా వీక్షించారు. ఇస్రో ఛైర్మన్ ఎస్.సోమనాథ్ రెండురోజులుగా శ్రీహరికోటలోనే ఉంది. జీఎస్‌ఎల్‌వీ మార్క్3 (ఎల్‌వీఎం3, ఎం-2) రాకెట్ ప్రయోగానికి దగ్గరుండి ఏర్పాట్లు పర్యవేక్షించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఇకపై శ్రీహరికోట నుంచి జరిగేవన్నీ ప్రతిష్టాత్మక ప్రయోగాలే అని, ఇస్రో వాణిజ్య ఒప్పందాలలో భాగంగా మరింత ముందుకు దూసుకుపోయే అవకాశం కలిగిందన్నారు. షార్‌లోని మిషన్ కంట్రోల్ సెంటర్‌లో అర్ధరాత్రి దాకా మన ఇస్రో శాస్త్రవేత్తలతో పాటు ఈసా శాస్త్రవేత్తలు, ఎన్ఎస్ఐఎల్, వన్‌వెబ్ కంపెనీ నిర్వాహకులు రాకెట్ విజయాన్ని ఆకాంక్షించారు.

## వారం - వర్జ్యం

**23-10-2022 ఆదివారం**

శ్రీ శుభకృత్ నామ సంవత్సరం దక్షిణాయనం
ఆశ్వయుజ మాసం, కృష్ణ పక్షం, కార్తె చిత్త
త్రయోదశి సా.04-17; ఉత్తర మ.01-53
వర్జ్యం రా.10-32 ల 12-10
రా.కా.సా.4-30 - 6-00 వ
యమగండం మ.12-00 ల 1-30 వ
దుర్ముహూర్తం సా.4-24 ల 5-12

## వార్తాఫలం

**మేషం:** ఆరోగ్యం కుదుట పడుతుంది. క్రయ-విక్రయాలు యథాతథంగా ఉంటాయి.

**వృషభం:** ప్రారంభించిన పనులు పూర్తవుతాయి. బ్యాంకు రుణాలు మంజూరు.

**మిథునం:** వివాదాలు సమసిపోతాయి. బంధు, మిత్రులను కలుసుకుంటారు.

**కర్కాటకం:** తీర్థ యాత్రలు చేస్తారు. సన్నిహితుల సహకారం లభిస్తుంది.

**సింహం:** కీర్తి ప్రతిష్ఠలు లభిస్తాయి. ముఖ్యమైన పనులు వాయిదా వేస్తారు.

**కన్య:** శుభ వార్తలు వింటారు. ముఖ్య నిర్ణయాలు అమలు చేస్తారు. గృహ ప్రాప్తి.

**తుల:** ఆరోగ్య సమస్యలుంటాయి. స్త్రీలకు శుభ యోగం. స్థిరాస్తులు లభిస్తాయి.

**వృశ్చికం:** కోర్టు వ్యవహారాలు అనుకూలం. చిరు వ్యాపారులకు లాభం.

**ధనుస్సు:** వృత్తి రంగాల్లో వున్నవారికి బాగుంటుంది. ఆకస్మిక ప్రయాణ సూచన.

**మకరం:** విద్యార్థులకు విదేశీయాన యోగం. బ్యాంకు రుణాలు తీరుస్తారు.

**కుంభం:** సేవా కార్యక్రమాల్లో పాల్గొంటారు. క్రీడాకారులకు ప్రోత్సాహం.

**మీనం:** కళాకారులకు సన్మాన యోగం. దూర ప్రాంత ప్రయాణం చేస్తారు.

- **పాలకుర్తి సంతోష శర్మ,** విజయపురి కాలనీ, హైదరాబాద్

## కరోనా సమాచారం

**ప్రపంచంలో**
మొత్తం బాధితులు 63.25కోట్లు
మరణాలు-65.81 లక్షలు

**దేశంలో**
తాజా కేసులు - 2112
మరణాలు - 4

**తెలంగాణలో**
తాజా కేసులు- 78
మృతులు -0

# అమావాస్య ముందే శివయ్య దర్శనానికి పరుగులు

## - భక్తుల సుదర్శనానికి ఏర్పాట్లు



ఆలయంలో రాహుకేతుపూజల టిక్కెట్లకోసం వేచి ఉన్న భక్తులు

**శ్రీకాళహస్తి,అక్టోబర్ 22 ప్రభాతవార్త:** అమావాస్యకు ముందే ముల్లోకాల్ని ఏలే ముక్కంటీశుని దర్శనానికి భక్తులు కదలి తరంగాల్లా కదలి వస్తున్నారు. భక్తులు సుదర్శనానికి ఆలయ ఇఓ వికెసాగర్‌బాబు పడిగాపులు పడుతున్నారు.అధికారులు అందించిన సమాచారం మేరకు శనివారం సాయంత్రానికి వాయులింగేశ్వరుని 22 వేల మంది భక్తులు దర్శించుకున్నట్లు సమాచారం.దక్షిణ కైలాసంలో వెలసిన శివదర్శనం శ్రేష్ఠమని చెబుతారు. ఇక్కడి ఆలయంలో దర్శనం చేసుకుంటే శాంతి సౌఖ్యాలు కల్గుతాయనే నమ్మకం ఉంది.అయితే దక్షిణ భారత దేశంలోని శైవ క్షేత్రాల్లో వాయులింగేశ్వరుడు స్వయంభువుగా వెలసి భక్తుల కొంగుబంగారంగా వరాలిస్తున్నాడు. అయితే భక్తిభావంతో పంచభూత లింగాల్లో ఒకటైన వాయులింగేశ్వరుని దర్శనానికి వచ్చిన భక్తులకు బస సదుపాయం కల్పించటంలో ఆలయాధికారులు,పాలకులు కృషి చేస్తున్నారు.125 గదుల కైలాసనదన్ భక్తుల అవసరాలను తీర్చటానికి కృషి చేస్తున్నారు. తిరుమలేశుని దర్శనానికి తండోపతండాలుగా కదలి వచ్చిన జనం శనివారం శ్రీకాళహస్తికి కదలి తరంగాల్లా కదలి వచ్చారు. దాంతో శ్రీకాళహస్తి పుణ్యక్షేత్రం శివనామస్మరణతో పునీతమైంది. ఉదయం నుంచి ఇసుకేస్తేరాలనంత రద్దీ చోటు చేసుకుంది. ఓ వైపు రాహుకేతుదోష నివారణ పూజలు, మరో వైపు అభిషేకాలు శనివారం కావటంతో శనీశ్వరాభిషేకాలకు కదలి వచ్చారు. ఉదయం 12 గంటల వరకు భక్తులు రంగుల గోపురం దాటి క్యూలో కనబడ్డారు.ఈ నేపథ్యంలో తిరుమలేశుని దర్శనం తరువాత శ్రీకాళహస్తికి భక్తులు తండోపతండాలుగా కదలి వచ్చారు. అయితే ఇక్కడ బస సదుపాయాల్లేకుండా తల్లడిల్లిపోయారు. దేవస్థానం కొత్తగా సత్రాలు నిర్మిస్తున్నప్పటికి సరైన సమాచారం లేక, ప్రారంభించినా ప్యాచ్ పనులు పూర్తి కాకపోవటంతో గదులు ఇవ్వటం లేదు. దాంతో వచ్చిన భక్తులు ప్రైవేటు లాడ్జిల్లో బస కోసం జేబులకు చిల్లులు వేసుకుంటున్నారు. తమిళనాడు,కర్నాటకల నుంచి వచ్చిన భక్తుల పరిస్థితి ఆగమ్యగోచరంగా మారింది.పసిబిడ్డలు, వయోవృద్ధులతో వచ్చిన కుటుంబాలు కనీసం కునుకు తీయలేక తల్లడిల్లిపోయారు.దేవస్థానం భక్తుల సదుపాయం కోసం సత్రాలు నిర్మిస్తున్నారు.కానీ సమాచారం లేకపోవటంతో ప్రయోజనం లేకుండా ఉంది. సమాచార లోపం: శ్రీకాళహస్తీశ్వరాలయానికి అనుబంధంగా కొత్తగా లోబావిలో కైలాలసదన్ 125గదులతో ప్రారంభించారు. అలాగే దేవస్థానం అతిధి గృహాలు నెహ్రూవీధి, జయరారామావువీధి, టూరిస్టు బస్టాం డు లోబావిలో టిటిడి అతిధి గృహాలున్నాయి. అయితే వచ్చిన భక్తులకు సమాచారం ఇవ్వటంలో దేవస్థానం విఫల మౌతుంది. ఇక ఇక్కడకు వచ్చిన భక్తులు మొదట ఆటోల డ్రైవర్ల మాట నమ్ముతున్నారు. దాంతో వారు ఇదే అదను అనుకొని ప్రతి ఒక్కటి దేవస్థానం లాడ్జి అని నమ్మబలుకుతున్నారు. వారి కాంటాక్టులో ఉన్న లాడ్జిలకు తరలిస్తూ నిలువుదోపిడి చేస్తున్నారు. డిమాండ్‌ను బట్టి రేట్లు ఖరారు చేసి దోచుకుంటున్నారు. అయితే భక్తి భావంతోవచ్చిన వారు ఇక్కడి లాడ్జిల దోపిడికి సంబంధించి దేవస్థానం అదికారులకు తెలియనిది కాదు. కానీ ఎందుకో స్పందించరు. ఇక్కడకు వచ్చిన భక్తుల నుంచి రాహుకేతుదోష నివారణ పూజల ద్వారా ఆదాయాల్ని పరిగణలోకి తీసుకోవటం తప్ప వచ్చిన భక్తులు పడుతున్న అగచాట్లు ముఖ్యంగా ' బస' సదుపాయాల కల్పనలో విఫలమౌతున్నారు. సమాచార కార్యాలయాలు అయితే ఏర్పాటు చేశారు. రైల్వేస్టేషన్, కృష్ణారెడ్డి మండపం బిక్షాల గాలిగోపురం వద్ద సమాచార కేంద్రాలు ఏర్పాటు ఉన్నాయి కానీ అవి దిష్టిబొమ్మల్లా ఉన్నాయి.వాటి వల్ల ప్రయోజనం లేదు. భక్తుల సమాచారం కోసం ఏర్పాటు చేసిన కేంద్రాల్లో కనీసం సమాచారం ఇచ్చే వారు కూడా కరువయ్యారు.దాంతో భక్తులు ఇబ్బందులు ఎదుర్కొంటున్నారు.ఇక ఆలయంలో వెళ్ళిన తరువాత పూజలు చేయించుకోవటానికి నిరీక్షించుటకు సరైన సదుపాయాల్లేదు. పూజలు జరిపించుకొని దర్శనానికి వెళ్ళటానికి సరైన పందిళ్ళ సదుపాయాల్లేకపోవటంతో తడుస్తూ వెళ్ళాల్సి వస్తుంది.

# పవన్‌కల్యాణ్‌పై ఎపి మహిళా కమిషన్ తీవ్రఅసహనం



## - మూడు పెళ్లిళ్లు, స్టెప్నీ మాటలు ఉపసంహరించుకోవాలి
## - నోటీసుకు స్పందించకుంటే పవన్‌పై తీవ్ర చర్యలు తీసుకుంటామన్న మహిళా కమీషన్ చైర్మన్ వాసిరెడ్డిపద్మ

**విజయవాడ,అక్టోబరు22,ప్రభాతవార్త ప్రతినిధి:** జనసేన అధినేత పవన్ కల్యాణ్‌పై ఆంధ్రప్రదేశ్ మహిళా కమీషన్ తీవ్ర అసహనం వ్యక్తం చేసింది.చేసింది.మీరు కుడా పెళ్ళిళ్ళను చేసుకోవచ్చు,30మంది స్టెప్నిలను మెయింటన్ చేసుకోండంటూ చేసిన వా ్యఖ్యలు మహిళలను చులకనగా చూడటమేనని,సమాజానికి తప్పుడు సంకేతాలను అందించడమేనని ఆవేశం వ్యక్తం చేసింది.ఈ విషయంలో పవన్ కల్యాణ్ మహిళా లోకానికి క్షమాపణలు తెలపాలని ఆదేశించింది.తన వా ్యఖ్యలను ఆయన ఉప సంహరించుకోవాలని కోరింది.ఈ వ్యవహారంలో ఆయన నోటీసులు జారీ చేసినట్లు మహిళా కమీషన్ చైర్మన్ వాసిరెడ్డి పద్మ శనివారం మీడియాకు తెలిపారు.భరణం ఇస్తే భార్యను వదిలించుకోవచ్చని పవన్ చేసిన వ్యాఖ్యలు సమాజంపై తీవ్ర ప్రభావాన్ని చూపిస్తాయన్నారు. మహిళలను ఉద్దేశించి స్టెప్నీ అనే పదం ఉపయోగించడం ఆక్షేపణీయమన్నారు.స్త్రీలంటే ఎందుకు ఆయనకు ఇంత చులకన భావమన్నారు.ఎవరి జీవితంలోనైనా మూడు పెళ్ళిళ్ళు చేసుకోవాల్సి వస్తే అతి తప్పు పట్టాల్సిన విషయమన్నారు.రూ.కోట్ల భరణం చెల్లించి విడాకులు ఇచ్చి మీరు మూడు పెళ్ళిళ్ళు చేసుకొండి అనడం ఆషామాషీ విషయం కాదన్నారు.ఒక చలనచిత్ర కథానాయకుడిగా,రాజకీయ పార్టీ నేతగా ఇలా స్త్రీలను చులకన చేస్తూ మాట్లాడే మాటలు సమాజంపైన దుష్ప్రభావం చూపిస్తాయన్నారు.పవన్ వ్యాఖ్యలతో మహిళల భద్రతకు పెను ప్రమాదంగా మారే అవకాశం ఉందన్నారు.మూడు పెళ్ళిళ్ళు చేసుకున్నా,30మందితో ఉన్నా ఆ విషయం వ్యక్తిగత చౌకబారుతనంగా పరిగణించాల్సి ఉంటుందన్నారు.పెళ్ళి అనేది భార్యాభర్తల బంధం అన్నారు.అటువంటి బంధాన్ని పవన్ కల్యాణ్ బాధ్యతలేకుండా మాట్లాడటం ఎంత వరకు సమంజసమన్నారు.ఈ విషయంపై ఆయన వివరణ ఇవ్వాలన్నారు.తన వ్యాఖ్యలను ఉపసంహరించుకోవాలన్నారు.ఇటువంటి సంస్కారాన్నా ఆయన తన పార్టీ కార్యకర్తలకు నేర్పుతుందని ఆశ్చర్యం వ్యక్తం చేసారు.మహిళా కమీషన ఇచ్చిన నోటీసుకు పవన్ కల్యాణ్ నుంచి బదులు రావాల్సివుందని వాసిరెడ్డి పద్మ తెలిపారు.పవన్ వైఖరి ఉన్మాదకరంగాను,సభా సంప్రదాయాలకు విరుద్ధమన్నారు.అత్యంత బాధ్యతారాహిత్యంగా పవన్ స్త్రీల పట్ల చులకనగా,వారి మనోభావాలు దెబ్బతినే రీతిలో మాట్లాడారన్నారు,ఆయన అంతగా దిగజారి మాట్లాడితే జనసేన శ్రేణులు,తెలుగుదేశం పార్టీ నాయకులు సమర్ధించడాన్ని ఆమె తప్పుపట్టారు.పవన్ తమ నోటీసుకు స్పందించి,క్షమాపణ చెప్పకపోతే తీవ్ర స్థాయిలోనే మహిళా కమీషన్ వ్యవహరిస్తుందని స్పష్టం చేసారు.విశాఖ నగరంలో చోటు చేసుకున్న పరిణామాల అనంతరం పవన్ కల్యాణ్ జనసేన కార్యకర్తల సమావేశంలో తనపై మూడు పెళ్ళిళ్ళ వ్యవహారంలో వస్తున్న ఆరోపణలపై తీవ్రంగా స్పందించారు.తాను మూడు రాజధానుల గురించి అడుగుతుంటే,మీరు మూడు పెళ్ళిళ్ళు అంటారేమీటీ,మీరు మూడు పెళ్ళిళ్ళు చేసుకోండి,30 మంది స్టెప్నీలను పెట్టుకొండని వ్యాఖ్యానించారు.

తాను తన మొదటి భార్యకు రూ.అయిదుకోట్లు భరణంగా ఇచ్చానన్నారు.రెండవ భార్యకు ఉన్న ఆస్తిని భరణంగా ఇచ్చానన్నారు.భరణం ఇచ్చి మీరు పెళ్ళిళ్ళు చేసుకొండని ఆయన వ్యాఖ్యానించారు.

ఈ వ్యాఖ్యలు వివాదస్పదంగానే మారాయి.ఈ క్రమంలో మహిళా కమీషన్ ఆయనకు నోటీసులు ఇచ్చింది.ఆయన తన వ్యాఖ్యలను ఉపసంహరించుకుని, మహిళలకు క్షమాపణ చెప్పాలని ఆదేశించింది



# అల్లంత దూరం నుంచి ఆపదమొక్కులవాడి సేవకు!

## - లండన్‌వాసులు తిరుమలలో భక్తిభావం

**తిరుమల,అక్టోబర్ 22ప్రభాతవార్తప్రతినిధి:** భారతీయుల్లో కొందరు పాశ్చాత్యవాతావరణం అలవరచుకొంటుండగా విదేశాల్లోని కొందరు భారతదేశ సంస్కృతి సంప్రదాయాలపై మక్కువ చూపుతున్నారు. ఇందుకు తార్కాణంగానే తిరుమలకు శ్రీవారి సేవకు వచ్చిన లండన్‌వాసులు ఆదర్శంగా నిలిచారు. అఖిలాండకోటి బ్రహ్మాండనాయకుడు ఏడుకొండల శ్రీవేంకటేశ్వరస్వామి చెంత భక్తులకు ఇతోధిక సేవలందించేందుకు తొలిసారిగా విదేశాలకు చెందిన మహిళ భక్తులు శ్రీవారిసేవకు వచ్చారు. 11మంది సభ్యులు లండన్‌లో ఉంటూ ఆన్‌లైన్‌లో శ్రీవారి సేవకు బుక్‌చేసుకుని వచ్చారు. నీతు లండన్‌లో ప్రముఖ సంస్థలో అధికారిణిగా పనిచేస్తుంది. ఈ బృందం సభ్యులు నాలుగురోజులు అన్నప్రసాద కేంద్రంలో కూరగాయలు తరగడం, అన్నప్రసాదాలు వడ్డించడం, కల్యాణకట్టలో క్యూలైన్ల క్రమబద్దీకరణ,భక్తులకు బ్లేడ్లు అందించడం,అగరబత్తీల విక్రయం తదితర సేవలు అందించారు. శనివారం తిరుమలలోని శ్రీవారి సేవాసదన్ 2లో జీడిపప్పును బద్దలుగా మార్చే సేవలో పాల్గొన్నారు. కలియుగప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనార్థం తిరుమలకు రోజూ లక్షమంది వరకు భక్తులు దేశవిదేశాల నుంచి వస్తున్నారు. ఇలా వస్తున్న వెంకన్న భక్తులకు ఇతోధికంగా అవసరమైన సేవలందించేందుకు శ్రీవారి సేవకులు దేశం నలుమూలల నుంచి విచ్చేస్తున్న విషయం విదితమే. అయితే విదేశాల నుండి కూడా శ్రీవారి సేవకు భక్తులు రావడం మొదలైంది. లండన్‌లో స్థిరపడిన నీతు అనే భక్తురాలు కేరళలోని తమ కుటుంబసభ్యులు, స్నేహితులతో కలసి శ్రీవారి సేవకు వచ్చారు. శనివారం ఉదయం లండన్‌కు చెందిన శ్రీవారి సేవకులతో టిటిడి జెఇఓ సదాభార్గవి, పిఆర్‌ఓ డాక్టర్ తలారి రవి సేవకులతో ముచ్చటించారు. శ్రీవారి సేవచేసేందుకు లండన్ నుంచి రావడం పట్ల అభినందించారు. మీలాంటి వాళ్ళు యువతీయువకులకు స్ఫూర్తిగా నిలుస్తారని చెప్పారు. యువతీ యువకులు శ్రీవారి సేవలో పాల్గొని స్వామి కృపకు పాత్రులు కావాలని కోరారు.

# హెల్మెట్‌పై అవగాహనకు శ్రీకారం చుట్టిన పోలీస్ ఎస్పీ

## ద్విచక్రవాహనంపై ఏలూరులో కలియ తిరిగిన వైనం



**ప్రభాతవార్త-ఏలూరు:** వాహనదారులకు హెల్మెట్ వల్ల కలిగే ఉపయోగాలపై అవగాహన కలిగించేందుకు ఏకంగా జిల్లా పోలీస్ బాస్ రంగంలోకి దిగారు. ప్రజలకు స్వయంగా హెల్మెట్ వల్ల ప్రయోజనాలు తెలియజేయాలనే ఉద్దేశ్యంతో ద్విచక్రవాహనంపై హెల్మెట్ ధరించి ఏలూరు నగరంలో కలియ తిరిగారు. ప్రతీ ఒక్కరూ హెల్మెట్ ధరించి రోడ్డు ప్రమాదాల నుండి రక్షణ పొందాలని పిలుపునిచ్చారు. శనివారం ఏలూరులోని నగర పురవీధుల్లో ఎస్పీ ఎం.రాహుల్‌దేవ్ శర్మతో పాటు డిఎస్పీలు, సిఐలు నగరంలో ద్విచక్రవాహనాలతో హెల్మెట్ వినియోగంపై ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ తరచు జాతీయ, రాష్ట్ర రహదారుల్లో ప్రమాదాలు సంభవిస్తున్నాయని, ఆ సమయంలో హెల్మెట్ ధరించిన వారు సాధ్యమైనంత వరకు రక్షణ పొందవచ్చన్నారు. ఎంతో మంది వాహనదారులు హెల్మెట్ వినియోగాన్ని విస్మరించి ప్రమాదాల సమయంలో తమ విలువైన ప్రాణాలు కోల్పోయారన్నారు. అటువంటి సంఘటనలు పునరావృత్తం కాకుండా వుండేందుకు హెల్మెట్ వినియోగం వల్ల కలిగే ప్రయోజనాలను వివరిస్తూ ర్యాలీ నిర్వహించడం జరిగిందన్నారు. ఏలూరు జిల్లాలో జాతీయ రహదారి వున్న అన్ని పోలీస్ స్టేషన్ల పరిధిలో ప్రమాదాల నివారణకు అన్ని పటిష్ట చర్యలు చేపట్టారన్నారు. అదే విధంగా ప్రజలు కూడా మితిమీరిన వేగంతో కాకుండా నియంత్రణలో వుండే వేగంతో ప్రయాణం చేయడం శ్రేయస్కరమన్నారు. రోడ్డు భద్రత, ట్రాఫిక్ నియమ నిబంధనలు పాటించకపోవడం వల్ల కూడా అనేక ప్రమాదాలు సంభవిస్తున్నాయని ప్రజలు వీటిని గుర్తేరగాలని సూచించారు. కార్లు నడుపుతున్న వ్యక్తులు సీటు బెల్టు ధరించాలని, ద్విచక్ర వాహనదారులు తప్పకుండా హెల్మెట్ ధరించాలని అప్పుడే సాధ్యమైనంత వరకు ప్రమాదాలు తగ్గే అవకాశం వుందన్నారు. వాహనాలు మితిమీరిన వేగంతో నడిపే వాహనదారులు ఒకసారి వారి కుటుంబాన్ని కూడా దృష్టిలో వుంచుకుని వాహనాలు నడపాలని ఎస్పీ శర్మ హితవు పలికారు. ఈ సందర్భంగా ఎస్పీ శర్మ, ఏఎస్పీ కె.చక్రవర్తి, డిఎస్పీ జివిఎస్.పైడేశ్వరరావు ఆధ్వర్యంలో ఫైర్‌స్టేషన్, అమీనాపేట, అశోక్‌నగర్, మంచినీళ్ళ తోట, పత్తేబాద, విజయ విహార్ సెంటర్, రైల్వే ట్రాక్ రోడ్డు, గుమ్మడి గ్రాండ్ సెంటర్, ఫ్లై ఓవర్ బ్రిడ్జి, జ్యూట్ మిల్లు సెంటర్, పాతబస్టాండ్, అంజతా హోటల్ సెంటర్, బడేటి చౌక్, కెనాల్ రోడ్డు, పెదపాడు బ్రిడ్జి, మినీ బైపాస్ రోడ్డు, గ్రీన్ సిటీ సెంటర్, హోండా షోరూం సెంటర్, సిఆర్‌ఆర్ పబ్లిక్ స్కూల్ వరకు ర్యాలీ కొనసాగింది. ఈ కార్యక్రమంలో వన్‌టౌన్, త్రీ టౌన్, ట్రాఫిక్, దిశ, సిసిఎస్ సిఐలు, రూరల్ పోలీసులు, పాల్గొన్నారు.

# 5.50 వేల తాళపత్ర గ్రంథాలు భద్రత : టిటిడి డిప్యూటి ఇఒ విజయలక్ష్మి

**రాజవొమ్మంగి, అక్టోబరు 22, ప్రభాతవార్త:** 300 సం.క్రితం చెందిన 5.50 వేల తాళపత్ర గ్రంధాలను సేకరించి శుభ్రం చేసి స్కానింగ్ అనంతరం భద్రపర్చుచున్నట్లు తిరుమల తిరుపతి దేవస్థాన శ్రీవెంకటేశ్వరా ప్రాజెక్టు (మాన్యుస్ట్రిప్ట్) ఇఒ విజయలక్ష్మి తెలిపారు. శనివారం అల్లూరి జిల్లా రంపచోడవరం డివిజన్ రాజవొమ్మంగి మండలం లాగరాయి గ్రామంలో టిటిడి, సమరసత ఫౌండేషన్ సంయుక్తంగా నిర్వహించిన శ్రీనివాసుని కళ్యాణమహోత్సవ పర్యవేక్షణ వచ్చిన విజయలక్ష్మి ప్రభాతవార్తతో మాట్లాడుతూ టిటిడి ఆద్వర్యంలో చేయనున్న పలు కార్యక్రమాలను ఆమె వెల్లడించారు. కాకినాడ, రాజమహేంద్రవరంలో ఉన్నటు వంటి తాళపత్ర గ్రంధాలను సేకరించి భద్రపర్చనున్నామన్నారు. డిసెంబరు నెలలో ఒంగోలు ప్రాంతంలో టిటిడి వైభోత్సవ కార్యక్రమాన్ని ఐదు రోజులు పాటు నిర్వహిస్తామన్నారు. తిరుపతిలో వెంకటేశ్వర స్వామికి నిత్యం చేసే ప్రతీ పూజను ఒంగోలులో ఐదు రోజులు పాటు చేయడం జరుగుతుందన్నారు. ఈపూజలు సమయంలో అక్కడ చిన్న గుడిని నిర్మించనున్నట్లు వెల్లడించారు. ఈకార్యక్రమాలను దాతలు సహాకారంతో చేస్తున్నామన్నారు. వచ్చే నెల 6, 13 తేదీల్లో హైద్రాబాద్‌లో జరిగే కోటిదీపోత్సవ కార్యక్రమం వద్ధ టిటిడి ఆద్వర్యంలో శ్రీనివాసుని రెండు కళ్యాణ కార్యక్రమాలను చేయనున్నామన్నారు. తాను ధర్మప్రచారపరిషత్ ఇన్‌చార్జి ఇఓగా విధులను నిర్వహిస్తున్నట్లు ఆమె వివరించారు. ఈకార్యక్రమంలో టిటిడి ఏఇఒ కె.హెచ్.చతుర్వేద సత్యనారాయణ, డిఇ ఆనందరామ్,ఏఇఇ శ్రీనివాసరావు, సూపరిండెంట్ కుర్మేశ్వరరావు పాల్గొన్నారు. టిటిడి చైర్మన్ వై.వి.సుబ్బారెడ్డి శ్రీనివాసుని కళ్యాణ కర్యాక్రమానికి వస్తారని ప్రచారం జరిగిన పిదప రావడం లేదని రంపచోడవరం ఎమ్మెల్యే నాగులపల్లి ధనలక్ష్మి తెలిపారు. చైర్మన్ భద్రతకు భారీగా పోలీసు బలగాలు లాగరాయి గ్రామానికి వచ్చాయి.

# ప్రజా దర్బార్‌లో సమస్యల పరిష్కారం

## శ్రీకాళహస్తి శాసనసభ్యుని వినూత్న ప్రయత్నం

**శ్రీకాళహస్తి,అక్టోబర్ 22 ప్రభాతవార్త:** శ్రీకాళహస్తి నియోజకవర్గంలోని ప్రజా సమస్యలను సత్వరం పరిష్కరించుటకు ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి 'గడప గడపకు మన ప్రభుత్వం'కార్యక్రమాల్ని నిర్వహిస్తుండగా శ్రీకాళహస్తిశాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి మరో అడుగు ముందుకేశారు. తన నియోజకవర్గంలోని గ్రామాల్లో పర్యటించినపుడు ప్రజలు అందిస్తున్న సమస్యల్ని సత్వరం పరిష్కరించుటకు తన కార్యాలయంలో



పార్టీ కార్యాలయంలో ప్రజా దర్బార్ నిర్వహిస్తున్న ఎమ్మెల్యే మధుసూధనరెడ్డి

'ప్రజా దర్బార్‌ను' నిర్వహిస్తున్నారు.ఈ కార్యక్రమాలు ప్రజల్ని ఆకట్టుకుంటున్నాయి.ఈ సందర్భంగా శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి మాట్లాడుతూ 'తమది ప్రజా ప్రభుత్వమని' ప్రజా సమస్యల పరిష్కారమే తమ అజెండా అని వివరించారు. ఎన్నో సంవత్సరాలుగా ఈ నియోజకవర్గ ప్రజలు ఒకే కుటుంబానికి పట్టం కట్టారు.అయితే వారు గెలిచిన తరువాత ప్రజలకు అందుబాటులో లేకుండా మహానగరంలో నివాసముంటూ ముఖ్యఅతిధిగా నియోజకవర్గానికి వచ్చి వెళుతుండే వారని వివరించారు. అయితే తాను నియోజకవర్గ చరిత్రలో లేని విధంగా 39వేల ఓట్ల మెజారిటితో గెలిపించిన ప్రజల రుణం ఎన్ని జన్మలైన తీర్చుకోలేమని భావించానని కాబట్టి తాను ఎల్లప్పుడు ప్రజలకు అందుబాటులో ఉంటూ సేవలందించాలని భావించానన్నారు. అలాగే తాను అందుబాటులో లేనపుడు తన తనయుడు,తనయను అందుబాటులో ఉంచి ప్రజలు తమ సమస్యలను విన్నవించుకోవటానికి, ఆ సమస్యలు పరిష్కరించటానికి అధికారులతో సమన్వయం చేస్తూ పరిపాలన సాగిస్తున్నామని వివరించారు. వారంలో రెండు రోజులు దర్బార్: శ్రీకాళహస్తి నియోజకవర్గంలో ప్రభుత్వం ప్రకటించిన గడప గడపకు మన ప్రభుత్వం కార్యక్రమాలను నిర్వహిస్తున్నామని ఈ కార్యక్రమాల్లో జగనన్న ప్రభుత్వానికి ఎనలేని స్పందన వస్తుందన్నారు.ఇక జగనన్న అందిస్తున్న పథకాలకు ఎనలేని స్పందన వస్తుందన్నారు. పెన్షన్లు,పక్కాగృహాలు,వివిధ రకాల పథకాలతో ఒక్కొక్క ఇంటికి కనీసం రూ.10లక్షలకు పైగా లబ్ది లభించిందని చెబుతున్నారన్నారు.నవరత్నాలతో ప్రజలు ఎంతో లబ్ది పొందినట్లు తనకు అందిస్తున్న స్వాగతాల్లో తెలుస్తుందన్నారు.ప్రజలకు ఇంకా దగ్గరవ్వలనే లక్ష్యంతో శ్రీకాళహస్తిలోని తన కార్యాలయంలో 'ప్రజా దర్బార్‌ను' నిర్వహిస్తున్నామని వివరించారు. వారంలో ఒరెండు రోజులు ప్రజా దర్బార్ నిర్వహించి ప్రజా సమస్యలను అక్కడికక్కడే పరిష్కరిస్తున్నట్లు వివరించారు. అధికారులతో సమన్వయం చేస్తూ ఆర్థిక సమస్యల్లేని సమస్యలను వెంటనే అక్కడికక్కడే పరిష్కరిస్తున్నట్లు వివరించారు. ఒక్కొక్క ప్రాంతానికి సంబంధించిన సమస్యలను ఆయా ప్రాంత అధికారులతో చర్చిస్తున్నట్లు వివరించారు.ఇందులో భాగంగా శనివారం రేణిగుంట మండలం కృష్ణాపురం, ఆర్. మల్లవరం, గుత్తివారి పల్లి,కరంకం బాడి,మామండూరు సచివాలయ పరిధిలోని ప్రజల సమస్యలను సంబంధిత అధికారులచే పరిష్కరించాలని అధికారులను సూచించారు. ప్రజలకు భోజన వసతి: శ్రీకాళహస్తి నియోజకవర్గ ప్రజలు తమ సమస్యల పరిష్కారానికి వైకాపా కార్యాలయానికి వచ్చినపుడు సమస్యల పరిష్కారంతో పాటు కడుపునిండా భోజనం చేయటానికి ఏర్పాట్లు చేస్తున్నారు.దాంతో ప్రజల్లో పార్టీ పట్ల ఎంతో గుర్తింపు వస్తుందని శాసనసభ్యుడు బియ్యపు మధుసూధనరెడ్డి వివరించారు. తమకు అధికారం అందించిన ప్రజలకు అందుబాటులో ఉంటూ మళ్ళీ తమ ప్రభుత్వ పాలన తీసుకురావటానికి కృషి చేస్తున్నామని వివరించారు.

# సిఎం జగనన్న ఇంటింటి వైద్యం పేద ప్రజలకు వరం

## ఎమ్మెల్యే రక్షణనిధి వెల్లడి

**ఎ కొండూరు, అక్టోబరు 22, ప్రభాతవార్త:** రాష్ట్ర ముఖ్యమంత్రి జగన్మోహన్‌రెడ్డి ప్రవేశపెట్టిన అభివృద్ధి, సంక్షేమ కార్యక్రమాలు ప్రజలకు (పేదలకు) పార్టీల కతీతంగా, పారదర్శకంగా, అవినీతికి ఆస్కారం లేకుండా సచివాలయాల ద్వారా వాలంటీర్ల ద్వారా అందించడం పేదల జీవితాల్లో వెలుగు, ఆర్థిక భరోసా నింపుతుందని ఎన్‌టిఆర్ జిల్లా తిరువూరు ఎమ్మెల్యే కొక్కిలిగడ్డ రక్షణనిధి అన్నారు. ఎ కొండూరు మండలం పోలిశెట్టిపాడు గ్రామంలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ముఖ్య అతిధిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా జగనన్న ప్రతిష్టాత్మకంగా చేపట్టిన ఇంటింటి వైద్యం ప్రజలకు ఒక వరమన్నారు. సిఎం జగనన్న ఎన్నో విప్లవాత్మకమైన పథకాలు ప్రవేశపెట్టి భారతదేశంలోనే ఆంధ్రప్రదేశ్ రాష్ట్రానికి ఒక మంచి గుర్తింపు తెచ్చారని రక్షణనిధి తెలిపారు. ప్రభుత్వం అమలు చేస్తున్న అభివృద్ధి, సంక్షేమ పథకాలను లబ్దిదారులను అడిగి తెలుసుకుని సమస్యలను సావధానంగా విని పరిష్కారానికి కృషి చేస్తానని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్‌పర్సన్, వైసిపి నాయకుడు తుమ్మూరు వెంకటేశ్వరరెడ్డి (ఇంజనీర్‌రెడ్డి), ఎంపిపి కాలసాని నాగలక్ష్మి, చెన్నారావు, కె.రాములు, వాసం రామకృష్ణ, మూడు రవి, ఆంగోతు జానకి ఎంపిటిసి జడ్పీటిసి మెంబర్ భూక్యా గనియా నాయక్, కోట పుల్లారావు (ఎంపిటిసి) మండల సర్పంచ్‌ల సంఘ అధ్యక్షుడు తేళ్ళూరి సురేష్, ఎంపిడివో పివిఎస్ నాగేశ్వరరావు, ఎంఇవో ఎం.రాజశేఖర్, మండల తహశీల్దార్ చాట్ల వెంకటేశ్వర్లు, హౌసింగ్ డిఇ రహీముద్దీన్ తదితరులు పాల్గొన్నారు.



# శ్రీవారి సేవలో పరిపూర్ణానందస్వామి

**తిరుమల,అక్టోబర్ 22ప్రభాత వార్తప్రతినిధి:** కలియుగ ప్రత్యక్షదైవమ్ శ్రీవేంకటేశ్వరస్వామిని ఏర్పేడు వ్యాసాశ్రమం పీఠాధిపతి పరిపూర్ణా నందగిరి స్వాములు దర్శించు కున్నారు. శనివారం ఉదయం శిష్యులతో కలసి ఆలయం వద్దకు రాగానే శ్రీవారి ఆలయ డిప్యూటీ ఇఓ రమేష్‌బాబు, ఛైర్మన్ సతీమణి స్వర్ణలతరెడ్డి, పేష్కార్ శ్రీహరి స్వాగతం పలికి దర్శనం చేయించారు. అనంతరం రంగనాయకుల మండపంలో వేదపండితులు వేదా శీర్వచనం చేశారు. స్వామివారి తీర్థప్రసాదాలు అందజేశారు.

# ప్రేమికుల జంటపై దాడి యువతిపై అత్యాచారయత్నం

**విజయవాడ.అక్టోబరు22,ప్రభాతవార్త ప్రతినిధి:** గంజాయి మత్తులో ఒక ముఠా ప్రేమికుల జంటపై దాడికి పాల్పడింది.ప్రియున్ని తాళ్ళతో కట్టేసి,అతని ఎదుటనే ప్రైయసిపై అత్యాచారయత్నం చేసేందుకు తెగబడ్డారు. భయంతో ఆ యువతి వారిని ప్రతిఘటిస్తునే బిగ్గరగా కేకలు వేసింది.ఆమె కేకలు విని కొందరు స్థానికులు సంఘటనా స్థలానికి రావడంతో దుండగలు అక్కడి నుంచి పరారయ్యారు.అయితే స్థానికులు వెంటబడి వారిలో ఒకరిని పట్టుకుని చితకబాది పోలీసులకు అప్పగించినట్లు సమాచారం.ఈ ఘటన కృష్ణా జిల్లా గన్నవరం మండలం ముస్తాబాద్ సమీపంలో చోటు చేసుకుంది.లబించిన సమాచారాన్ని అనుసరించి ప్రేమికుల జంట నిర్మానుష్య ప్రాంతానికి వెళ్ళడం గమనించిన నిందితులు వారిని ఆటోలో అనుసరించారు.ఒక్కసారి కిందకు యువకుడిని వెనుక నుంచి తాళ్ళతో బంధించారు. యువతిపై అత్యాచారానికి ప్రయత్నించారు.ఆ యువతి బిగ్గరగా రక్షించమని కేకలు వేయడంతో స్థానికులు పెద్ద సంఖ్యలో అక్కడికి వచ్చారు.పోలీసులు నిందితుల ఆటోను గమనించగా అందులో గంజాయి ఉన్నట్లు గుర్తించారు.నిందితులు గంజాయిని సేవించి ఉండవచ్చునని పోలీసులు భావిస్తున్నారు.ఈ ఘటనపై పోలీసులు బాధితుల ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు.

## ఇళ్ల నిర్మాణాల పర్యవేక్షణకు జిల్లాస్థాయిలో

# ప్రత్యేక కంట్రోల్ రూమ్

### -సమీక్షా సమావేశంలో కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి

**గుంటూరు, అక్టోబర్ 22, ప్రభాతవార్త ప్రతినిధి:** జగనన్నపేదలందరికీ ఇళ్ల పకథకం లే అవుట్లలోఇళ్ల నిర్మాణాల పర్యవేక్షణకు జిల్లాస్థాయిలోప్రత్యేక కంట్రోల్ రూమ్‌ను నవంబర్ 1న నాటికి ఏర్పాటు చేయాలనిజిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి గృహనిర్మాణ శాఖాధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేటర్‌లోని డిఆర్సీ సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ వేణుగోపాల్‌రెడ్డి, జిఎంసి కమిషనర్ కీర్తి చేకూరి, ఇఇ శంకరరావులతోకలిసి పేదలందరికీ ఇళ్ల పథకం ఇళ్ల నిర్మాణాల పురోగతిపై




హౌసింగ్,పంచాయతీరాజ్ ఇంజనీరింగ్, మునిసిపల్ ఇంజనీరింగ్, అధికారులతోసమీక్ష నిర్వహించారు.. ఈసందర్భంగా జిల్లాకలెక్టర్‌మాట్లాడారు.. జిల్లాస్థాయిలోఏరా ్వటు చేసే కంట్రోల్ రోమ్‌లోహౌసింగ్ శాఖకు సంబంధించిన డిఇ, ఎఇలతోపాటు డేటా ఎంట్రీ ఆపరేటర్, ఎమ్యూనిటీ సెక్రటరీని నియమించి లేఅవుట్లవారీగా ఇళ్ల నిర్మాణాలపై నిరంతరంపర్యవేక్షిస్తూ ఏమైనా సమస్యలు ఉంటే ఉన్నతాధికారులకు తెలియజేయాలన్నారు..జిల్లాలో నవరత్నాలు పేదలంరికీ



ఇళ్ల పథకంలో పిఎంఎవై అర్బన్, పిఎంఎవై గ్రామీణ్ లోనూతనంగా మంజూరుచేసిన గృహనిర్మాణాలకు సంబంధించి రిజిస్ట్రేషన్,మ్యాపింగ్, జియో ట్యాగింగ్ అక్టోబర్ 25 నాటికి పూర్తిచేయాలన్నారు. అప్షన్ 3 కింద నిర్మించే ఇళ్లకు సంబంధించి నిర్మాణ ఏజెన్సీలతో ఎంఒయులు, లబ్ధిదారుల బ్యాంకు ఖాతాల ప్రక్రియను వెంటనే పూర్తిచేయాలన్నారు. ఇళ్ల నిర్మాణాల కోసం డ్వాక్రా సంఘంలోని లబ్ధిదారులకు బ్యాంకు ద్వారా రూ.35వేలు రుణాలు వెంటనే అందించేలా డిఆర్ ్డఏ, మెప్మా అధికారులు , లీడ్‌బ్యాంకు మేనేజర్ చర్యలు తీసుకోవాలన్నారు.. సచివాలయల వారీగా ఇళ్లు మంజూరు చేసిన లబ్ధిదారుల వివరాలనుసచివాలయ ఉద్యోగులకు అందించి వెంటనే ఇళ్ల నిర్మాణాలు ప్రారంభించేలా చర్యలు తీసుకోవాలన్నారు.. సమావేశంలో పంచాయతీరాజ్ ఇంజనీరింగ్, మునిసిపల్ ఇంజనీరింగ్‌అధికారులు, ఏజెన్సీ ప్రతినిధులు, కాంట్రాక్ట్, బ్రిక్స్ తయారీదారులు, సెంట్రింగ్ సప్లయ్ దారులు తదితరులుపాల్గొన్నారు.

## మంగళగిరి నగరంలో రోడ్ల విస్తరణకు సహకరించాలి

### --నగరపాలక సంస్థ కమిషనర్ శారదాదేవి

--భాగవతుల వారి వీధి విస్తరణపై స్థానిక నిర్వాసితులతో సమావేశం

మంగళగిరి, అక్టోబర్ 22, ప్రభాతవార్త : మంగళగిరి-తాడేపల్లి నగరపాలక సంస్థ పరిధిలో చేపట్టబోయే పలు రోడ్ల విస ్తరణకు స్థానిక ప్రజలు సహకరించాలని నగరపాలక సంస్థ కమీషనర్ యు.శారదాదేవి పేర్కొన్నారు.నగరపాలక సంస్థ కార్యాలయం ఎదుట గల భాగవతులవారి వీధిని విస్తరించే నిమిత్తం స్థానిక నివాస గృహ యజమానులతో శనివారం సమావేశం నిర్వహించారు.ఈ



సందర్భంగా కమీషనర్ స్థానిక ప్రజల అభిప్రాయాలను తెలుసుకున్నారు.రోడ్డు విస్తరణలో తాము నష్టపోకుండా చూడాలని కొందరు స్థానికులు కోరగా మరికొందరు రోడ్డు విస్తరణ చేయవద్దని కోరారు.ఈ సందర్భంగా కమీషనర్ శారదాదేవి మాట్లాడుతూ..రోడ్డు విస్తరణలో తొలగించనున్న నివాసాలకు సంబంధించి గృహ యాజమానులకు పరిహారం చెల్లించడం జరుగుతుందన్నారు.దక్షిణ భారతదేశంలోనే ఎత్తయిన గాలిగోపురం,శ్రీలక్ష్మీ నరసింహస్వామి ఆలయ భద్రత దృష్ట్యా ఇప్పటికే మాడవీధుల్లో వాహనాలను నిషేధించడం జరిగిందని ఆమె గుర్తు చేశారు.ఈ నేపథ్యంలో గౌతమ బుద్ధరోడ్డు నుంచి జాతీయ రహదారికి వెళ్ళే సరైన మార్గం లేక తరచూ ట్రాఫిక్ ఇబ్బందులు తలెత్తుతున్నాయని,భాగవతుల వారి వీధి విస్తరణ తప్పదన్నారు.అదేవిధంగా పట్టణంలోని మరికొన్ని రోడ్లను కూడా విస్తరించేందుకు ప్రణాళికలు సిద్ధం చేశానని,నగర ప్రజలు సహకరించి నగరాభివృద్ధిలో భాగస్వాములు కావాలని కమీషనర్ కోరారు.ఈ సమావేశంలో డిసిపి మహాలక్ష్మీ దొర,ఏసిపి వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా అమిత్‌షా జన్మదిన వేడుకలు



గుంటూరు అర్బన్, అక్టోబర్ 22, ప్రభాతవార్త : కేంద్ర హోంమంత్రి అమిత్ షా జన్మదిన వేడుకలు భాజపా జాతీయ బిజేపి ఓబిసి మోర్చా కార్యవర్గ సభ్యులు డాక్టర్ తాళ్ళ వెంకటేష్ యాదవ్ ఆధ్వర్యంలో శనివారం ఘనంగా జరిగాయి.ఈ సందర్భంగా డాక్టర్ తాళ్ళ 200మంది పారిశుద్ధ్య కార్మికులకు పౌష్టికాహారం పంపిణీ చేశారు. జిల్లాలో ఉన్న కొంతమంది బిజేపి నాయకులు రాష్ట్ర బిజేపి యువమోర్చా పదాధికారి కొక్కెర శ్రీనివాస్,జిల్లా మహిళా మోర్చా కార్యదర్శి దుంపా కరుణశ్రీ,కోలా రేణుక,యువమోర్చా నాయకులు నక్కా సురేష్,మామిడి కృష్ణతేజ,స్థానిక మండల ప్రధాన కార్యదర్శి పెసల వెంకటేష్,తదితరులు పాల్గొన్నారు.

# గుంటూరు వార్త



రైతుభరోసా కేంద్రాన్ని సందర్శించి అక్కడున్నరైతులతో మాట్లాడుతున్న చీఫ్ సెక్రటరీ జవహర్‌రెడ్డి

# సిబ్బంది సమయపాలన పాటించాలి

### ప్రజాసమస్యల సత్వర పరిష్కారానికే గ్రామ, వార్డు సచివాలయాల ఏర్పాటు

**గుంటూరు, అక్టోబర్ 22, ప్రభాతవార్త ప్రతినిధి:** పెదకాకాని మండలం నంబూరు, దుగ్గిరాల మండలం చింతలపూడి గ్రామాల్లో గ్రామసచివాలయాలు,రైతుభరోసా కేంద్రాలను రాష్ట్ర ముఖ్యమంత్రి చీఫ్ సెక్రటరీ కెఎస్ జవహర్‌రెడ్డి, జిల్లా కలెక్టర్‌ఎం.వేణుగోపాల్‌రెడ్డి, సంయుక్త కలెక్టర్ జి.రాజకుమారితోకలిసి శనివారం ఉదయం పరిశీలించారు.మొదట కాకాని మండలం నంబూరులోని గ్రామ సచివాలయం1ను పరిశీలించారు. సచివాలయంలోప్రభుత్వ పథకాలకు సంబంధించి లబ్ధిదారుల జాబితా,

### -సిఎం చీఫ్ సెక్రటరీ కెఎస్ జవహర్‌రెడ్డి

ప్రభుత్వ పథకాలుపోస్టర్లను పరిశీలించారు. సచివాలయం సిబ్బంది హాజరుపట్టికను పరిశీలించారు. హాజరైన సచివాలయ సిబ్బందితో జాబ్ చార్ట్ ప్రకారం వారు నిర్వహిస్తున్న విధులను అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు వేగవంతంగా ప్రభుత్వ సేవలను అందించేందుకు గ్రామ, వార్డు సచివాలయాలు ఏర్పాటు చేయటం జరిగిందన్నారు. సచివాలయ సిబ్బంది కచ్చితంగా సమయ పాలన పాటించాలన్నారు. సచివాలయ సిబ ్బందినూటికి నూరుశాతం పనిచేస్తున్న గ్రామపరిధిలోనే కచ్చితంగా నివాసం ఉండాలన్నారు. అపుడే ప్రజలకు అందుబాటులోఉండి వారి సమస్యలకు సత్వరమే పరిష్కరించేందుకు అవకాశం ఉంటుందన్నారు.. రెవెన్యూ అంశాలకు సంబంధించి గ్రీవెన్స్‌లు గత ఆరు మాసాల్లోఎన్ని వచ్చాయి వాటి పరిష్కారంపై తీసుకున్న చర్యలపై సమీక్షిస్తూ పిటిషన్ల పరిష్కారంలోబియాండ్ ఎస్‌ఎల్‌ఎ లోకి వెళ్లకుండా ఎప్పటికపుడు చర్యలు తీసుకోవాల్సి ఉందని తహశీల్దార్ రత్నంకు సూచించారు. అనంతరం రైతు భరోసా కేంద్రాన్ని పరిశీలించి అక్కడున్న రైతులతో జవహర్‌రెడ్డి మాట్లాడారు..ఈ క్రాప్ బుకింగ్‌ను తాము అందరూ చేసుకున్నట్టు రైతులు తెలిపారు. అనంతరం నంబూరులోని 3,4 సచివాలయాలను పరిశీలించారు. సచివాలయం వద్ద 104 సేవల కింద నిర్వహిస్తున్న వైద్యశిబిరాన్నిఆయన పరిశీలించారు.. రోగులతోమాట్లాడారు.. 104 సేవలను నిర్వహించి గ్రామీణ ప్రాంత ప్రజలకు వైద్యసదుపాయాలు అందించాలని డిఎంహెచ్ఒ డాక్టర్ సుమయాఖాన్‌కు సూచించారు.అనంతరం దుగ్గిరాల మండలం చింతలపూడి గ్రామ సచివాలయాన్ని



చింతలపూడిలో సచివాలయాన్ని సందర్శించి భూముల రీసర్వే పనులతపై మ్యాప్‌ను పరిశీలిస్తున్న చీఫ్ సెక్రటరీ జవహర్‌రెడ్డి. చిత్రంలో గుంటూరుజిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి,జెసి రాజకుమారి

జవహర్‌రెడ్డి పరిశీలించారు.. గ్రామంలో వైఎస్సార్ జగనన్న శాశ్వత భూహక్కు మరియు భూరక్ష పథకం కింద చింతలపూడి గ్రామంలోని 931.137 ఎకరాల భూముల్లోచేపట్టిన రీసర్వే పనులపై అధికారులతోస్పెషల్ చీఫ్ సెక్రటరీ సమీక్షించారు.. ఈ సందర్భంగా ఓఆర్ఐను, ల్యాండ్ పార్సిల్ మ్యాప్‌నుపరిశీలించారు.. తెనాలి సబ్‌కలెక్టర్ గీతాంజలిశర్మ, అగ్రికల్చర్ జెడి వెంకటేశ్వర్లు,ఏడీ సర్వే రూప్లానాయక్, దుగ్గిరాల తహశీల్దార్ మల్లేశ్వరి, పెదకాకాని మండల తహశీల్దార్ రత్నం, ఎమ్పీడఒ మల్లేశ్వరరావు, గ్రామ, వార్డు సచివాలయ అధికారిమోహనరావు,సచివాలయం జిల్లా కోఆరి ్డనేటర్ మోహన్‌రెడ్డి ,రెవెన్యూ అధికారులు పాల్గొన్నారు.

## జిల్లాలో జాతీయ, రాష్ట్ర ప్రాజెక్టులకు భూసేకరణ ప్రారంభించాలి


### -అధికారులకు కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి ఆదేశం

**గుంటూరు, అక్టోబర్ 22, ప్రభాతవార్త ప్రతినిధి:** జిల్లాలో జాతీయ, రాష్ట్ర రహదారులు, రైల్వే లైన్లు, ఇరిగేషన్ కెనాల్స్ ఏర్పాటుకు, విస్తరణకు అవసరమైన భూములు సేకరించిసంబంధిత శాఖలకు వెంటనే అందించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఎం.వేణుగోపాల్‌రెడ్డి అధికారులను ఆదేశించారు. శనివారం కలెక్టరేట్ లోని వీసి సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ ఎం. వేణుగోపాల్‌రెడ్డి, జెసి



జి.రాజకుమారి , తెనాలి సబ్‌కలెక్టర్ గీతాంజలి శర్మతోకలిసి జిల్లాలోవివిధ జాతీయ, రాష్ట్ర ప్రాజెక్టులకు భూసేకరణపై అధికారులతోసమీక్షా సమావేశం నిర్వహించారు ఈసందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ, గుంటూరు-తెనాలి డబ్లింగ్ పనులకు, విజయవాడ-గూడూరు మూడవ లైనుకు, గుంటూరు-గుంతకల్లు రైల్వేలైన్‌కు అవసరమైన భూములసేకరణ ప్రక్రియను వెంటనే పూర్తిచేయాలన్నారు. .గుంటూరు ఛానల్ విస్తరణకు సంబంధించి వట్టిచెరుకూరు మండలంలోనిగ్రామాల్లో భూసేకరణకు వెంటనే నోటిఫికేషన్ జారీ చేయాలన్నారు.గుంటూరు-నరసరావుపేటబైపాస్ రహదారికి ఫిరంగిపురం వద్ద, మంగళగిరి-గొల్లపూడి మధ్య ఏర్పాటు చేస్తున్న జాతీయ రహదారికి, పొన్నూరు-చీరాల, నారాకోడూరు-నిజాంపట్నం హార్బర్ రోడ్డుకు జిల్లాలో అవసరమైన ప్రాంతాల్లోభూసేకరణ ప్రక్రియను వెంటనే ప్రారంభించాలన్నారు. సమావేశంలోనేషనల్ హైవే డిప్యూటీ ఎగ్జిక్యూటివ్ ఇజంనీర్ బి.వెంకటేశ్వరరావు, గుంటూరు ఆర్‌అండ్‌బి ఇఇ సమర్పణరావు, తెనాలి ఆర్‌అండ్‌బి డిఇఇ ఎ.నాగేశ్వరరావు, రైల్వే,ఇరిగేషన్ అధికారులు పాల్గొన్నారు.

## రాష్ట్ర అథ్లెటిక్స్‌లో పతకాలు




గుంటూరు స్పోర్ట్స్, అక్టోబర్ 22, ప్రభాతవార్త : ఏలూరులో జరుగుతున్న రాష్ట్రస్థాయి జూనియర్ అథ్లెటిక్స్ పోటీల్లో గుంటూరుకి చెందిన అథ్లెటిక్ క్రీడాకారిణులు నాగయోచన అండర్-16 బాలికల విభాగంలో హైజంప్‌లో బంగారుపతకం,80మీటర్ల హార్డిల్స్‌లో రజితపతకం సాధించినట్లు జిల్లా అథ్లెటిక్స్ సంఘం కార్యదర్శి జివిఎస్ ప్రసాద్ తెలిపారు.మరో క్రీడాకారిణి బి.నాగనిహారిక అండర్-18 బాలికల విభాగంలో 100మీటర్లు హార్డిల్స్,100మీటర్లు పరుగులో బంగారుపతకం సాధించినట్లు తెలిపారు.రాష్ట్రపోటీల్లో జిల్లా క్రీడాకారులు ప్రతిభ కనబరుస్తున్నందుకు గాను సంఘం ప్రతినిధులు అభినందనలు తెలిపారు.

## జిల్లా సంగీత కళాకారుల సంఘం వార్షికోత్సవాలు

గుంటూరు కల్చరల్, అక్టోబర్ 22, ప్రభాతవార్త : స్థానిక అమరావతిరోడ్డులోని అన్నదాన సమాజం వేదికగా గుంటూరు జిల్లా సంగీత కళాకారుల సంఘం వారి దశమ వార్షికోత్సవం



సందర ్భంగా ఆదివారం పాట పాడుమా గ్రాండ్ సినీ మ్యూజికల్ నైట్,నరసరావుపేత ఆర్కెస్ట్రా కళాకారుల బృందంచే సంగీత విభావరి నిర్వహించనున్నట్లు సంస్థ అధ్యక్షులు మద్దు వెంకటస్వామి ఒక సమావేశంలో తెలియజేశారు.ఈ సందర్భంగా తబలా విద్వాంసులు పోరుట్ల బాలాజీ,సంస్థ ఉపాధ్యక్షులు ఎస్.జేమ్స్ పాండే,ప్రముఖ కీబోర్డు ప్లేయర్ అత్తోట అశోక్‌కుమార్‌లను ఘనంగా సన్మానిస్తున్నట్లు తెలిపారు.కార్యక్రమానికి ముఖ్యఅతిధిగా మద్దాళి గిరిధర్,అనేక మంది అధికారులు,పలువురు ప్రముఖులు పాల్గొననున్నట్లు తెలిపారు.కార్యక్రమంలో ఉపాధ్యక్షులు జేమ్స్ పాండే, సహకార్యదర్శి డి.జి.బాలసా ్వమి పాల్గొన్నారు.

## ఆకట్టుకున్న డాక్టర్ గరికపాటి లలిత సుగుణజాల తెలుగుబాల ప్రవచనం

గుంటూరు కల్చరల్, అక్టోబర్ 22, ప్రభాతవార్త : స్థానిక బృందావన్ గార్డెన్స్‌లోని శ్రీవేంకటేశ్వరస్వామి దేవాలయం అన్నమయ్య కళావేదికగా శనివారం సాయంత్రం గాయత్రీ మహిళా సంగీత సన్మండలి ఆధ్వర్యంలో మహా సహస్రావధాని పద్మశ్రీ పురస్కార గ్రహీత బ్రహ్మశ్రీ డాక్టర్ గరికపాటి నరసింహారావు చే నిర్వహించిన లలిత సుగుణ బాల తెలుగు బాల ప్రవచనం జరిగింది.ఈ సందర్భంగా జరిగిన సభా కార్యక్రమంలో డైరెక్టర్ అంకిరీడు స్ట్రోక్ సెంటర్,లలిత సూపర్ స్పెషాలిటీ హాస్పటల్,గుంటూరు డాక్టర్ పి.విజయ,ముఖ్యఅతిధిగా డైరెక్టర్ ఆర్టిఫిషియల్ లింబ్ మాన్యుఫ్యాక్చరింగ్ కార్పొరేషన్ ఆఫ్ ఇండియా,బ్రాహ్మణ సేవాసమితి, ఆర్.లక్ష్మీపతి,విశిష్ట అతిధిగా న్యాయవాది కోటంరాజు




శేషచంద్రమౌ ళీశ్వరరావు,ఆత్మీయ అతిధిగా ఆలయ పాలకమండలి అధ్యక్షులు చిట్టిపోతు మస్తానయ్య, బొమ్మిడాల అన్నపూర్ణ పాల్గొన్నారు.గాయత్రీ మహిళా సంగీత సన్మండలి ప్రధాన కార్యదర్శి,కార్యవర్గం అతిధులు,ఆలయ పాలకమండలి గరికపాటి నరసింహారావును ఘనంగా సత్కరించారు.ఆలిండియా చిరంజీవి ఫ్యాన్స్ అసోసియేషన్ ప్రెసిడెంట్ మేకల రవీంద్ర గరికపాటి ని ఘనంగా సత్కరించారు.గరికపాటి ప్రవచనాన్ని ప్రారంభిస్తూ లలిత సుగుణ జాల తెలుగుబాల అనే అంశంపై అద్భుతంగా ప్రవచనం చేశారు.

## ఇద్దరు బాలురుల కిడ్నాప్ కేసులను చేధించిన పోలీసులు

గుంటూరు క్రైం, అక్టోబరు 22, ప్రభాతవార్తః గుంటూరు జీజీహెచ్‌లో బాలుడి కిడ్నాప్ కేసును పోలీసులు చేధించారు. అలాగే గుంటూరు అరండల్‌పేట స్టేషన్ పరిధిలో కిడ్నాప్ అయిన మరొక బాలుడు కేసు కూడా పనిలోపనిగా కొలిక్కి వచ్చింది. ఇద్దరు బాలురను కిడ్నాప్ చేసింది

- జీజీహెచ్, అరండల్‌పేటలో అదృశ్యమైన బాలురు
- కుటుంబ సభ్యులకు అప్పగించిన పోలీసులు
- వివరాలు వెల్లడించిన ఎస్పీ అరిఫ్ హఫీజ్



ఒక్కరే. ఫలితంగా తీగలాగితే డొంక కదిలింది అనే చందాన రెండు కేసులకు సంబంధించిన గుట్టును పోలీసులు విప్పారు. కిడ్నాప్ సంఘటనకు సంబంధించి నలుగుర్ని శనివారం పోలీసులు అరెస్ట్ చేశారు. అరెస్ట్ వివరాలను జిల్లా ఎస్పీ అరిఫ్‌హఫీజ్ విలేకరులకు వివరించారు. ఆయన మాటల్లోనే...

ఈనెల 20న గుంటూరు జీజీహెచ్‌లో వర్షిత్(6) అనే బాలుడు అపహరణకు గురైనాడు. బాధితుల



నుంచి ఫిర్యాదు అందుకున్న కొత్తపేట పోలీసులు కేసు నమోదుచేసి దర్యాప్తు చేపట్టారు. దీనిలో భాగంగా సీసీ కెమెరాలను పరిశీలించారు. గుర్తుతెలియని మహిళ బాలుడ్ని కిడ్నాప్ చేసినట్లు గుర్తించారు. అలాగే గత నెల 23న అరండల్‌పేట స్టేషన్ పరిధిలో ప్రకాష్(4) అనే బాలుడు కూడా ఇదే తరహాలో అదృశ్యమైనాడు. జిల్లా ఎస్పీ ఆధ్వర్యంలో ప్రత్యేక బృందాలను ఏర్పాటుచేసి గాలింపు చర్యలు చేపట్టారు. గుంటూరు ఆర్టీసీ బస్టాండ్‌లో ఆ మహిళ బాలునితో కలసి బస్సు ఎక్కినట్లుగా గుర్తించారు. దాని ద్వారా ఏలూరు జిల్లా జీలుగుమిల్లి సమీపంలోని కనకాపురంలో ఇద్దరు బాలురను గుర్తించారు. ఇద్దరు చిన్నారులను కూడా నల్లపాడు రోడ్డు కొత్తకాలనీకి చెందిన తమ్మిశెట్టి నాగమ్మ అనే మహిళ అపహరించినట్లుగా పోలీసులు నిర్ధారించారు. ఆమెను అదుపులోకి తీసుకొని ప్రశ్నించగా తానే ఇద్దరిని అపహరించి తన బంధువులకు అమ్మినట్లు వివరించింది. బాలురను ఏలూరు జిల్లా జీలుగుమిల్లికి చెందిన ఇరువురు వ్యక్తులు కొనుగోలు చేసినట్లుగా పోలీసులు గుర్తించి వారిని అరెస్ట్ చేశారు. ఒక బాలుడ్ని రూ.20 వేలకు బత్తుల కళ్యాణరావు, మరొక బాలుడ్ని రూ.30వేలకు వేముల వెంకటరావులు కొనుగోలు చేసినట్లు పోలీసుల దర్యాప్తులో తేలింది. కేసుకు సంబంధించి బాలురను కిడ్నాప్‌చేసిన నాగమ్మతో పాటుగా ఆమెకు సహకరించిన పల్లపు నాగరాజు కూడా పోలీసులు అరెస్ట్ చేశారు. నలుగురిని కోర్టులో హాజరుపరచనున్నట్లు ఎస్పీ వెల్లడించారు. కేసులో ప్రతిభ కనబరచిన డీఎస్పీ పి.శ్రీనివాసరావు, కొత్తపేట, అరండల్‌పేట సీఐలు శీలం శ్రీనివాసులురెడ్డి, రామనాయక్, ఎస్సైలు డి.ప్రవీణ్, ఎస్.రవీంద్ర, కానిస్టేబుళ్లు ఉదయ్‌చంద్, అశోక్, రాము, శ్రీకాంత్, ఏటీ కోర్ ఎసై ్స వెంకటకృష్ణ, హెడ్‌కానిస్టేబుల్ బాలాజీలను ఎస్పీ అభినందించి ప్రశంసాపత్రాలను అందించారు. సమావేశంలో ఏఎస్పీ సుప్రజ, శ్రీనివాసరావు, అనిల్‌కుమార్ తదితరులు పాల్గొన్నారు. తమ బిడ్డలు క్షేమంగా తమ వడికి చేరడానికి కారణం పోలీసు అధికారులేనని బాలుర తల్లిదండ్రులు హర్షం వ్యక్తం చేశారు. తమ బిడ్డలు ఇక తమకు దక్కరని చాలా మంది చెప్పారని, పోలీసులు, మీడియా చొరవతో తమ చిన్నారు దక్కారని వారు ఆనంద పడ్డారు. ఈ సందర్భంగా పోలీసులకు కృతజ్ఞతలు తెలిపారు. అలాగే ఆర్టీసీ బస్టాండ్ సమీపంలో గత నెల 5న ఆర్టీసీ బస్సు ఇంజన్‌లో ఒక్క సారిగా మంటలు చెలరేగాయి. విషయం గుర్తించిన ట్రాఫిక్ పోలీసులు లోపల ఉన్న ప్రయాణికులను అప్రమత్తంచేసి వారిని కిందకు దించేశారు. సంఘటనకు సంబంధించి ట్రాఫిక్ తూర్పు విభాగం సీఐ వీరానాయక్‌తో పాటుగా సిబ ్బందికి ఎస్పీ ప్రశంసాపత్రాలను అందించారు.

# అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా ఎస్సీల సంక్షేమానికి చిత్తశుద్ధితో కృషి

**అమృతలూరు, అక్టోబరు 22, ప్రభాతవార్త:**
అంబేద్కర్ ఆశయాలకు అనుగుణంగా ఎస్‌సిల సంక్షేమానికి చిత్తశుద్ధితో పనిచేస్తున్నామని రాష్ట్ర సాంఘీక సంక్షేమ శాఖ మంత్రి మేరుగ నాగార్జున చెప్పారు. శనివారం మండల పరిధిలోని కూచిపూడి పంచాయితీలో ఆయన పాత్రికేయుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా



సమావేశంలో మాట్లాడుతున్న సాంఘీక సంక్షేమశాఖ మంత్రి డాక్టర్ మేరుగ నాగార్జున

ఆయన మాట్లాడుతూ ఎస్‌సిలను అణగద్రొక్కిన ఘనత చంద్రబాబునాయుడు, ఆ పార్టీ నాయకులకే దక్కుతుందని చెప్పారు. వైకాపా ప్రభుత్వంలో ఎస్‌సి సబ్‌ప్లాన్ నిధులను ఎస్‌సిల సంక్షేమానికి రాజకీయాలకు అతీతంగా వినియోగిస్తున్నామని తెలియజేశారు. రూ.1700 కోట్లు ఎస్‌సి సంక్షేమానికి వివిధ పథకాలను వారికి అందజేశామన్నారు. మండల గ్రామం తురిమెళ్ళలో సాంఘీక సంక్షేమశాఖ మంత్రిగా నక్కా ఆనందబాబు ఉన్నకాలంలో ఎస్‌సి హాస్టల్ మూతపడిన విషయాన్ని గుర్తు చేశారు. నేను రాష్ట్ర మంత్రిగా బాధ్యతలు చేపట్టిన వెంటనే ముఖ్యమంత్రితో మాట్లాడి ఆ హాస్టల్‌ను పునః ప్రారంభించామని చెప్పారు. పెదపూడి గ్రామంలో నివేశన స్థలాల పట్టాలు ఇవ్వబోతున్నామని చెప్పారు. నన్ను మా ప్రభుత్వాన్ని విమర్శించే స్థాయి మాజీ మంత్రి నక్కా ఆనందబాబుకులేదన్నారు. మూడు రాజధానులను కొనసాగిస్తూ అమరావతిని అభివృద్ధి చేయటమే తమ ప్రభుత్వ లక్ష్యమన్నారు. విజయవాడ నడిబొడ్డున భారీ అంబేద్కర్ విగ్రహం ఏర్పాటు చేస్తున్నామని స్పష్టం చేశారు. సమావేశంలో ఎంపిపి రాపర్ల నరేంద్రకుమార్, సర్పంచ్ కొండముది శ్యామల, ఎంపిటిసి సుమలత, వైకాపా మండల కన్వీనర్ యలవర్తి సురేష్‌బాబు, బెన్‌హర్, వివిధ శాఖల అధికారులు, వైకాపా నాయకులు, కార్యకర్తలు, సచివాలయ సిబ్బంది, వాలంటీర్లు పాల్గొన్నారు.

# భక్తుల కార్తీక పుణ్యస్నానాలకు పటిష్ట ఏర్పాట్లు

**నిజాంపట్నం, అక్టోబరు 22, ప్రభాతవార్త:** కార్తీక పుణ్యస్నానాలు చేసేందుకు నిజాంపట్నం, దిండి గ్రామాల వద్ద ఉన్న సముద్రంలో వచ్చే భక్తులకు ఎలాంటి అసౌకర్యం కలగకుండా అధికారులు ముందస్తు ప్రణాళికతో వ్యవహరించాలని రేపల్లె ఆర్‌డిఓ జగన్నాధం పార్ధసారధి అన్నారు. శనివారం మండలంలోని దిండి, నిజాంపట్నం హార్బర్ వద్ద ఉన్న సముద్రతీర ప్రాంతాన్ని ఆయన వివిధ శాఖల అధికారులతో కలిసి పరిశీలించారు. ఈ సందర్భంగా



నిజాంపట్నం సముద్ర తీరం వద్ద అధికారులతో మాట్లాడుతున్న రేపల్లె ఆర్‌డిఓ పార్థసారధి

ఆయన మాట్లాడుతూ దీపావళి పండుగ మరసటి రోజు నుంచి కార్తీక మాసం ప్రారంభమవుతుందని, ఆ రోజు నుంచి సముద్ర స్నానాలకు భక్తులు వస్తుంటారన్నారు. రోజూ అయ్యప్ప మాలాధారులు, కార్తీక సోమవారాలు, కార్తీక పౌర్ణమికి భక్తులు స్నానాలకు వస్తుంటారని, కార్తీక పౌర్ణమి రోజున సుమారు 20వేల మంది సముద్ర స్నానాలు చేస్తారన్నారు. సముద్ర స్నానాలు చేసేందుకు వచ్చే భక్తులకు ఎటువంటి ఏర్పాట్లు చేయాలో ముందుగా ప్రణాళిక రూపొందించుకోవాలన్నారు. ఇటీవల సముద్ర స్నానాలకు విహార యాత్రలకు వచ్చే భక్తులు, విద్యార్థులు తరచూ ప్రమాదాలకు గురవుతున్న విషయాన్ని ఆయన గుర్తు చేశారు. నిజాంపట్నం, దిండి గ్రామ పంచాయితీలలో సముద్ర తీరం వద్ద భక్తులకు ఏర్పాట్లు చేయాలన్నారు. మహిళలు దుస్తులు మార్చుకునేందుకు ప్రత్యేకంగా ఏర్పాట్లు చేయాలని సూచించారు. ఎటువంటి గొడవలు జరగకుండా చూడాలని, ఆకతాయిలను, మందుబాబులను కంట్రోల్ చేయాలన్నారు. గజ ఈతగాళ్ళను ఏర్పాటు చేసుకోవాలని, లైఫ్ బాయిస్, లైఫ్ జాకెట్స్, రింగ్స్‌ను మెరైన్ సిబ్బంది సిద్ధం చేసుకోవాలన్నారు. భక్తులు లోతుకు వెళ్లకుండా చూడాలన్నారు. వైద్య సౌకర్యం ఏర్పాటు చేయాలన్నారు. నిరంతరం సముద్ర తీరాన్ని పరిశుభ్రంగా ఉంచాలని, శానిటేషన్ చూడాలన్నారు. తాగునీటిని ఏర్పాటు చేయాలన్నారు. పోలీస్ సిబ్బందిని రక్షణగా ఏర్పాటు చేయాలన్నారు. ప్రజల రక్షణకు ప్రత్యేక సెల్ ఏర్పాటు చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో తహాశీల్ధార్ ఎం శిరీష, ఎంపిడిఒ నాగలక్ష్మి, ఎస్ఇబి, మెరైన్, పోలీస్, పంచాయితీరాజ్, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్యే కిలారి రోశయ్యపై కూడా విచారణ జరపాలి

## -మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ డిమాండ్

**పొన్నూరు, అక్టోబరు 22,ప్రభాతవార్త:**
నియోజకవర్గంలో రేషన్ బియ్యం మాఫియా స్థానిక ఎమ్మెల్యే కిలారి వెంకట రోశయ్య కేంద్రంగానే సాగుతుందని మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ సంచలన ఆరోపణలు చేశారు. ఇటీవల బియ్యం వ్యాపారి బర్నబాస్ కిడ్నాప్ అయినే నేపథ్యంలో ఆ కుటుంబాన్ని పరామర్శించిన ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ ఆ తరా ్వత విలేకర్ల సమావేశంలో మాట్లాడారు. రేషన్ బియ్యం ఎవరు కొనాలి, ఎవరికి అమ్మాలి అనే విషయాలను కూడా ఎమ్మెల్యే కిలారే నిర్ణయిస్తున్నాడంటే నియోజకవర్గంలో రేషన్ మాఫియా ఏ విధంగా పాతుకుపోయిందో తెలుస్తుందన్నారు. నియోజకవర్గంలో రేషన్ మాఫియా ఎమ్మెలే ్య కిలారి వెంకట రోశయ్య కనుసన్నల్లోనే సాగుతుందన్నదని జగమెరిగిన సత్యమన్నారు. ఏ చిన్న పిల్లవాడిని అడిగినా ఈ విషయాన్ని చెబుతారన్నారు. బర్నబాస్ కిడ్నాప్ అయి నాలుగు రోజులు కావస్తున్నా ఇంత వరకు ఆచూకి లేదంటే ఇందులో పెద్దల హస్తం ఉందన్నారు. గత 25సంవత్సరాలలో నియోజకవర్గం



లో ఇలాంటి సంఘటనలు ఎన్నడూ జరగలేదన్నారు. వైకాపా నాయకులు పొన్నూరు ప్రాంతాన్ని అక్రమ రేషన్‌కు అడ్డాగా మార్చారన్నారు. బర్నబాస్ కిడ్నాప్ వెనుక పెద్దస్థాయి వ్యక్తులు ఉండడం వల్లే పోలీసులు పెద్దగా పట్టించుకోకుండా తాత్సార ధోరణి అవలంభిస్తున్నారన్నారు. బర్నబాస్ కిడ్నాప్ వెనుక ఎమ్మెల్యే పాత్రమీద కూడా పోలీసులు విచారణ చేయాలని డిమాండ్ చేశారు. ఇందులో పోలీసు అధికారులు, ఎమ్మెల్యేలు, కానిస్టేబుళ్ళు తదితరులు కూడా ఉన్నట్లు అనధికార సమాచారం ఉంది. అందుకని కాల్‌డేటా బహిర్గతం చేస్తే అసలు నిజాలు వెల్లడవుతాయన్నారు. ఈ కేసులో ఉన్న ఎమ్మెల్యేలను, అధికారులను విచారించే సత్తా పోలీసులకు ఉందో లేదో నాకు తెలియదన్నారు. ఇటీవల నియోజకవర్గంలో జరిగిన పెదకాకాని పూర్ణపై జరిగిన దాడి సంఘటనల్లో అన్ని వేళ్ళు కిలారి వెంకట రోశయ్య వైపే చూపిస్తున్నాయన్నారు. ప్రభుత్వంలో ఉన్న పోలీసు యంత్రాగం పూర్తిస్థాయిలో విచారణ జరిపితేనే వాస్తవాలు బయటకు వస్తాయన్నారు. రేషన్ మాఫియా వెనుక బలమైన పోలీసులు కూడా ఉండడం వల్లే అంతా పట్టించుకోవడంలేదని తెలుస్తుందన్నారు. సమావేశంలో ఫైరోజ్‌ఖాన్, అహ్మద్‌ఖాన్, చెన్నుపాటి భాస్కర్, చలమశెట్టి సీతారామయ్య, బండారు వంశీ, మాదల వెంకటేశ్వరరావు, బండ్లమూడి బాబూరావు, షేక్ బాజి తదితరులున్నారు.

# 25,26తేదీల్లో మంచినీటి సరఫరాకు అంతరాయం

**గుంటూరు నగరపాలక సంస్థ, అక్టోబర్ 22, ప్రభాతవార్త :** స్థానిక నెహ్రునగర్ వాటర్ ట్యాంక్‌నుండి లక్ష్మీపురం వాటర్ ట్యాంక్‌కు వెళ్ళే ప్రదాన పంపింగ్‌లైన్ 800ఎంఎం డయా పైప్‌లైన్‌పై లీకులు మరమ్మత్తు పనుల వలన ఈనెల 25,26 తేదీల్లో నగరంలో పలు ప్రాంతాల్లో త్రాగునీటి సరఫరాలో అంతరాయం కల్గుతుందని నగర కమీషనర్ కీర్తి చేకూరి తెలిపారు.మంగళవారం ఉదయం నుంచి బుధవారం ఉదయం వరకు హెచ్‌ఎల్‌ఆర్ పరిధిలోని లక్ష్మీపురం,స్థంభాలగరువు,గుజ్జనగుండ్ల,ఏటి అగ్రహారం,మార్కెట్‌యార్డు,హౌసింగ్‌బోర్డు కాలనీ,కోర్టు కాంపౌండ్,కెవిపికాలనీ,వికాస్‌నగర్,శ్యామలానగర్, అరండల్‌పేట,బ్రాడీపేట, కోబాల్టుపేట,కొరిటెపాడు,పండరీపురం తదితర ప్రాంతాల్లో తాగునీటి సరఫరాలో అంతరాయం కల్గుతుందని బుధవారం సాయంత్రం నుండి యధావిధిగా సరఫరా జరుగుతుందని తెలిపారు.కావున నగర ప్రజలు గమనించి తగిన ముందస్తు ఏర్పాటు చేసుకోవాలని తెలిపారు.

# బాపట్ల జిల్లా వార్త



• వేమూరు • రేపల్లె • బాపట్ల • పర్చూరు • అద్దంకి • చీరాల

# పోలీసు సిబ్బంది సంక్షేమానికి ఎల్లవేళలా కృషి చేస్తా: ఎస్పీ

**బాపట్లరూరల్, అక్టోబర్22,ప్రభాతవార్త:**
పోలీసు సిబ్బందిసంక్షేమానికి ఎల్లవేలలా కృషి చేయడంజరుగుతుందని జిల్లా ఎస్పీ వకుల్ జిందాల్ తెలిపారు.పోలీసు అమర వీరుల సంస్కరణ వారోత్సవాల్లో భాగంగా శనివారం పట్టణంలోని సూర్యకాళీప్లాజా కళ్యాణ మండపంలో ఉచిత మెగా వైద్యశిభిరాన్నినిర్వహించారు.ఈ సందర్భంగా ఎస్పీ మాట్లాడుతూ ఈనెల 21వ తేదినుంచి 31వ తేది వరకు పోలీసు అమర వీరుల సంస్కరణ వారోత్సవాలు నిర్వహిస్తూ ఉంటామన్నారు.దానిలో బాగంగా నిర్వహించిన మెగా వైద్యశిభిరంలో 17 మంది వైద్యులు పాల్గొన్నారన్నారు. ఈ వైద్యశిభిరంలో పోలీసు సిబ్బ ంది,సచివాలయ మహిళాపోలీసులు,పాత్రికేయులకు వైద్యశిబిరాన్ని నిర్వహించామన్నారు.ఈ శిభిరంలో మొత్తం 410 మందికి వైద్య పరిక్షలు నిర్వహించి వైద్యులు సలహాలు సూచనలు అందించటంజరిగిందన్నారు.పోలీసు ఉద్యోగం అనేది ఎంతో వత్తిడితో కూడుకున్నదన్నారు.ఎక్కడా ఎసమయంలోనైనా ఎటువంటి అవాంచనీయ సంఘటనలు జరిగినా వెంటనే అప్రదేశానికి చేరుకుని అక్కడ శాంతి భద్రతలు పర్యవేక్షించాల్సి ఉంటుందన్నారు.సమయానికి బోజనం చేయలేనిపరిస్థితి ఉంటుందన్నారు.కుటుంబ సభ్యులతో సమయం




సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా ఎస్పీ వకుల్‌జిందాల్

కేటాయించలేరని,అందువలనే సర్వీస్‌లోకి వచ్చిన కొన్నిసంవత్సరాల తర్వాతనుంచి పోలీసు ఉద్యోగస్తులకు అనారోగ్య సమస్యలు తెలత్తుతాయన్నారు.పోలీసుసిబ్బ ంది వారి కుటుంబ సభ్యులకు ఆరోగ్య సమస్యలు ఉన్నా కూడా అసుపత్రికి తీసుకువెల్లి వారికి చికిత్స చేయించే సమచం కొన్నిసందర్బాలలో ఉండక పోవచ్చునన్నారు. అందువలన పోలీసు అమరవీరుల సంస్కరణ వారోత్సవాలను పురస్కరించుకుని జిల్లాలోని పోలీసు సిబ్బ ంది,వార్డు,సచివాలయ మహిళా పోలీసులు, విలేకరులకు వారికుటుంబ సభ్యులకు ఏదైనా ఆరోగ్య సమస్యలు ఉన్నయెడల వారిని పరిక్షించదానికి మెగా వైద్య శిభిరం ఏర్పాటు చేశామన్నారు.ఈ కార్యక్రమంలో స్కానింగ్,రక్తపరిక్షలు, ఈసిజి,2డిఎకో,కంటి పరిక్షలు,మదుమెహా పరీక్షలు బీపి వంటి పరీక్షలు పూర్తి ఉచితంగా నిర్వహిస్తున్నామన్నారు.అదే విధంగా మెడిసిన్ కూడా ఉచితంగాఅందజేయటం జరుగుతుందన్నారు.అనంతరం ఆయన వైద్యశిభిరంలో స్వయంగా వైద్యులు అందిస్తున సేవలను పరిశీలించారు.వైద్య పరిక్షలు చేయించుకుంటున్న వారిని ఆరోగ్యసమస్యలను గురించ అడిగి తెలుసుకున్నారు.ఈమెగా వైద్యశిభిరంలో 410 మంది హాజరై వారి ఆరోగ్య సమస్యలకు వైద్య పరీక్షలు చేయంచుకున్నారు.ఈకార్యక్రమంలో బాపట్ల సబ్ డివిజనల్‌పోలీసు అధికారి ఎ.శ్రీనివాసరావు,టౌన్‌సిఐ పి.కృష్ణయ్య,రూరల్ సర్కిల్‌సిఐ జి.వేణుగోపాల్‌రెడ్డి,బాపట్ల స్పెషల్ బ్రాంచ్ ఇన్స్‌పెక్టర్ ఏ.శ్రీనివాసరావు,ఎఆర్‌ఆర్ఐ బి.శ్రీకాంత్‌నాయక్,ఇతరపోలీసు అదికారులు,వైద్యులు,తదితరులు పాల్గొన్నారు.

# వైఎస్ వివేకానంద రెడ్డి హత్యకేసుకు నైతిక బాద్యత వహిస్తూ సిఎం జగన్ రాజీనామా చేయాలి

**బాపట్ల, అక్టోబర్22,ప్రభాతవార్త:** మాజి మం త్రి,ప్రస్తుత సిఎం వైఎస్ బాబాయి వైస్ జగన్ నైతిక బాధ్యత వహిస్తూ తన పదవికి రాజీనామా చేయాలని తెలుగుదేశం పార్టీ నియోజకవర్గ ఇన్‌చార్జ్ వేగేశన నరేంద్రవర్మ అన్నారు.స్థానిక టిడిపి కార్యాలయంలో శనివారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ కడప ఎంపి టికెట్ తమ కుటుంబ సభ్యులకే ఇవ్వాలని వివేకానందరెడ్డి వత్తిడి తెచ్చినందుకే ఆయనను హత్య చేశారన్నారు.శవరాజకీయాలు చేయడంలో వైఎస్ జగన్ ఘనుడన్నారు.నాడు వైఎస్ రాజశేఖర్‌రెడ్డి మరణాన్ని వాడుకుని ముఖ్యమంత్రి పదవి కావాలని కోరుకున్నాడన్నారు. 2019 ఎన్నికల్లో బాబాయి హత్యను వాడుకుని లబ్ధిపొందారన్నారు. ప్రభుత్వం,పోలీసులు ఏకమై



మాట్లాడుతున్న నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జ్ వేగేశన నరేంద్రవర్మ

వివేకానందరెడ్డి హత్యకేసును దర్యాప్తు చేయకుండా అడ్డుపడ్డారన్నారు.ఈ విషయం పై సాక్షాత్తు సిబిఐ కోర్టుకు చెప్పిందంటే రాష్ట్రంలో పరిస్థితి ఏవిధంగా ఉందో అర్థం చేసుకోవచ్చునన్నారు.సోంత అన్న మీద నమ్మకం లేక వివేకానంద రెడ్డి హత్యకేసును వేరే రాష్ట్రంలో దర్యాప్తు చేయాలని జగన్ చెల్లి సునీత కోర్టుకు విన్నవించిందన్నారు.ఈ హత్యకేసులో ఎంపి అవినాష్ రెడ్డి పాత్ర ఉందని స్వయంగా సిబిఐ చెప్పిందన్నారు.సాక్షులను,దర్యాప్తు అధికారులనుకూడా బెదిరిస్తున్నారన్నారు.వివేకానందరెడ్డి హత్యకేసును పక్కరాష్ట్రంలో దర్యాప్తు చేయడానికి సుప్రింకోర్టు అనుమతి ఇవ్వడం శుభపరినామమన్నారు.అప్రూవర్‌గా మారిన దస్తగిరినికూడా చంపడానికి కుట్ర చేస్తున్నారన్నారు.ఒక చెల్లిని కోర్టు ల చుట్టూ తిప్పుతూ,మరో చెల్లిని,తల్లిని పక్క రాష్ట్రాలకు తరిమేసిన వెస్ జగన్ రాష్ట్ర ప్రజలను ఏవిదంగా పాలిస్తారని ఎద్దేవా చేశారు. రాష్ట్రంలో కోనసాగుతున్న రా క్షసపాలనను అంతమోందించడానికి ప్రజలంతా కంకణం కట్టుకుని రాబోయే ఎన్నికల్లో తగినబుద్ది చెబుతారన్నారు.ఈ కార్యక్రమంలో పట్టణ పార్టీ అద్యక్షులు గొలపల శ్రీనివాసరావు,మండలపార్టీ అద్యక్షులు ముక్కామల శివ,తదితరులు పాల్గొన్నారు.

# 'దివ్యాంగులకు రాజకీయాల్లో 4 శాతం రిజర్వేషన్లు కల్పించాలి'

**బాపట్ల, అక్టోబర్22,ప్రభాతవార్త:**
దివ్యాంగులకు రాజకీయాల్లో నాల్గు శాతం రిజర్వేషన్లు కల్పించాలని జనసైనికుడు గొగిన అధిశేషు అన్నారు. స్థానిక జనసేన పార్టీ కార్యాలయంలో శనివారంఏర్పాటు చేసిన విలేకరులసమావేశంలో ఆయన



మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం దివ్యాంగుల కు ఉద్యోగాలలో నాల్గు శాతం రిజర్వేషన్ కల్పిస్తామనిచెబుతున్నారన్నారు.వాటితోపాటు రాజకీయాల్లో అసెంబ్లీ,పార్లమెంట్ పంచాయితి,ఎంపిటిసి,జడ్పీటీసిలో వార్డు నెంబర్లలో మున్సిపాలిటిలో కూడా దివా ్యంగులకు రాజకీయాల్లో కూడా 4 శాతం రిజర్వేషన్ అమలు చేయాలన్నారు.ఈ కార్యక్రమంలో కంది వెంకటరెడ్డి,గంటనాగమల్లేశ్వరరావు,దేవిరెడ్డి శ్రీనివాసరావు,జయప్రకాష్,కుంటసూరయ్య,వీర్రాజు,కుంచాల కోటిరెడ్డి,తదితరులు పాల్గొన్నారు.

# నిబంధనలుపాటించని బాణసంచా విక్రయదారులపై చట్టపరమైన చర్యలు

**కర్లపాలెం,,అక్టోబర్22,ప్రభాతవార్త:**
నిబంధనలుపాటించని బాణాసంచా విక్రయదారులపై చట్టపరమైన చర ్యలు తీసుకోవడంజరుగుతుందని కర్లపాలెం ఎస్‌ఐ శివయ్య తెలిపారు.స్థానిక పోలీసు స్టేషన్‌లో శనివారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ ప్రభుత్వ నిబందనలకు లోబడి మాత్రమే టపాసులు అమ్మకాలునిర్వహించాలన్నారు. గ్రామాల్లో టపాసుల దుకాణాలు ఏర్పాటు చేసుకోవాలి అంటేఆగ్ని మాపకశాఖ,తహాశీల్దార్,విద్యుత్‌శాఖ,పంచాయితి,పోలీసు శాఖ అనుమతి తప్పని సరిగా తీసుకోవాలన్నారు.అలా కాకుండా అనుమతులు లేకుండా వా ్యపారం సాగిస్తే వారిపై చట్టపరమైన చర్యలు తీసుకుంటామన్నారు. అంతేకాకుండా వ్యాపార స్థలాలు జన నివాస ప్రాంతాలకు దూరంగా ఉండాలని ఆయన తెలిపారు.



# విజ్ఞాన్స్‌లో ఘనంగా ప్రపంచ ఆహార దినోత్సవం

**పొన్నూరు, అక్టోబరు 22,ప్రభాతవార్త:** చేబ్రోలు మండలం, వడ్లమూడి విజ్ఞాన్స్ యూనివర్సిటీలోని డిపార్టుమెంట్ ఆఫ్ ఫుడ్ టెక్నాలజీ ఆధ్వర్యంలో ప్రపంచ ఆహార దినోత్సవాన్ని శనివారం ఘనంగా నిర్వహించారు. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా హాజరైన ఇంచార్జి వైస్ చాన్సలర్ డాక్టర్ పీఎంవీ రావు మాట్లాడుతూ విద్యార్థులందరూ సాంప్రదాయ ఆహారపు అలవాట్లను భవిష్యత్



తరాలకు అందజేయాల్సిన బాధ్యతను తీసుకోవాలన్నారు. విద్యార్థులు ఆరోగ్యంగా ఉండాలన్నారు. అందుకు మంచి ఆహారం, వ్యాయామం, నిద్ర, అవసరమని తెలిపారు. ఆరోగ్యంగా ఉండి, శ్రద్ధగా చదువుకునే విద్యార్థులు జీవితంలో ఏ అవకాశాన్నయినా అందిపుచ్చుకోగలరని, ఉన్నత శిఖరాలను చేరుకోగలరని వివరించారు. ప్రధానంగా నూతన సాంకేతికతను అందిపుచ్చుకుని వారి వారి రంగాల్లో చోటు చేసుకుంటున్న నూతన ఆవిష్కరణలపై పట్టు సాధించగలిగిన ప్రతి విద్యార్థి అద్భుతమైన విజయాలను సొంతం చేసుకుంటారని తెలిపారు. అనంతరం ప్రపంచ ఆహార దినోత్సవంలో భాగంగా విద్యార్థులకు ఫుడో గ్రఫీ, సార్ట్ ద కార్ట్, ఈటింగ్ రేస్, డిజైన్ డిజిటల్ పోస్టర్, సెంజోరీ, జామ్(జస్ట్ ఏ మినిట్) బ్లైండ్ ఫుడ్ ప్రో మాక్స్, క్విజ్, డిబేట్, ఈట్ ఇట్ ఆర్ స్టేవ్, ట్రెజర్ లాండ్ వంటి పోటీలను నిర్వహించారు. కార్యక్రమంలో ఆయా విభాగాల డీన్లు, అధిపతులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# బాణాసంచా రహిత దీపావళి జరుపుకోవాలి

**పొన్నూరు, అక్టోబరు 22,ప్రభాతవార్త:**
పర్యావరణ పరిరక్షణలో భాగంగా ప్రజలంతా బాణా సంచా నిర్మూలన, మట్టి దీపారాధనలతో కూడిన ఆరోగ్యవంతమైన ఆనందకరమైన పండుగగా జరుపుకోవాలని నారాయణ విద్యాసంస్థల డెల్టా



దీపావళి పర్యావరణ పరిరక్షణ ర్యాలీ నిర్వహిస్తున్న నారాయణ విద్యార్థులు

ఎజియం కె.వెంకటేశ్వరరావు కోరారు. పట్టణంలో శనివారం నారాయణ విద్యార్థుల ఆధ్వర్యంలో దీపావళి పర్యావరణ పరిరక్షణ ర్యాలీ నిర్వహించారు. పట్టణ ప్రజానీకానికి అవగాహన కల్పిస్తూ వినూత్న రీతిలో అవగాహన కల్పించారు. పర్యావరణానికి హాని కలిగించే బాణా సంచాను కాల్చవద్దని సూచించారు. చెడుపై మంచి సాధించిన విజయానికి గుర్తుగా జరుపుకునే ఈ పండుగను ఫాస్పరస్‌తో చేసిన బాణా సంచా నిషేధించాలని, గాలి, నీరు, వాయు, నేల కాలుష్యాన్ని అరికట్టే దీపాలంకరణతో కూడిన ప్రేమాయతమైన పండుగను జరుపుకోవాలని తెలిపారు. దీపావళి సాంప్రదాయాలను గూర్చి తెలుగు భాషోపాధ్యాయులు మండే సుబ్రహ్మణ్యం విద్యార్థులకు తెలియజేశారు. కార్యక్రమంలో పాఠశాల ఎఓ పి.కిషోర్‌కుమార్, యస్‌యస్‌టి పి.జీవన్‌బాబు, ఎడి ఇంతియాజ్, ఉపాధ్యాయులు, విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.

# నివాస గృహాలకు రాకపోకలకు ఇబ్బంది లేకుండా చూడాలి

**పొన్నూరు, అక్టోబరు 22,ప్రభాతవార్త:** కసుకర్రు గ్రామ పంచాయితీ ఏరియాలో కొత్తగా ఏర్పాటైన(జీబిసిరోడ్డు, నిడుబ్రోలు, వీవర్స్ కాలనీ దగ్గరలో) నివాస గృహాలకు సంబంధించిన పలువురు తమ ఇండ్లకు దారిలేకుండా చేస్తామని అక్కడి వారు బెదిరిస్తున్నారంటూ తహశీల్దార్ ఎస్.శ్రీకాంత్ కేదార్నాధ్‌కు శనివారం వినతిపత్రం అందజేశారు. సుమారు నాలుగు సంవత్సరాల క్రితం బ్యాంకు వద్ద నుండి రుణాన్ని తీసుకొని ఇంటి నిర్మాణం చేసుకొని జీవిస్తున్నామన్నారు. ప్రభుత్వానికి చెల్లించాల్సిన అన్ని రకాల పన్నులు చెల్లిస్తూ జీవనం సాగిస్తునా ్నమన్నారు. ఈ నెల 17వ తేదీ సాయంత్రం నాలుగురు వ్యక్తులు కసుకర్రు పంచాయితీ తరపున వచ్చామని, మీతో మాట్లాడాలని చెప్పి ఇండ్ల ముందున్న సర్కారు రెవెన్యూ డొంక గుండా మీరందరూ నడుస్తూ



రాకపోకలు సాగిస్తున్నారు. మా పంచాయితీ తరపున మీ ఇండ్ల ముందు ఫెన్సింగ్ వేస్తాము మీరు రాకపోకలు ఎలా సాగిస్తారో చూస్తామంటూ బెదిరించారని అర్జీలో పేరొ ్కన్నారు. మాకు చాలా భయంగా ఉందంటూ తహశీల్దార్‌కు విన్నవించారు.మాకు ఇండ్లు అమ్మినవారైన దేవరపాటి వెంకట సుబ్బారెడ్డి దేవరపాటి అపర్ణలను సంప్రదించామన్నారు. వారు సదరు సర్కారు డొంక నుంచి రాకపోకలు సాగించేందుకు కోర్టువారి ఉత్తర్వులున్నాయన్నారు. తమరు ఈ విషయాన్ని పూర్తిస్థాయిలో విచారణ చేసి సమస్యలను పరిష్కరించాలని, బెదిరించిన వారి నుంచి రక్షణ కల్పించాలని కోరారు. వినతిపత్రం అందజేసినవారిలో ఆర్.రత్నాంబ, షేక్ పర్వీన్, సిహెచ్ గోపి, ఎం.అరుణ, షేక్ మస్తాన్‌వలి, బి.ప్రసాద్ ఉన్నారు.

# స్కూల్ గేమ్స్‌ను విజయవంతం చేయండి

## -మండల విద్యాశాఖాధికారి రుద్రపాటి శోభాచంద్

**పొన్నూరు, అక్టోబరు 22,ప్రభాతవార్త:** పొన్నూరు మండల స్కూల్ గేమ్స్ ఆధ్వర్యంలో ఈ నెల 26.27 తేదీలలో నిడుబ్రోలు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలల క్రీడా ఎంపిక పోటీలు జరుగుతాయని మండల విద్యాశాఖాధికారి రుద్రపాటి శోభాచంద్ తెలిపారు. స్థానిక నిడుబ్రోలు జిల్లా పరిషత్ హైస్కూల్‌లో శనివారం జరిగిన ఉపాధ్యాయుల సమావేశంలో ఆయన మాట్లాడారు. ఈ పోటీలలో అథ్లెటిక్స్, ఖోఖో, కబడ్డీ, వాలీబాల్, బాల్ బాడ్మింటన్ తదితర పోటీలు నిర్వహించి ఎంపిక చేయడం జరుగుతుందన్నారు. ఉపాధ్యాయులు అందరూ ప్రత్యేక శ్రద్ధ పెట్టి స్కూల్ గేమ్స్‌ను విజయవంతం చేయాలని కోరారు. సమావేశంలో ఎస్తేరురాణి సరళ, శోభారాణి, పోతురాజు, వెంకటేశ్వర్లు, ఉమ, విజయదుర్గ, రూకేష్ పాల్గొన్నారు.

## సమస్యల పరిష్కారమే లక్ష్యం కావాలి

**పెదకూరపాడు, అక్టోబర్ 22 ప్రభాతవార్త :** పెదకూరపాడు మండలంలో అపరిష్కృతంగా ఉన్న సమస్యల పరిష్కారమే లక్ష్యంగా అధికారులు, సిబ్బంది పని చేయాలని పెదకూరపాడు ఎమ్మెల్యే



నంబూరు శంకరరావు అన్నారు. గుంటూరులోని ఎమ్మెల్యే కార్యాలయంలో పెదకూరపాడు మండల స్థాయి సమీక్షా సమావేశాన్ని శనివారం నిర్వహించారు. సమావేశంలో పాల్గొన్న ఎమ్మెల్యే శంకరరావు గ్రామాల వారీగా అపరిష్కృతంగా ఉన్న సమస్యల వివరాలను నాయకులను అడిగి తెలుసుకున్నారు. వెంటనే పరిష్కరించాలని సంబంధితశాఖ అధికారులను ఆదేశించారు. గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో ప్రజలు సూచించిన సమస్యలు, వాటికి మంజూరైన నిధులను ప్రాధాన్యతా క్రమంలో అంశాల వారీగా పూర్తి చేయడానికి ప్రతిపాదనలు పంపినట్లు తెలిపారు. సమీక్షా సమావేశంలో ప్రజా ప్రతినిధులు, మండలస్థాయి అధికారులు, పంచాయితీ కార్యదర్శులు, విఆర్‌ఓలు పాల్గొన్నారు.

## యువతి అదృశ్యంపై ఫిర్యాదు

**రాజుపాలెం, అక్టోబర్ 22 ప్రభాతవార్త :** కళాశాలకు వెళ్ళి వస్తానని ఇంట్లో చెప్పి బయల్దేరిన వెళ్ళిన రాట్లావత్ ధనుషా బాయి అనే యువతి అదృశ్యమైనట్లు ఆమె తండ్రి బాలాజీనాయక్ శనివారం పోలీసులకు ఫిర్యాదు చేశారు. కేసు నమోదు చేసుకున్న పోలీసులు దర్యాప్తు చేసి త్వరితగతిన పరిష్కరిస్తామని తెలిపారు.

## దీపావళిని ఆనందంగా జరుపుకోవాలి

**పెదకూరపాడు, అక్టోబర్ 22 ప్రభాతవార్త :** ప్రతి కుటుంబంలో ఆనందంగా దీపావళి పండుగ జరుపుకోవాలని దీప కాంతులతో ప్రతి ఇల్లు కళకళలాడాలని సెయింట్ ఆన్స్ ఇంగ్లీష్ మీడియం ప్రధానోపాధ్యాయురాలు కాసు వెళంగిణి జ్యోత అన్నారు. శనివారం దీపావళి విశిష్టత గురించి పాఠశాలలోని విద్యార్ధులచే నాటకాల రూపంలో వివరించారు. దీపావళి పండుగ కుల మతాలకతీతంగా జరుపుకుంటారని సెయింట్ ఆన్స్



ఇంగ్లీష్ మీడియం ప్రధానోపాధ్యాయురాలు కాసు వెళంగిణి జ్యోతి అన్నారు. శనివారం సెయింట్ ఆన్స్ పాఠశాలలో ముందస్తుగా దీపావళి వేడుకలను ఏర్పాటు చేశారు. అనంతరం దీపావళి విశిష్టతను గురించి చిన్నారులచే నాటకాలు చేయించి దీపావళి విశిష్టతను వివరించారు. వెళాంగిణి జ్యోతి మాట్లాడుతూ మా పాఠశాల ఎందరో విద్యార్థులకు విద్యాబుద్ధులు నేర్పేందుకు కృషి చేస్తుందని ఆమె అన్నారు.

## కార్మిక చట్టాలను నిర్వీర్యం చేస్తున్న ప్రధాని

**మాచర్ల, అక్టోబరు 22 ప్రభాతవార్తః** ఎన్నో ఉద్యమాల ఫలితంగా సాధించుకున్న కార్మిక చట్టాలను దేశ ప్రధాని నరేంద్రమోదీ కార్పోరేట్ శక్తులకు కొమ్ముకాస్తూ నిర్వీర్యం చేస్తున్నారని బిల్డింగ్ కన్‌స్ట్రక్షన్ వర్కర్స్ యూనియన్ రాష్ట్ర కౌన్సిల్ సభ్యుడు ఎస్‌డీ బాషా అన్నారు. నవంబరు 26వ



తేదీ నుంచి మూడు రోజులపాటు రాజమండ్రిలో జరగనున్న యూనియన్ 7వ జాతీయ మహాసభలకు సంబంధించిన కరపత్రాలను శనివారం మాచర్ల పట్టణంలోని సీపీఐ నేత కొమెర వీరాస్వామి భవనంలో విడుదల చేశారు. ఈ సందర్భంగా బాషా మాట్లాడుతూ మహాసభలకు వేలాధిగా హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు. దేశ వ్యాప్తంగా ఎన్నో పరిశ్రమలు నెలకొల్పి కార్మికులను ఆదుకోవాల్సిన ప్రభుత్వాలు ఆ దిశగా పనిచేయడం లేదని ఆరోపించారు. భవన నిర్మాణ కార్మికుల సంఘానికి కేంద్ర ప్రభుత్వం చట్టం చేసినప్పటికీ అమలుకు నోచుకోవడం లేదన్నారు. కార్మికులంతా ఐక్యంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో విష్ణు, అప్పారావు తదితరులు పాల్గొన్నారు.

## అర్హులందరికీ ప్రభుత్వ సంక్షేమ పథకాలు: పీఆర్కే

**కారంపూడి, అక్టోబరు 22 ప్రభాతవార్తః** ప్రభుత్వం అందించే సంక్షేమ పథకాలు అర్హులైన ప్రతి ఒక్కరికీ అందిస్తామని ప్రభుత్వ విప్, మాచర్ల ఎమ్మెల్యే పిన్నెల్లి రామకృష్ణారెడ్డి అన్నారు. శనివారం మండలంలోని ఒప్పిచర్లలో గడపగడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహించారు. ఎమ్మెల్యే పీఆర్కేకు పార్టీ కార్యకర్తలు ఘన స్వాగతం పలికారు. వీరబ్రహ్మేంద్రస్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేశారు. ఈ సందర్భంగా గడపగడపకు వెళ్లి ప్రజల సమస్యలను అడిగి తెలుసుకున్నారు. వైసీపీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక గ్రామాల అభివృద్ధి జరిగిందన్నారు. ఏ ప్రభుత్వం చేయని విధంగా వైసీపీ ప్రభుత్వం అభివృద్ధి చేసిందన్నారు. అభివృద్ధిని చూసి ఓర్వలేక ప్రతిపక్షాలు విమర్శలు చేస్తున్నాయని ఆరోపించారు. ఈ కార్యక్రమంలో ఎంపీపీ మేకల శారదా శ్రీనివాసరెడ్డి, జడ్పీటీసీ షేక్ షఫి, మండల కన్వీనర్ కొంగర సుబ్రహ్మణ్యం, యూత్ మండల అధ్యక్షుడు చిలుకూరి చంద్రశేఖరరెడ్డి, కొమ్ము చంద్రశేఖర్, బొమ్మిన అల్లయ్య, పాతూరి రామిరెడ్డి, మాజీ ఎంపీపీ పంగులూరి వెంకటనరసయ్య, చిరుమామిళ్ల బుచ్చయ్య చౌదరి, రామిదేని లక్ష్మీ ఆంజనేయులు, ఓగూరి రామయ్య, చిరుమామిళ్ల శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

## 25న అమ్మవారి దేవాలయం మూసివేత

**దుర్గి, అక్టోబర్ 22, ప్రభాతవార్త :** అడిగొప్పల శ్రీనిదానంపాటి శ్రీలక్ష్మీఅమ్మవారి దేవాలయాన్ని ఈనెల 25న మంగళవారం మూసివేస్తున్నట్లు ఆలయ ఈవో శ్రీగిరిరాజు నరసింహబాబు తెలిపారు. ఆరోజు సూర్యగ్రహణం కారణంగా దేవాలయాన్ని మూసివేస్తున్నట్లు తెలిపారు. 26వ తేదీ ఆలయశుద్ధి, పుణ్యవచన, గ్రహణశాంతి, అభిషేకాలు నిర్వహించిన అనంతరం ఉదయం 7 గంటల నుంచి అమ్మవారి దర్శన వేళలు యదావిధిగా జరుగుతాయని తెలిపారు.

## గురుకుల విద్యాలయ సంస్థ కన్నతల్లి వంటిది

### - డైరెక్టర్ సెన్సస్ ఆపరేషన్ పి.బాలకిరణ్

**విజయపురిసౌత్, అక్టోబర్ 22 ప్రభాతవార్త :** గురుకుల విద్యాలయ సంస్థ కన్నతల్లి వంటిదని డైరెక్టర్ సెన్సస్ ఆపరేషన్ పి.బాలకిరణ్ అన్నారు. ఏపిఆర్‌జెసి నాగార్జునసాగర్ కళాశాలలో శనివారం విద్యార్థులకు నిర్వహించిన ప్రేరణాత్మక కార్యక్రమంలో ఆయన ముఖ్యఅతిథిగా పాల్గొని మాట్లాడారు. ఈ కళాశాల తన జీవితాన్ని, భవిష్యత్తును ఎంతో మలుపు తిప్పిందన్నారు. విద్యార్థులు సివిల్స్‌పై దృష్టి సారించి శ్రమిస్తే ఉత్తమ ఫలితాలు సాధించవచ్చన్నారు. విద్యార్థులకు శ్రమైక జీవన సౌందర్యం ఉండాలన్నారు. పూర్వ అధ్యాపకులను, నాటి విద్యాబోధనను ఆయన గుర్తు చేసుకున్నారు. విద్యార్థులకు మార్గదర్శకాలు సున్నితంగా ఉండాలన్నారు. ఈ కార్యక్రమంలో ప్రిన్సిపాల్ చందు ఆంజనేయులు, వేణుగోపాల్, శరత్, లింగేశ్వరరావు, సుబ్బారెడ్డి, చంద్రశేఖర్, పుల్లయ్య, గోపయ్య, మనోహర్, నాగేంద్ర, శ్రీనునాయక్, శ్యామ్, యల్లారెడ్డి, నాగార్జున, మురళి, చెన్న వెంకటేష్, అన్వర్ పాల్గొన్నారు. ఈ సందర్భంగా కళాశాలకు కావాల్సిన పలు వసతుల గురించి ప్రిన్సిపాల్ చందు ఆంజనేయులు బాలకిరణ్ దృష్టికి తీసుకువచ్చారు.

# పల్నాడు జిల్లా వార్త



పెదకూరపాడు, గురజాల , మాచర్ల , చిలకలూరిపేట , నరసరావుపేట, వినుకొండ, సత్తెనపల్లి,

## సాధారణ తనిఖీలు చేసిన డిఐజీ త్రివిక్రమ్‌వర్మ

**నరసరావుపేట, అక్టోబర్ 22 ప్రభాతవార్త :** పల్నాడు జిల్లాలో డిఐజీ, డాక్టర్ సిఎం త్రివిక్రమ్‌వర్మ ఆకస్మిక తనిఖీలను శనివారం నిర్వహించారు. నరసరావుపేట గ్రామీణ పోలీస్‌స్టేషన్‌తో పాటు వినుకొండ పట్టణ పోలీస్‌స్టేషన్‌ను ఆయన పరిశీలించారు. ఆయనతో పాటు ఎస్పీ వై.రవిశంకర్‌రెడ్డి,



**కార్యక్రమంలో డిఐజీ త్రివిక్రమ్‌వర్మ, ఎస్పీ వై.రవిశంకర్‌రెడ్డి, అదనపు ఎస్పీ బిందుమాధవ్ తదితరులు**

అదనపు ఎస్పీ బింధుమాధవ్, డిఎస్పీ విజయభాస్కరరావు, సి.ఐ.లు భక్తవత్సలరెడ్డి, అశోక్‌కుమార్‌లు ఉన్నారు. తొలుత డిఐజీకి పోలీస్ గౌరవ వందనం సమర్పించారు. తనిఖీలలో పోలీస్‌స్టేషన్‌ను, పరిసరాల నిర్వహణను, రికార్డుల నిర్వహణను ఆయన క్షుణ్ణంగా పరిశీలించారు. తీవ్ర, అతితీవ్రత నేరాల సమాచారాన్ని, వివిధ పెండింగ్ కేసుల పురోగతి గురించి అడిగి తెలుసుకున్నారు. పెండింగ్ కేసులకు గల కారణాలను అడిగారు. అనంతరం ఆయన మాట్లాడుతూ సాధారణ తనిఖీలలో భాగంగా గుంటూరు రేంజ్ పరిధిలో చీరాల, ఒంగోలు, నెల్లూరు, ఆత్మకూరు, బాలాజీనగర్, మంగళగిరి, వినుకొండ, నరసరావుపేట పోలీస్‌స్టేషన్‌లలో తనిఖీ చేశామన్నారు. పల్నాడు జిల్లాలో రోడ్డు ప్రమాదాల నివారణపై నివారణ చిహ్నాలు, హెచ్చరిక బోర్డులు, స్పీడ్ బ్రేకర్లు, హైవే పెట్రోలింగ్ నిర్వహించాలని ఆదేశాలు ఇచ్చామన్నారు. రౌడీషీటర్లపై ప్రత్యేక నిఘా ఉంచాలన్నారు. నాటుసారా తయారీ, విక్రయాలపై కఠినచర్యలు తీసుకోవాలన్నారు. వార్డు, గ్రామాలలో మహిళా పోలీసులు మహిళలకు, చిన్నారులకు అండగా నిలవాలన్నారు. కార్యక్రమంలో డిఐజీ త్రివిక్రమ్‌వర్మను అధికారులు ఘనంగా సత్కరించారు.

## జర్మనీ దేశ ప్రతినిధులతో ఎన్‌ఈసి ఒప్పందం

**నరసరావుపేట, అక్టోబర్ 22 ప్రభాతవార్త :** ఎన్‌ఇసి కళాశాల వైస్ ఛైర్మన్ మిట్టపల్లి చక్రవర్తి జర్మనీ విశ్వ విద్యాలయాలతో ఒప్పందం చేసుకున్నారు. ఉన్నత విద్యామండలి ఛైర్మన్ హేమచంద్రారెడ్డి ఆధ్వర్యంలో అకడమిక్ అలయన్స్ మిషన్ సభ్యునిగా జర్మనీ దేశంలో ఈ నెల 18 నుండి 22 వరకు చక్రవర్తి పర్యటించారు. తమ కళాశాలలో వివిధ పరిశోధన అంశాలపై ఒప్పందం కుదుర్చుకున్నట్లు ఆయన తెలియజేశారు. జర్మనీ యూనివర్శిటీతో ఈ ఒప్పందం ద్వారా విద్యార్థులకు 20 క్రెడిట్ నానో మాస్టర్స్ ద్వారా బదలాయిస్తారన్నారు. విద్యార్థులకు రానున్న రోజుల్లో సైబర్ సెక్యూరిటీ, ఐఒటి, రోబోటిక్స్, డేటా ఫైల్స్, అకానమస్ వెహికల్స్ అనే అంశాలపై ఆవిష్కరణ, పరిశోధనా పత్రాలను ఆవిష్కరించేందుకు దోహదపడతాయని కళాశాల వైస్ ఛైర్మన్ మిట్టపల్లి చక్రవర్తి వివరించారు. కార్యక్రమంలో కళాశాల సెక్రటరీ మిట్టపల్లి రమేష్, ప్రిన్సిపాల్ డాక్టర్ ఎం.శ్రీనివాసకుమార్ తదితరులు పాల్గొన్నారు.

## విద్యార్థులను అభినందించిన కలెక్టర్

**నకరికల్లు, అక్టోబర్ 22 ప్రభాతవార్త :** పల్నాడు జిల్లా కలెక్టర్ ఎల్.శివశంకర్ శనివారం 23వ జాతీయస్థాయి రోప్ స్కిప్పింగ్ పోటీలలో ప్రతిభ చూపిన విద్యార్థులను అభినందించారు. కండ్లగుంట



హైస్కూల్ విద్యార్థిని డి.ఆయిషాను అభినందించి జాతీయస్థాయి పోటీలతో పాటు అంతర్జాతీయ స్థాయిలోనూ ఆయిషా రాణించాలని కోరారు. క్రీడలకు ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సహకాన్ని సద్వినియోగం చేసుకోవాలని కలెక్టర్ శివశంకర్ సూచించారు. అదే విధంగా ఆయా పోటీలలో విజేతలుగా నిలిచిన విద్యార్థులను ఆయన అభినందించారు. ఈ కార్యక్రమంలో డిఈఓ వెంకటప్పయ్య, కోచ్ కె.శ్రీహరి, హెచ్‌ఎం కోటేశ్వరరావు పాల్గొన్నారు.

## 26న లింగంగుంట్ల ప్రభుత్వ వైద్యశాల ప్రారంభం

**నరసరావుపేట, అక్టోబర్ 22 ప్రభాతవార్త :**

లింగంగుంట్ల వైఎస్సార్ ప్రభుత్వ వైద్యశాల ఈ నెల 26న ప్రారంభిస్తున్నట్లు డిసిహెచ్‌ఎస్ బి.వి.రంగారావు అన్నారు. ఈ కార్యక్రమానికి ఆరోగ్యశాఖామంత్రి విడుదల రజనీ, ఎమ్మెల్యే గోపిరెడ్డి హాజరౌతారని తెలిపారు. వైద్యశాలకు అవసరమైన ఫర్నీచర్‌ను మెడికల్ డిస్ట్రిబ్యూటర్స్, అసోసియేషన్ నాయకులు కె.పి.రంగారావు, ఎం.వి.వేణుమాధవ్, బద్రీనారాయణ, పి.ఎస్.ఆర్.మూర్తి, కోటేశ్వరరావు, ప్రవీణ్, శరత్, ఆదినారాయణ తదితరులు అందించారని తెలిపారు. సుమారు రూ.6 లక్షల విలువ చేసే ఫర్నీచర్‌ను వారు అందజేయడం సంతోషమన్నారు. ఎమ్మెల్యే సూచనల మేరకు ఆర్థిక సహాయం అందించినట్లు అసోసియేషన్ నాయకులు కె.పి.రంగారావు, వేణుమాధవ్‌లు తెలియజేశారు. భవిష్యత్తులోనూ వైద్యశాలకు అవసరమైన సహాయ సహకారాలను అందజేస్తామని వారు వివరించారు. ఈ కార్యక్రమంలో అసోసియేషన్ నాయకులను అభివృద్ధి కమిటీ ఇన్‌ఛార్జి డాక్టర్ ఓరుగంటి శేషిరెడ్డి, కమిటీ సభ్యులు కామిరెడ్డి శ్రీనివాసరెడ్డి అభినందించారు.

## నడికట్టు రామిరెడ్డి సేవలు ఆదర్శనీయం

**నరసరావుపేట, అక్టోబర్ 22 ప్రభాతవార్త :** గోల్కొండ్ హోటల్స్ అధినేత నడికట్టు రామిరెడ్డి సమాజ సేవలు అందరికీ ఆదర్శనీయమని ఎమ్మెల్యే గోపిరెడ్డి అన్నారు. ఆయన 82వ జన్మదిన వేడుకలను స్థానిక జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో ఘనంగా నిర్వహించారు. దీంతో పాటు జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల 14వ వార్షికోత్సవాన్ని ఈ సందర్భంగా నిర్వహించారు. చిరుమామిళ్ళ గ్రామంలో జన్మించి అంచెలంచెలుగా ఉన్నత స్థాయికి ఆయన ఎదిగారన్నారు. భవిష్యత్తులోనూ పుట్టిన గ్రామంతో పాటు ఉమ్మడి గుంటూరు జిల్లాలో జరిగే వివిధ కార్యక్రమాల్లో ఆయన తనవంతు చేయూతను అందించాలని ఎమ్మెల్యే ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో ఎమ్మెల్సీ కె.ఎస్.లక్ష్మణరావు, ఇంజనీర్స్ అసోసియేషన్ ఉమ్మడి జిల్లాల అధ్యక్షులు కొమ్మసాని కమలాకరరెడ్డి, పిపి బాలహనుమంతారెడ్డి, కంజుల రామకోటిరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



## అర్హులైన వారందరికీ సంక్షేమ పథకాలు అందిస్తున్నాం

**వినుకొండ, అక్టోబర్22, ప్రభాతవార్త:** కులాలకు, మతాలకు, పార్టీలకు అతీతంగా అర్హులైన ప్రతి ఒక్కరికీ సంక్షేమ పథకాలు అందిస్తున్న ఏకైక పార్టీ వైకాపా అని ఎమ్మెల్యే బొల్లా బ్రహ్మనాయుడు



అన్నారు. మండలంలోని పిట్టంబండ, చెట్టుపల్లి గ్రామాల్లో గడప-గడపకు మన ప్రభుత్వం కార్యక్రమంలో భాగంగా శనివారం పర్యటించారు. గ్రామంలోని ప్రతి ఇంటింటికి వెళ్లి స్వయంగా ప్రభుత్వం అమలు చేస్తున్న సంక్షేమ పథకాలు వచ్చాయా లేదా అని ఆరా తీశారు. వైకాపా పాలనపై అభిప్రాయాలు అడిగి తెలుసుకున్నారు. సమస్యలు తెలుసుకునేందుకే గడప-గడపకు మన ప్రభుత్వం కార్యక్రమం నిర్వహిస్తున్నామని ఏమైనా ఉంటే తనకు నేరుగా తెలియపర్చాలని కోరారు. నియోజకవర్గ అభివృద్ధి లక్ష్యంగా ముందుకు సాగుతున్నామని ఆశీర్వదించమని మనవి చేశారు. కార్యక్రమంలో ఎంపిపి రామిరెడ్డి, జెడ్పిటిసి రాజా, మండల పార్టీ కన్వీనర్ చెన్నయ్య, సీనియర్ నాయకులు రామతులసిరెడ్డి, మాజీ సర్పంచ్ వెంకట్రావు, మండల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## అకాల వర్షాల వల్ల నష్టపోయిన రైతాంగాన్ని ప్రభుత్వం ఆదుకోవాలి

**వినుకొండ, అక్టోబర్22, ప్రభాతవార్త:** అకాల వర్షాల వల్ల పల్నాడు జిల్లాలో పంట నష్టపోయిన రైతులకు నష్టపరిహారం చెల్లించి ప్రభుత్వం ఆదుకోవాలని ఆంధ్రప్రదేశ్ రైతు సంఘం పల్నాడు జిల్లా ప్రధాన కార్యదర్శి ఉలవలపూడి రాము డిమాండ్ చేశారు. శనివారం స్థానిక శివయ్యభవన్‌లో ఏర్పాటు సమావేశంలో ఆయన మాట్లాడుతూ పల్నాడు జిల్లాలోని



అనేక ప్రాంతాల్లో మిర్చి, పత్తి పంటలు వేసిన రైతులు అకాల వర్షాల వల్ల తీవ్రంగా దెబ్బతిన్నారన్నారు. నష్టపోయిన రైతులకు మిర్చి ఎకరాకు రూ. 50వేలు, కౌలు రైతులకు రూ. 70వేలు, పత్తి రైతులకు రూ. 30వేలు, కౌలు రైతులకు రూ. 50వేలు చొప్పున ప్రభుత్వం తక్షణ సాయం అందించాలన్నారు. వీటితోపాటు రైతులు ఎదుర్కొంటున్న నకిలీ విత్తనాల సమస్యను అరికట్టాలని లేదంటే రైతులతో కలిసి ఐక్య ఉద్యమాలు చేస్తామని హెచ్చరించారు. సమావేశంలో రైతు సంఘం నాయకులు వెనిగళ్ళ బాలాజి, పి. వెంకటేశ్వర్లు, నాసర్ అహ్మద్ కాజమ్మ, యోహాను, కోటేశ్వరరావు, పి. వెంకటేశ్వర్లు, మల్లికార్జునరావు తదితరులు పాల్గొన్నారు.

## గీతాంజలి స్కూల్‌లో ఆరంజ్ డే వేడుకలు

**వినుకొండ, అక్టోబర్22, ప్రభాతవార్త:** స్థానిక గీతాంజలి స్కూల్‌లో ఆరంజ్ డే వేడుకలు శనివారం ఘనంగా జరిగాయి. స్కూల్ ప్రిన్సిపల్ టి. కృష్ణవేణి ముఖ్య అతిథిగా హాజరై విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ జీవితంలో సంతోషాలు, బాధలు ఏ విధంగా ఉంటాయో వివిధ రంగులు కూడా మనలో భాగమేనని చిన్నారులకు అర్థమయ్యేందుకు ఇటువంటి కార్యక్రమాలు చేపట్టినట్లు చెప్పారు. అనంతరం విద్యార్థులు



ఆరంజ్ కలర్ డ్రెస్‌లతో పలు సాంస్కృతిక కార్యక్రమాలు ప్రదర్శించి అలరించారు. కార్యక్రమంలో విద్యార్థులు వారి తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు తదితరులు పాల్గొన్నారు.

## ఆయుర్వేదంతో సంపూర్ణ ఆరోగ్యం

**నూజెండ్ల, అక్టోబర్22, ప్రభాతవార్త:** ప్రతి ఇంటికి ఆయుర్వేద వైద్య విధానాన్ని తీసుకెళ్లాలనే ఉద్దేశ్యంతో ప్రభుత్వం కృషి చేస్తుందని ప్రభుత్వ ఆయుర్వేద వైద్యులు శ్రీనివాస్ తెలిపారు. ఆయుర్వేద ప్రాముఖ్యత వైద్య విధానం గూర్చి మండలంలోని ములకలూరు గ్రామంలో ఉచిత వైద్య శిబిరం, అవగాహన కార్యక్రమం శనివారం నిర్వహించారు. కార్యక్రమంలో భాగంగా ఆయుర్వేద డాక్టర్ శ్రీనివాస్ ఔషద మొక్కల ప్రాధాన్యత, పరిశరాల పరిశుభ్రత వివరిస్తూ పలు ఆరోగ్య సూత్రాలను తెలియజేశారు. గ్రామస్తులకు వైద్య పరీక్షలు నిర్వహించి ఆయుర్వేద మందులు పంపిణీ చేశారు. కార్యక్రమంలో యోగా టీచర్లు విజయలక్ష్మి, వెంకటాచారి, సర్పంచ్ కోటేశ్వరమ్మబాబు, గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

## ఇంటింటి వైద్యం ప్రారంభం

**పెదకూరపాడు, అక్టోబర్ 22 ప్రభాతవార్త :** మండలంలోని 75 తాళ్ళూరు పిహెచ్‌సి పరిధిలో శనివారం నుంచి ఫ్యామిలీ ఫిజీషియన్ కాన్సెప్ట్ ను ప్రారంభించినట్లు వైద్యాధికారి డాక్టర్ వెలుగొండారెడ్డి తెలిపారు. గారపాడు హెల్త్ వెల్‌నెస్ సెంటర్‌లో కార్యక్రమం నిర్వహించినట్లు చెప్పారు. మండల పరిధిలోని ప్రతి గ్రామంలో నెలకు రెండు పర్యాయాలు వైద్యులు పర్యటించి అవసరమైన వారికి పరీక్షలు నిర్వహించి మందులను అందజేస్తారని తెలిపారు. ఈ కార్యక్రమంలో జెడ్పీటీసీ స్వర్ణకుమారి శివాజీ, డాక్టర్ కె.లిఖిత, డిఇఓ రాజు, ఏఎన్‌ఎంలు, ఆశా కార్యకర్తలు పాల్గొన్నారు.

## సూర్యగ్రహణం సందర్భంగా అమరావతి ఆలయం మూసివేత

**పెదకూరపాడు, అక్టోబర్ 22 ప్రభాతవార్త :** ఈ నెల 25న సూర్యగ్రహణం ఏర్పడుతున్న సందర్భంగా అమరావతిలోని శ్రీబాలచాముండిక సమేత శ్రీ అమరేశ్వరస్వామి దేవస్థానంను మూసి వేస్తున్నట్లు కార్య నిర్వహణాధికారి తెలియజేశారు. ఉదయం 11 గంటల నుండి శ్రీవారి ప్రధాన ఆలయం,, ఇతర ఉపాలయములు మూసి వేస్తున్నట్లు తెలిపారు. గ్రహణ కాలం అనంతరం బుధవారం ఉదయం దేవతామూర్తులకు, ఆలయ శుద్ధి, స్నపన కార్యక్రమములు నిర్వహించిన అనంతరం ఉదయం 6 గంటల నుండి భక్తులకు దర్శనం కల్పించబడునని తెలియజేశారు.

## జేబీ మోడల్ పాఠశాలను పరిశీలించిన రాష్ట్ర బిసి వెల్ఫేర్ చీఫ్ కమిషనర్లు

**పెదకూరపాడు, అక్టోబర్ 22 ప్రభాతవార్త :** ఎంపిపిఎస్ జెబి 75 తాళ్ళూరు మోడల్ పాఠశాలను ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర బిసి వెల్ఫేర్ చీఫ్ సెక్రటరీ జి.జయలక్ష్మి, బిసి వెల్ఫేర్ కమిషనర్ అర్జునరావులు శనివారం సందర్శించారు. పాఠశాలలోని డ్రింకింగ్ వాటర్, టాయిలెట్స్, ప్లే ఏరియా, కిచెన్ షెడ్,



తరగతి గదులు, మాథ్స్ పార్కు, ఫ్లోరింగ్, గార్డెన్ పరిశీలించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ పాఠశాలను చాలా సుందరంగా తీర్చిదిద్దారని పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు, ఉపాధ్యాయులు, పేరెంట్స్ కమిటీ వారికి ధన్యవాదాలు తెలిపారు. పాఠశాలను, పరిసర ప్రాంతాలు, మెయింటెనెన్స్ బాగుందన్నారు. పాఠశాలలో క్లినింగ్, గార్డెన్ చాలా బాగున్నాయని, ఇదే విధంగా కొనసాగించాలని తెలిపారు. ఈ కార్యక్రమంలో బిసి వెల్ఫేర్ అధికారులు, సమగ్ర శిక్ష ఏఈ శ్రీనివాసరెడ్డి, క్లస్టర్ రిసోర్స్ పర్సన్ వి.శివ, గ్రామ పెద్దలు పాల్గొన్నారు.

## సిబిఐటి విద్యార్థుల ర్యాలీ

**నరసరావుపేట, అక్టోబర్ 22 ప్రభాతవార్త :** సిబిఐటి విద్యార్థులు శనివారం పట్టణంలోని ప్రధాన వీధుల్లో ర్యాలీ నిర్వహించారు. ఈ సందర్భంగా ర్యాలీని సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ పి.యోగిరెడ్డి ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో పర్యావరణానికి సంబంధించి ప్రతి ఒక్కరూ అవగాహన కలిగి ఉండాలన్నారు. ముఖ్యంగా దీపావళి పర్వదినం సందర్భంగా టపాసుల విషయంలో తగిన జాగ్రత్తలు తీసుకోవాలన్నారు. టపాసులను కాల్చి పర్యావరణానికి హాని చేయవద్దన్నారు. అదే విధంగా టపాసులను కాల్చడం ద్వారా కలిగే ధ్వని కాలుష్యంతో ఎంతో మందికి ఇబ్బంది కలుగుతుందన్నారు. తమ విద్యార్థులు గో గ్రీన్ థిస్ దీవాలిచే నోటు కాకర్స్ అనే నినాదంతో ర్యాలీ నిర్వహిస్తున్నట్లు తెలియజేశారు. తమ పాఠశాల నుండి ఆర్డీవో కార్యాలయం వరకు విద్యార్థులు ర్యాలీ నిర్వహించారని సెక్రటరీ అండ్ కరస్పాండెంట్ యోగిరెడ్డి తెలియజేశారు. కార్యక్రమంలో ప్రిన్సిపాల్ కామేశ్వరి, విద్యార్థులు, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## తిరుమల ఇంజనీరింగ్ కళాశాలలో క్లీన్ ఇండియా

**నరసరావుపేట, అక్టోబర్ 22 ప్రభాతవార్త :** తిరుమల ఇంజనీరింగ్ కళాశాల ఆధ్వర్యంలో క్లీన్ ఇండియా ప్రచార కార్యక్రమాన్ని నిర్వహించారు. శనివారం 30 మంది విద్యార్థులతో ఈ కార్యక్రమాన్ని ప్రత్యేకంగా నిర్వహించారు. తిరుమల కళాశాలతో పాటు పరిసర గ్రామాలను శుభ్రం చేసేందుకు 50 కేజీల ప్లాస్టిక్ మెటీరియల్‌ను సమీకరించినట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ వై.వి.నారాయణ తెలియజేశారు. ఈ కార్యక్రమాన్ని కమిషనర్ డి.రవీంద్ర శనివారం ప్రారంభించారు. వేస్ట్ ప్లాస్టిక్ మెటీరియల్‌ను వృధాగా పారవేయకుండా దానిని సమీకరించి ఇతర ప్రయోజనాలకు వినియోగించాలన్నారు. జగ్గయ్యపేటలోని రీసైక్లింగ్ ప్రాసెస్ ప్లాంట్‌కు అందజేస్తామని తెలిపారు. దీని ద్వారా ముడి ఇంధనాలను తయారు చేయవచ్చని ప్రిన్సిపాల్ వై.వి.నారాయణ తెలియజేశారు. ఈ కార్యక్రమంలో అధ్యాపకులు డి.హనుమంతరావు, క్రాంతికుమార్ తదితరులు పాల్గొన్నారు.


## ఏపిఎస్ ఆర్టీసీ ట్రైనింగ్ స్కూల్‌లో శిక్షణ

**నరసరావుపేట, అక్టోబర్ 22 ప్రభాతవార్త :** ఏపిఎస్ ఆర్టీసీ నరసరావుపేట డిపోలో హెవీ మోటార్ వెహికల్ డ్రైవింగ్ స్కూల్‌లో శిక్షణ ఇస్తున్నట్లు డిపో మేనేజర్ బి.వీరాస్వామి తెలిపారు. శిక్షణ స్కూల్‌లో 11వ బ్యాచ్‌ని ప్రారంభిస్తున్నామన్నారు. ఈ బ్యాచ్‌కు సంబంధించి అడ్మిషన్లు జరుగుతున్నాయన్నారు. లైట్ లైసెన్స్ కలిగిన హెవీ లైసెన్స్ పొందగోరే డ్రైవర్లు ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలన్నారు. ఒక్కొక్క బ్యాచ్‌కి 16 మంది మాత్రమే ఉంటారని తెలిపారు. శిక్షణ పూర్తి చేసుకున్న వారికి సర్టిఫికెట్లను అందజేస్తామన్నారు. పల్నాడు జిల్లాలోని యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని డిఎం బత్తుల వీరాస్వామి కోరారు.

## అక్రమ అరెస్ట్‌ను ఖండించిన చంద్రబాబు

**నరసరావుపేట, అక్టోబర్ 22 ప్రభాతవార్త :**

ప్రశ్నిస్తే అక్రమ కేసులు పెడతారా అని మాజీ సిఎం చంద్రబాబునాయుడు అన్నారు. శనివారం నియోజకవర్గ టిడిపి ఇన్‌చార్జి డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు ఆధ్వర్యంలో చంద్రబాబును ఎంఐఎం




నాయకులు కరిముల్లా, మౌలాలిలు కలిసి తమ నాయకునిపై అక్రమ కేసు పెట్టారని తెలియజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తమ సమస్యను చంద్రబాబు దృష్టికి తీసుకెళ్ళామన్నారు. పట్టణంలోని ఆర్టీసీ బస్టాండ్ వద్ద లీజు పేరుతో ఆర్టీసీకి సంబంధించినటువంటి కార్యక్రమాలను ప్రశ్నించినందుకు అక్రమ కేసు పెట్టడం జరిగిందని తెలియజేశారు. అదే విధంగా ఈ కేసును అరవింద్‌బాబు దృష్టికి తీసుకెళ్ళగా ఆయన అండగా నిలిచారని తెలిపారు. ఓవైసి పిలుపు మేరకు 2019 ఎన్నికల్లో వైఎస్సార్ కాంగ్రెస్‌పార్టీకి తాము మద్దతు తెలపడం జరిగిందని తెలియజేశారు. మైనార్టీలకు అన్యాయం జరుగుతుందని వారు వివరించారు. చంద్రబాబునాయుడు మాట్లాడుతూ ఎంఐఎం నాయకులకు న్యాయం జరిగే వరకు తాము అండగా నిలుస్తామని హామీ ఇచ్చారు. ఈ కార్యక్రమంలో గోదా రమేష్, జాన్‌పాల్, బాలాజీ, బాబు తదితరులు పాల్గొన్నారు.

## నాడు - నేడు పాఠశాల పనులను పరిశీలించిన ఎమ్మెల్యే

**నరసరావుపేట, అక్టోబర్ 22 ప్రభాతవార్త :** పట్టణంలోని వివిధ పాఠశాలల్లో జరుగుతున్న నాడు - నేడు పాఠశాల పనులను శనివారం ఎమ్మెల్యే గోపిరెడ్డి పరిశీలించారు. మున్సిపల్ బాలుర, బాలికల ఉన్నత పాఠశాల్లో జరుగుతున్న నాడు - నేడు పనులను కమిషనర్ డి.రవీంద్ర, ఎం.ఇ.శ్రీనివాసరావు,



డి.ఇ.శ్రీనివాసరావు, ఎంఇఓ కె.జ్యోతికిరణ్, ప్రధానోపాధ్యాయులతో కలిసి ఆయన పనులను పరిశీలించారు. ప్రధానంగా పాఠశాల భవనాలకు సంబంధించి స్థల ఎంపికపై బాలుర, బాలికల పాఠశాలల నుండి ఉపాధ్యాయుల అభిప్రాయాలను అడిగి తెలుసుకున్నారు. సాధ్యమైనంత త్వరగా నాడు - నేడు పనులను పూర్తి చేయాలన్నారు. ప్రభుత్వం విద్యకు సంబంధించి ఎంతైనా వ్యయం చేసేందుకు సిద్ధంగా ఉందన్నారు. ప్రైవేట్ పాఠశాలలకు ధీటుగా ప్రభుత్వ పాఠశాలల్లో మౌలిక వసతులతో పాటు వారికి అవసరమైన పుస్తకాలు, భోజనం, చదువుకుంటున్నందుకు తల్లిదండ్రులకు అమ్మఒడి నగదు అందజేస్తుందని, ప్రభుత్వ పథకాలను వినియోగించుకోవాలని ఎమ్మెల్యే గోపిరెడ్డి కోరారు.

## పక్షవాతం రోగులకు ఉచిత మెడికల్ క్యాంప్

**నరసరావుపేట, అక్టోబర్ 22 ప్రభాతవార్త :**

మహాత్మాగాంధీ సూపర్‌స్పెషాలిటీ హాస్పటల్ నందు అక్టోబర్ 29 వరల్డ్ స్ట్రోక్ డే సందర్భంగా పక్షవాతం రోగులకు ఉచిత మెడికల్ క్యాంప్ నిర్వహిస్తున్నట్లు మెదడు, నరముల వైద్య నిపుణులు డాక్టర్ ప్రదీప్‌కుమార్‌రెడ్డి తెలిపారు. శనివారం వైద్యశాలలో ఏర్పాటు చేసిన సమావేశంలో ఆయన వివరాలు తెలియజేశారు. వరల్డ్ స్ట్రోక్ డే సందర్భంగా నిర్వహించే ఉచిత మెడికల్ క్యాంప్‌ను వినియోగించుకోవాలన్నారు. అక్టోబర్ 24 నుండి 30 వరకు ఉచిత సేవలు అందించడం జరుగుతుందన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం కోరారు. సకాలంలో పక్షవాతాన్ని గుర్తించడం ద్వారా మెరుగైన ఫలితాలను సాధించవచ్చన్నారు. పక్షవాతం నయం చేసే రోగమేనని తెలిపారు. అత్యాధునిక పరికరాలతో వైద్యసేవలు అందించడం జరుగుతుందన్నారు. ఇందుకు సంబంధించి పూర్తి వివరాల కొరకు వైద్యశాలలో సంప్రదించాలని డాక్టర్ ప్రదీప్‌కుమార్‌రెడ్డి కోరారు.

## హత్య కేసులో నిందితులను శిక్షించాలి

### : డాక్టర్ అరవింద్‌బాబు

**నరసరావుపేట, అక్టోబర్ 22 ప్రభాతవార్త :**

హత్య కేసులో నిందితులను శిక్షించాలని టిడిపి నియోజకవర్గ ఇన్‌ఛార్జి డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు అన్నారు. శనివారం ఆయన కార్యాలయంలో మాట్లాడుతూ వై.ఎస్.వివేకానందరెడ్డి హత్య కేసును వేరే రాష్ట్రానికి బదిలీ చేయాలని సుప్రీం కోర్టు నిర్ణయించిందన్నారు. అయితే ఇందుకు సంబంధించి రాష్ట్రంలో పదవుల్లో ఉన్నవారు రాజీనామా చేయాలన్నారు. ముఖ్యమంత్రితో పాటు మిగిలినవారు సమాధానం చెప్పాలన్నారు. కనీసం సొంత కుటుంబంలోని వారు చేస్తున్న పోరాటానికి ఎందుకు మద్దతు తెలపడం లేదని ప్రశ్నించారు. మహిళలకు ఏ విధంగా న్యాయం జరుగుతుందన్నారు. ఇప్పటికైనా ఈ కేసు విచారణలో స్పష్టంగా ప్రభుత్వ వైఖరిని వెల్లడించాలని డాక్టర్ చదలవాడ అరవింద్‌బాబు డిమాండ్ చేశారు.

## జూనియర్ సివిల్ జడ్జి కోర్టు ఆవరణలో హిజ్రాలకు న్యాయవిజ్ఞాన సదస్సు

**చిలకలూరిపేట, అక్టోబరు22,ప్రభాతవార్త:** జూనియర్ సివిల్ జడ్జికోర్టు ఆవరణలో శనివారం హిజ్రాలకు న్యాయవిజ్ఞాన సదస్సును నిర్వహించారు. ఈ సదస్సులో ముఖ్య అతిథిగా మండల న్యాయసేవాధికార సంఘ ఛైర్మన్ వి సత్యలక్ష్మి ప్రసన్న పాల్గొన్నారు. న్యాయమూర్తి మాట్లాడుతూ



సమాజంలో హిజ్రాలు ఏలా ఉండాలి, ఏలా ఉండకూడదు అని తెలియచేశారు. అనంతరం వారి సమస్యలను అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా హిజ్రాలు తమ సమస్యలను న్యాయమూర్తికి తెలియచేస్తూ ముఖ్యంగా సమాజంలో మమ్మల్ని చిన్నచూపుతో చూస్తున్నారని, మమ్మల్ని బెదిరించి డబ్బులు తీసుకుంటున్నారని వివరించారు. అలాగే మీ ద్వారా మాకు ఆధార్ కార్డ్, రేషన్ కార్డ్, నివేశన స్థలాలు ఇప్పించవలసినదిగా న్యాయమూర్తిని వేడుకున్నారు. అదేవిధంగా సమాజంలో ఉద్యోగాలు చేసే అవకాశం కల్పించాలని, మంచి విద్యను అందించే విధంగా ప్రభుత్వాలు ప్రోత్సహించే విధంగా సహకారం అందించాలని వారు కోరారు. ఈ కార్యక్రమంలో బార్ అసోసియేషన్ అధ్యక్షుడు జివిహెచ్‌యస్ ప్రసాద్, న్యాయవాదులు భానుప్రసాద్, రత్నరాజు, వీరయ్య, శ్రీనివాసరావు, రవీంద్ర, రాజేష్, శివనాయక్, పూర్ణజైకర్, పట్టణ, రూరల్ పోలీస్ సిబ్బంది, పారాలీగల్ వాలంటీర్లు చెన్నకేశవ రాంబాబు, కోర్టు సిబ్బంది, క్యాంపు టార్గెట్ ఇంటర్‌వెన్షన్ (పియం) రోహిణి, అవుట్ రీచ్ వర్కర్‌లు పాల్గొన్నారు.

## వర్షాలకు నష్టపోయిన రైతులను ఆదుకోవాలి

### -తహశీల్దార్‌కు తెదేపా రైతు విభాగం నేతల వినతి

**నాదెండ్ల,అక్టోబరు22,ప్రభాతవార్త:** మండలంలో వర్షాలకు నష్టపోయిన రైతులను ఆదుకోవాలని టిడిపి రైతువిభాగం జిల్లా అధ్యక్షుడు మద్దూరి వీరారెడ్డి అన్నారు. శనివారం మండలంలోని రైతులు, టిడిపి నాయకులు నష్టపోయిన రైతుల వివరాలతో తహసిల్దార్ ఎవి రమణను కలిసి వారిని ఆదుకోవాలని కోరారు. గత 20రోజులుగా కురుస్తున్న భారీవర్షాలకు వరిపైర్లలో నీరు నిలిచిపోయి ఇప్పుడు అవి ఎండిపోయే దశకు వచ్చాయని అన్నారు. ఇప్పటికే రైతులు ఎకరాకి రూ20వేలు పెట్టుబడి పెట్టడం జరిగిందన్నారు. వరిపైరుకు పంట తెగులుసోకి ఎండిపోతున్నాయన్నారు.



గత సంవత్సరం కూడా పంటలు దెబ్బతిని రైతులు ఇప్పటికి కోలుకోలేదని అన్నారు. అధిక వర్షాలకు నష్టపోయిన పంటకు ప్రభుత్వం వెంటనే సహాయం అందించవలసినదిగా వారు కోరారు. అదేవిధంగా ప్రత్తి, మిర్చి పంటలుకూడా పూర్తిగా దెబ్బతిన్నాయని ఆ పంటలు వేసిన రైతులకు కూడా ప్రభుత్వం నష్టపరిహారం చెల్లించాలని కోరుతూ తహసిల్దార్‌కు వినతిపత్రం అందచేశారు. ఈ కార్యక్రమంలో నాదెండ్ల మండల టిడిపి అధ్యక్షుడు బండారుపల్లి సత్యనారాయణ, రాష్ట్ర తెలుగురైతు కార్యదర్శి గుర్రం నాగపూర్ణచంద్రరావు, జిల్లా తెలుగురైతు కార్యదర్శి మాలెంపాటి వెంకటరమణ, గ్రామ రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## "సమాచార హక్కు చట్టం' బ్రోచర్‌ను ఆవిష్కరించిన మాజీమంత్రి 'వెల్లంపల్లి'

**చిలకలూరిపేట, అక్టోబరు22,ప్రభాతవార్త:** వినియోగదారుల హక్కుల పరిరక్షణ ఫోరం ఆధ్వర్యంలో ముద్రించిన సమాచార హక్కు చట్టం సమాచారం తెలిపే బ్రోచర్‌ను శనివారం విజయవాడలో దేవాదాయ శాఖ మాజీమంత్రి వెలంపల్లి శ్రీనివాస్, నగర మేయర్ ఆర్ భాగ్యలక్ష్మిలు ఆవిష్కరించారు. ఈ సందర్భంగా మాజీమంత్రి మాట్లాడుతూ సమాచార హక్కు చట్టం పోస్టర్ ప్రజలకు ఎంతో ఉపయోగకరంగా



ఉంటుందని తెలిపారు. ప్రతి ప్రభుత్వ శాఖలు ప్రజలకు స్వచ్ఛందంగా తెలియచేయ వలసిన సమాచారం గురించి ఈ బ్రోచర్ ఉపయోగపడుతుందని ఆయన తెలిపారు. ఈ కార్యక్రమంలో పల్నాడు జిల్లా వినియోయగదారుల ఆర్గనైజింగ్ సెక్రటరి మురికిపూడి ప్రసాద్, ఆవోపా రాష్ట్ర ఉపాద్యక్షుడు పొట్టి శ్రీరాములు, ఆర్యవైశ్య సంఘం అధ్యక్షుడు కొప్పురావూరి నాగేశ్వరరావు, దామిశెట్టి నాగేంద్రరావు, కోట వెంకటేశ్వర్లు తదితరులు పాల్గొన్నారు.

## గొట్టిపాడు పంచాయతీ ఇన్‌చార్జి సర్పంచ్‌గా పద్మావతి బాధ్యతలు స్వీకారం

**చిలకలూరిపేట, అక్టోబరు22,ప్రభాతవార్త:** మండలంలోని గొట్టిపాడు పంచాయితి ఇన్‌చార్జి సర్పంచిగా తెలుగుదేశం పార్టీ బలపరిచిన ధూళిపాళ్ల పద్మావతి శనివారం బాధ్యతలు స్వీకరించారు. చిలకలూరిపేట యంపిడిఓ [illegible] ఆధ్వర్యంలో పంచాయితి అధికారులు ఇన్‌చార్జి సర్పంచ్



ఎన్నిక కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం ఇన్‌చార్జి సర్పంచిగా ఎన్నికైన ఈవూరివారిపాలెం గ్రామానికి చెందిన వార్డు సభ్యురాలు ధూళిపాళ్ల పద్మావతిని పంచాయితికి చెందిన టిడిపి నాయకులు చిలుకూరి రాజ, దండా శ్రీనివాసరావు, జరుగుల వేణుబాబు, నాగబైరు ఆంజనేయులు, కేతినేని శ్రీహరి తదితరులు కార్యక్రమంలో పాల్గొని అభినందించారు.

## ఉచిత కంటి వైద్య శిబిరం

**చిలకలూరిపేట, అక్టోబరు22,ప్రభాతవార్త:** పట్టణంలోని మదర్‌థెరిస్సా కాలనీలో కౌన్సిలర్ జంగా సుజాత ఆధ్వర్యంలో ఎల్వి ప్రసాద్ కంటి ఆసుపత్రి వారి సౌజన్య ంతో శనివారం ఉచిత కంటి వైద్యశిబిరాన్ని నిర్వహించారు. ఈ శిబిరంలో షుమారు 50మందికి ఆసుపత్రి సిబ్బంది





కంటి పరీక్షలు నిర్వహించారు. వారికి ఉచితంగా మందులు కంటి అద్దాలను అందచేశారు. మరికొంతమందికి శస్త్ర చికిత్సలు అవసరంకాగా వారికి త్వరలో ఉచితంగా కంటి ఆపరేషన్లు చేయించనున్నట్లు కౌన్సిలర్ సుజాత ఈ సందర్భంగా తెలిపారు. ఈ శిబిరంలో పాల్గొన్న ఆసుపత్రి సిబ్బంది వై వెంకట్, జి శ్రీనివాస్, జి మణికంఠ, యం నాగరాజు కంటి పరీక్షలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో టిడిపి నాయకులు జంగా వినాయకరావు, టిడిపి నాయకులు ఆరికట్ల భూలక్ష్మి, రమావత్ సాలిబాయి, దాసరి మాధవి, యస్‌కె నాగూర్‌మీరావలి, బి మదు, ఎ రంగారావు, ఎస్ వెంకి, జంగా శివ, కుప్పాల వెంకట్రావు తదితరులు పాల్గొన్నారు.

## దీపావళి పాత మందుగుండు సామగ్రి విక్రయిస్తున్న వారిపై చర్యలు తీసుకోవాలి

### కలెక్టర్‌ను 'నవతరం' అధ్యక్షుడు వినతి

**చిలకలూరిపేట, అక్టోబరు22,ప్రభాతవార్త:** చిలకలూరిపేటలో వినియోగదారులకు పాత దీపావళి మందులు విక్రయిస్తున్న వ్యాపారులపై చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ లోతేటి శివశంకర్‌ను శనివారం కలెక్టర్ కార్యాలయంలో నవతరం పార్టీ అధ్యక్షుడు రావు సుబ్రహ్మణ్యం కలసి కోరారు. ఈ సందర్భంగా వినతిపత్రం అంద చేశారు. ఆ వినతిపత్రంలో పట్టణానికి చెందిన ధనలక్ష్మి క్రాకర్స్ వారు అధికారులకు డబ్బులు, దీపావళి గిఫ్టప్యాక్‌లు ఇస్తున్నారని, తమని ఎవరూ ఏమి



చేయలేరని నేరుగా చెప్తున్నారని కలెక్టర్‌కు పిర్యాదుచేశారు. అదేవిధంగా దిగుమతి, ఎగుమతి బిల్లులు, తమకు అవసరం లేదని ఆషాపు యజమాని చెపుతున్నాడని కలెక్టర్‌కు వివరించారు. ప్రభుత్వ ఉద్యోగులతో లాలూచి ఉన్న వ్యాపారాలు యధేచ్ఛగా, అక్రమంగా నిల్వఉన్న దీపావళి మందులను విక్రయాలు చేస్తుంటే నిజాయితీగాఅమ్ముకునే చిరు వ్యాపారులకు నష్టాలు వస్తున్నాయని సుబ్రహ్మణ్యం తెలిపారు. షుమారు 100కోట్ల వ్యాపారం చిలకలూరిపేటనుంచి జరుగుతుందని వినతిపత్రంలో పేర్కొన్నారు. అదేవిదంగా చిలకలూరిపేటలో సుబ్రహ్మణ్యేశ్వర క్రాకర్స్, అన్నపూర్ణ ఫైర్‌వర్క్స్, లక్ష్మీవాసవి క్రాకర్స్, పర్ణిక క్రాకర్స్, అంజని క్రాకర్స్, శ్రీ ప్రసన్నాంజనేయ క్రాకర్స్, సూర్యనారాయణ క్రాకర్స్, హోల్‌సేల్ వ్యాపారం నిర్వహిస్తున్నాయని, వీటిలో కొన్ని షాపులవారు నిజాయితిగా వ్యాపారం నిర్వహిస్తున్నారని ఆయన పేర్కొన్నారు. ఈ షాపులపై తనిఖీచేసి నిజాయితీగా వ్యాపారం చేసే వారికి అన్ని అనుమతులు మంజూరు చేయాలని, అనుమతులు లేనివారిపై తగు చర్యలు తీసుకోవాలని కోరారు. దీనిపై జిల్లా ఫైర్ అధికారికి తగుచర్యలు తీసుకోవాలని కలెక్టర్ ఆదేశించినట్లు సుబ్రహ్మణ్యం తెలిపారు.

## ఖాళీ స్థలాల్లో నీటిని వెంటనే డ్రైనేజికి పంపింగ్ చేయండి

**చిలకలూరిపేట, అక్టోబరు22,ప్రభాతవార్త:** పట్టణంలో పలుచోట్ల వర్షాల కారణంగా ఖాళీ స్థలాలలో నిలిచిపోయిన వర్షను నీటిని, అదేవిధంగా పలుచోట్ల పెద్దపెద్ద గుంటలలో నిలిచిపోయిన నీటిని మోటార్ల ద్వారా డ్రైనేజిలోకి పంపింగ్ చేయాలని మున్సిపల్ ఛైర్మన్ సంబందిత అదికారులను ఆదేశించారు. శనివారం మున్సిపల్



కౌన్సిల్ హల్‌లో జరిగిన ప్రత్యేక సమావేశంలో శానిటేషన్ సెక్రటరీలు, పారిశుధ్య అధికారులు, సిబ్బందితో ఛైర్మన్ ఈ విషయాన్ని తెలియచేశారు. దోమలవల్ల ప్రజలు ఇబ్బంది పడకుండా బ్లీచింగ్‌వేసి దోమల నివారణ మందును కూడా వేయించాలని వారిని ఆదేశించారు. ఈ కార్యక్రమంలో మున్సిపల్ కమీషనర్ సిహెచ్ గోవిందరావు, మున్సిపల్ డిఈ తోట వెంకటరమణ, పారిశుధ్య అధికారులు షేక్ ఇస్మాయిల్, ఎ శ్రీనివాసరావు తదితరులు పాల్గొన్నారు.

## రహమత్, విశ్వబ్రాహ్మణ నగర్‌లో పారిశుద్ధ్యలోపం

### - పట్టించుకోని అధికారులు

**చిలకలూరిపేట, అక్టోబరు22,ప్రభాతవార్త:** పట్టణంలోని 14వ వార్డు పరిధిలోని రహమత్‌నగర్, విశ్వబ్రాహ్మణ నగర్ 2వ వీధినందు పేరుకుపోయిన కాలువలు, వీధులలో చెత్త చెదారం పెరిగిపోయినా సంబందిత అధికారులు, ప్రజాప్రతినిధులు పట్టించుకోవటంలేదని ఆ వార్డుకు చెందిన టిడిపి నాయకులు షేక్ ఇబ్రహీం, షేక్ కరిముల్లా, షేక్ భారీసైదా, షేక్ సాయిబాజి, షేక్ షబ్బీర్, షేక్ మౌలాలి, యం చంద్రశేఖర్, షేక్ భాష, ఇసుక సుభానిలు శనివారం ఆరోపించారు. కాలువలలో పూడిక తీయటంలేదని, మురుగునీరు రోడ్లపై ప్రవహిస్తుందని, ఈ కారణంగా దోమలు పెరిగిపోయి ఆ ప్రాంతప్రజలు అనేక ఇబ్బందులకు గురిఅవుతున్నారని వారు పేర్కొన్నారు. మురుగు కాలువలలో పూడిక తీస్తున్నట్లు ఫోటోలు తీసి సోషల్‌మీడియాలో పెట్టటం తప్పితే క్షేత్ర స్థాయిలో పనులు జరగటంలేదని వారు ఆరోపించారు. ఇప్పటికైనా అధికారులు స్పందించి తమ వార్డు పరిధిలో పారిశుధ్య పరిస్థితిని చక్కదిద్దాలని వారు కోరారు.

## మోడరన్ స్టెల్లార్ పాఠశాలలో ముందస్తు దీపావళి వేడుకలు

**చిలకలూరిపేటటౌన్, అక్టోబరు22,ప్రభాతవార్త:** పట్టణంలోని మోడరన్ స్టెల్లార్ పాఠశాలలో శనివారం దీపావళి ముందస్తు వేడుకలను నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థినిలు లక్ష్మీదేవని



అలంకరించి ప్రత్యేకపూజలు నిర్వహించారు. ప్రమిదలలో వందల దీపాలను వెలిగించి, కాకరపువ్వత్తులు కాల్చి సందడిచేశారు. అనంతరం విద్యార్థులందరూ కలసి సహపంక్తిభోజనలు చేశారు. మనుషులలో అజ్ఞానపు చీకట్లను తోలగించుకొని సన్మార్గంవైపు నడపాలని దీపపు వెలుగు తెలియచేస్తుందని మోడరన్ విద్యాసంస్థలు ఛైర్మన్ చేబ్రోలు మహేష్ తెలిపారు. దీపావళిరోజు విద్యార్థులందరూ ఒక దీపం తప్పనిసరిగా వెలిగించాలని ఆ దీపపు వెలుగు మానవత్వంలో సన్మార్గంవైపు దారిచూపే వెలుగుకావాలని ఆయన ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో డైరక్టర్ చేబ్రోలు మస్తాన్‌రావు, ప్రిన్సిపల్ దేవులపల్లి ఫణికుమార్, ఉపాధ్యాయుని, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

## పండరీపురం రోటరీక్లబ్ ఆధ్వర్యంలో పోలియోపై అవగాహన

**చిలకలూరిపేటటౌన్, అక్టోబరు22,ప్రభాతవార్త:** పండరీపురం రోటరిక్లబ్ ఆధ్వర్యంలో పట్టణంలోని సాదినేని చౌదరయ్య పబ్లిక్ స్కూల్‌నందు శనివారం ప్రపంచి పోలియో దినోత్సవాన్ని పురస్కరించుకొని పాఠశాలలోని విద్యార్థిని, విద్యార్థులకు పోలియోపై అవగాహన కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ కార్యక్రమంలో ముఖ్య అతిధిగా ప్రముఖ పిల్లల వైద్యనిపుణులు ఎవి సురేష్‌కుమార్ పాల్గొని విద్యార్థులకు అవగాహన కల్పించారు. ఈ కార్యక్రమంలో కోశాధికారి ఎ దాసునాయన, డైరక్టర్లు కెయస్‌ఆర్‌ఎపి రాజు, అలంగార్‌మోహన్, బి చెంచుపున్నయ్య, మహబూబ్ భాష తదితరులు పాల్గొన్నారు.

## ఘనంగా చిప్స్ కళాశాల స్నాతకోత్సవం

**గుంటూరు విద్య, అక్టోబర్ 22, ప్రభాతవార్త :** నగరంలోని నాగార్జున ఎడ్యుకేషన్ సొసైటీ చేబ్రోలు హనుమయ్య ఇనిస్టిట్యూట్ ఆఫ్ ఫార్మాస్యూటికల్ సైన్స్‌స్‌లో కళాశాల స్నాతకోత్సవం ఘనంగా నిర్వహించినట్లు ప్రిన్సిపాల్ డాక్టర్ సూర్యదేవర విద్యాధర తెలిపారు. ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం ఉపకులపతి ప్రొఫెసర్ పి.రాజశేఖర్ ముఖ్యఅతిధిగా, స్థానిక ఎన్నారై వైద్యకళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్.లక్ష్మీ, విశిష్ట అతిథిగా విచ్చేసిన స్నాతకోత్సవ కార్యక్రమంలో కళాశాల అధ్యక్షులు రాయపాటి శ్రీనివాస్, కోశాధికారి రాయపాటి గోపాలకష్ణ, ఆర్‌విఆర్ కాలేజ్ ఆఫ్ ఎడ్యుకేషన్ కార్యదర్శి గద్దె మంగయ్య, కళాశాల కార్యవర్గ సభ్యులు డాక్టర్ పరుచూరి గోపిచంద్, ఆర్‌విఆర్ జెసి ఇంజనీరింగ్ కళాశాల ప్రిన్సిపాల్ కొమ్మినేని రవీంద్ర పాల్గొన్నారు. అధ్యక్షులు రాయపాటి శ్రీనివాస్ అధ్యక్షోపన్యాసంతో ప్రారంభమైన స్నాతకోత్సవ కార్యక్రమంలో ముఖ్యఅతిధి ప్రొఫెసర్ రాజశేఖర్ మాట్లాడుతూ సమాజంలో మనుజులకు కలిగే మానసిక, శారీరక రుగ్మతల చికిత్సలో ప్రాణదాతలైన వైద్యులకు ఎంతటి ప్రాధాన్యత ఉందో అంతే ప్రాధాన్యత ఫార్మాసిస్ట్‌లకు ఉందన్నారు. విశిష్ట అతిథిగా ఎన్నారై వైద్య కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ ఎన్.లక్ష్మీ 2021-2022విద్యా సంవత్సరంలో బి.ఫార్మసీ, ఫార్మా డి పూర్తిచేసిన విద్యార్థులకు అతిధులు చేతులమీదుగా డిగ్రీ పట్టాలను అందజేశారు. కళాశాల అధ్యక్షులు డాక్టర్ రాయపాటి శ్రీనివాస్, కార్యదర్శి డాక్టర్ సిఎస్ శ్రీనివాస్, కళాశాల కోశాధికారి రాయపాటి గోపాలకష్ణ విద్యార్థులకు శుభాకాంక్షలు తెలిపారు.

# మరో ఆయిల్‌పామ్ ఫ్యాక్టరీ నిర్మించాలి

**జంగారెడ్డిగూడెం-ప్రభాతవార్త:** ఆయిల్‌పామ్ విస్తీర్ణం పెరగడంతో ఈ ప్రాంతంలో మరో ఆయిల్‌పామ్ ఫ్యాక్టరీని ప్రభుత్వమే నిర్మించాలని ఆయిల్‌పామ్ రైతు సంఘ విస్తృత సమావేశం కోరింది. శనివారం టి.నర్సాపురంలో నవభారత్ ఫ్యాక్టరీ జోన్ ఆయిల్‌పామ్ రైతుల విస్తృత స్థాయి సమావేశం రైతు సంఘం అధ్యక్షుడు ఆచంట సూర్యనారాయణ అధ్యక్షతన జరిగింది. ఈసందర్భంగా పలువురు రైతు సంఘ నాయకులు మాట్లాడుతూ నవభారత్ ఫ్యాక్టరీ వారు ఆయిల్‌పామ్ ధరపై రూ.10వేలు తగ్గించి కొనుగోలు చేస్తున్నారన్నారు. అక్టోబరు నెలలో పది రోజులు కాటాలు నిలిపివేయడం దారుణమన్నారు. తెలంగాణాలో ఆయిల్‌పామ్ కొనుగోలు సమయంలోనే ధర నిర్ణయిస్తున్నారని, అదే విధానాన్ని ఇక్కడ అమలు చేయాలని డిమాండ్ చేశారు. అలాగే, పే స్లిప్‌లను నవభారత్ ఫ్యాక్టరీ ఇవ్వడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. ఆయిల్ పామ్ తోటలు వేసే రైతులకు మొక్కలను సైతం సరఫరా చేయడం లేదన్నారు. ప్రస్తుతమున్న రైతు సంఘం ఫ్యాక్టరీకి లోబడి పనిచేస్తుందన్నారు. రైతు సమస్యలను పట్టించుకోవడం లేదని విమర్శించారు. విద్యుత్ షాక్ కారణంగా ఏ కూలీ అయినా మృతి చెందితే వారి కుటుంబాలను రైతు సంఘం పరామర్శించకపోవడం దారుణ మన్నారు. రైతాంగ సమస్యలు పరిష్కారం కాకపోతే ఫ్యాక్టరీ వద్ద ఆందోళన చేస్తామని హెచ్చరించారు. ఈ సమావేశంలో ఆయిల్ ఫెడ్ డైరెక్టర్ తుమ్మూరి శ్రీనివాస రెడ్డి, కరాటం రెడ్డిబాబు, జయవరపు శ్రీరామ్మూర్తి, శీలం వెంకటేశ్వరరావు, ఛాత్రాతి యుగంధర్,

పిన్నమనేని మురళీ, పి.జగదీశ్వరరావు, వామిశెట్టి హరిబాబు, దేవరపల్లి ముత్తయ్య, గద్దమణుగు సత్యనారాయణ, అల్లూరి రామకృష్ణ, ఎలికే తాతారావు, కె.శ్రీనివాస్ తదితరులు మాట్లాడారు.




# నరక ద్వారాలుగా మారిన రాష్ట్ర రహదారులు

## టిడిపి జాతీయ కోశాధికారి, మాజీ ఎమ్మెల్యే శ్రీరాం రాజగోపాల్


ఆంధ్రా-తెలంగాణా సరిహద్దులోని ఎన్‌టిఆర్ జిల్లా వత్సవాయి-బోనకల్లు రహదారి కల్వర్టుపై పడిన భారీ గుంటను పరిశీలిస్తున్న టిడిపి జాతీయ కోశాధికారి, మాజీ ఎంఎల్‌ఏ శ్రీరాం రాజగోపాల్, గుంటలోకి దిగి ప్రభుత్వ నిర్లక్ష్యాన్ని చూపుతున్న టిడిపి నాయకులు కిషోర్

**జగ్గయ్యపేట, అక్టోబర్ 22, ప్రభాతవార్త :** ఆంధ్ర ప్రదేశ్ రాష్ట్రంలో ప్రభుత్వ నిర్లక్ష్యం కారణంగా రహదార్లు నరక ద్వారాలుగా మారాయని, పాలకులకు ప్రజల ప్రయాణాలు, భద్రతలపై ఏమాత్రం బాధ్యత లేకుండా పోయిందని టిడిపి జాతీయ కోశాధికారి, మాజీ ఎంఎల్ఏ శ్రీరాం రాజగోపాల్ (తాతయ్య) మండిపడ్డారు. ఆంధ్రా-తెలంగాణా సరిహద్దులోని ఎన్‌టిఆర్ జిల్లా జగ్గయ్యపేట అసెంబ్లీ పరిధిలోని వత్సవాయి-బోనకల్లు రహదారి కల్వర్టుపై పడిన భారీ గుంటను శనివారం తెలుగుదేశం పార్టీ స్థానిక నాయకులతో కలిసి పరిశీలించారు. ఈసందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో రోడ్లు అధ్వాన్నస్థితిలో ఉంటే ప్రభుత్వం పట్టించుకోవటంలేదని విమర్శించారు. రెండు రాష్ట్రాలకు సంబంధించిన వత్సవాయి రహదారిలో నెలకున్న సమస్యను యుద్ధప్రాతిపదికన పరిష్కరించాల్సి వుండగా ప్రమాదాలు జరిగే అవకాశాలున్నాయని పోలీసులు ఈరహదారిని మూసివేయటం, వారాలు గడుస్తున్నా ప్రభుత్వం నుండి ఏవిధమైన స్పందన లేకపోవటం దారుణమన్నారు. రవాణా రంగంలోని వారు, ప్రజల ప్రయాణాలకు బ్రేక్‌వేసి కల్వర్టు పునరుద్ధరణ పనులు మొదలు పెట్టకుండా నిర్లక్ష్యం చేస్తుండటం వలన ప్రయాణీకులు కూడా వ్యయప్రయాసలకు గురవుతున్నారన్నారు. సత్వరమే కల్వర్టు పునరుద్ధరించి వాహనాల రాకపోకలకు ఎలాంటి అసౌకర్యం వాటిల్లకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని డిమాండ్‌చేశారు. అనంతరం పెనుగంచిప్రోలు మండల గ్రామాల్లో చేపట్టిన బాదుడే బాదుడు కార్యక్రమంలో పాల్గొన్నారు. కాగా రాజగోపాల్ పర్యటనలో టిడిపి పరిశీలకులు దొంతు చిన్నా, వత్సవాయి మండల టిడిపి అధ్యక్షులు వడ్లమూడి రాంబాబు, జగ్గయ్యపేట మండలపార్టీ అధ్యక్షులు కట్టా వెంకటనరసింహారావు, రాష్ట్ర నాయకులు ముల్లంగి రామకృష్ణారెడ్డి, గట్టిడి దుర్గాప్రసాదు, కానూరి కిషోర్, స్థానిక నాయకులు గింజుపల్లి రమేష్, పెద్ది రామారావు, ఉప్పుగండ్ల రాధాకృష్ణ, కసుకుర్తి శ్రీనివాసరావు, ఉప్పుగండ్ల వెంకటేశ్వర్లు, నకిరికంటి వెంకట్, పేరం సైదేశ్వరరావు, చావా నాగేశ్వరరావు, బొల్లా వెంకటేశ్వరరావు, పెంటేల శ్రీనివాసరావు, మన్నేపల్లి నరసింహారావు, గడ్డిపర్తి రాంబాబు, మేడి సుందర్రావు తదితరులు పాల్గొన్నారు.

## పోలీసుల అదుపులో ఎంఎల్‌సి పిఏ

**హిందూపురం, అక్టోబర్ 22 ప్రభాతవార్త :** హిందూపురం ఎస్సార్సీ నియోజకవర్గం మాజీ సమన్వయకర్త చౌళూరు రామకృష్ణారెడ్డి హత్యకేసులో ఆరోపణలు ఎదుర్కొంటున్న ఎంఎల్‌సి వ్యక్తిగత పిఏ గోపికృష్ణను శుక్రవారం అర్ధరాత్రి ధర్మవరం పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. చౌళూరు రామకృష్ణారెడ్డి హత్యకేసును సంబంధించి పోలీసు ఉన్నతాధికారులు సీరియస్‌గా పరిగణిస్తూ విచారణ నిర్వహిస్తున్నారు. ఈ క్రమంలోనే గోపికృష్ణను పోలీసులు అదుపులోకి తీసుకుని విచారణ నిర్వహిస్తున్నట్లు తెలిసింది. ఈ విషయంపై విచారణ అధికారి రెండవ పట్టణ సిఐ వెంకటేశ్వర్లును వివరణ కోరగా గోపికృష్ణను అదుపులోకి తీసుకోలేదని సమాధానం ఇచ్చారు.

# క్షతగాత్రుని ఆదుకున్న సింగపూర్ తెలుగు సమాజం


క్షతగాత్రుని వైద్యం నిమిత్తం వితరణ అందిస్తున్న సింగపూర్ తెలుగు సమాజం సభ్యులు

**జగ్గయ్యపేట, అక్టోబర్ 22, ప్రభాతవార్త :** ఖండాంతరాల్లోవున్నా భారతీయ ఔన్నత్యం, తెలుగువారి ఔదార్యం అఖండమని నిరూపిస్తూ తమ ధాతృత్వంతో సాటి భారతీయ యువకుడిని ఆదుకునేందుకు సింగపూర్ తెలుగు సమాజం ఆపన్నహస్తం అందించింది. మానవత్వాన్ని పాదుకొల్పుతూ యువకుడి ప్రాణాలు కాపాడేందుకు ముందుకు వచ్చింది. సేకరించిన సమాచారం ప్రకారం సింగపూర్‌లో జీవిస్తున్న తెలుగు కార్మికుడు లక్ష్మణరావు కుమారుడు మోటార్‌సైకిల్ అదుపుతప్పి కిందపడిన ప్రమాదంలో తలకు తీవ్రగాయం కాగా తండ్రి తన వద్ద ఉన్న డబ్బుచాలక అప్పులుచేసినా చాలని పరిస్థితిలో తల్లడిల్లుతుండగా అక్కడే ఉద్యోగ, ఉపాధుల్లోవున్న తెలుగువారు స్పందించారు. యువకుడికి మెరుగైన వైద్యం అందింపజేసేందుకు, కార్మికుని కుటుంబానికి అండగా ఉన్నామంటూ తక్కువ వ్యవధిలోనే రూ.2 లక్షలు సమకూర్చారు. తన కుమారుడికోసం సాటి తెలుగు వారు స్వచ్ఛందంగా స్పందించి సాయం అందించటంపట్ల యువకుని తండ్రి సజల నయనాలతో వారికి కృతజ్ఞతలు తెలిపారు. సింగపూర్‌లోని ఒక బ్యాంక్‌లో ఉద్యోగ బాధ్యతలు నిర్వర్తిస్తున్న జగ్గయ్యపేట మండలం షేర్‌మహ్మద్‌పేట గ్రామానికి చెందిన ఐటి ఉద్యోగి జూనెబోయిన అర్జునరావు తన ఆత్మీయులతో ఈసేవానిరతి కార్యక్రమాన్ని పంచుకున్నారు.

## ఐదు జిల్లాల్లో 170 ఫిర్యాదులు పరిష్కారం

### - కన్స్యూమర్ గ్రీవెన్సెస్ రిడ్రసల్ ఫోరం చైర్మన్ డాక్టర్ బి.సత్యనారాయణ

**జంగారెడ్డిగూడెం-ప్రభాతవార్త:** తూర్పుప్రాంత విద్యుత్ పంపిణీ సంస్థ పరిధిలోని శ్రీకాకుళం, విజయనగరం, విశాఖపట్నం, తూర్పు, పశ్చిమగోదావరి జిల్లాల్లో 270 విద్యుత్ సమస్యలు రాగా, వాటిల్లో 170 ఫిర్యాదులను పరిష్కరించామని కన్స్యూమర్ గ్రీవెన్సెస్ రిడ్రసల్ ఫోరం చైర్మన్ డాక్టర్ బి.సత్యనారాయణ తెలిపారు. ఏలూరు జిల్లా జంగారెడ్డిగూడెం ఏపీ ట్రాన్స్‌కో డివిజన్ కార్యాలయంలో శనివారం ఆయన విలేఖర్ల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డాక్టర్ బి.సత్యనారాయణ మాట్లాడుతూ ప్రతీ జిల్లా పరిధిలోని డివిజన్‌లకు, ఒక్కొక్క జిల్లాను ఒక్కొక్క నెలలో పరిష్కార వేదికను ఏర్పాటు చేసి పరిష్కరిస్తామన్నారు. విద్యుత్ ప్రమాదాల్లో చనిపోయిన వారి కుటుంబ సభ్యులు రెండేళ్ళ లోపు పరిహారం కోసం దరఖాస్తు చేసుకోవాలన్నారు. అనంతరం జంగారెడ్డిగూడెం డివిజన్ కార్యాలయంలో వచ్చిన సమస్యలను పరిష్కరించారు. ఈ సమావేశంలో రిడ్రసల్ ఫోరం సభ్యులు డాక్టర్ ఆర్.సురేంద్రకుమార్, ఎస్.హరిబాబు, ఈఈ.అంబేడ్కర్ పాల్గొన్నారు.



## బిసి సంఘం జాతీయ యువజన కార్యనిర్వాహక అధ్యక్షుడిగా కొండా రాజీవ్‌గాంధీ నియామకం

**విశాఖపట్నం, అక్టోబర్ 22, ప్రభాతవార్త:** బీసీ సంఘం జాతీయ అధ్యక్షులు, రాజ్యసభ సభ్యులు ఆర్.కృష్ణయ్య ఆదేశాల మేరకు ఉత్తరాంధ్ర ప్రాంతానికి చెందిన యువనేత కొండా రాజీవ్‌గాంధీని బీసీ సంఘం జాతీయ యువజన కార్యనిర్వాహక అధ్యక్షులుగా నియమించారని ఆ సంఘం రాష్ట్ర అధ్యక్షులు మారేష్ ఒక ప్రకటనలో తెలిపారు. కొండా రాజీవ్‌గాంధీ ప్రస్తుతం వైఎస్సార్‌సీపీ రాష్ట్ర అధికార ప్రతినిధిగా, వైఎస్సార్‌సీపీ విశాఖ నగర యువజన అధ్యక్షులుగా కొనసాగుతున్నారు. రాజకీయ పరంగానే కాకుండా బీసీల అభ్యున్నతికి కొండా రాజీవ్‌గాంధీ అనేక కార్యక్రమాలు చేపట్టారు. తనకు ఈ అవకాశం కల్పించిన ఆర్.కృష్ణయ్యకి కొండా రాజీవ్‌గాంధీ ధన్యవాదాలు తెలియజేశారు.

# గృహ నిర్మాణంలో దేశానికి ఏపి రోల్ మోడల్

## ట్విట్టర్ వేదికగా విజయసాయిరెడ్డి వెల్లడి

**విశాఖపట్నం, అక్టోబర్ 22, ప్రభాతవార్త:** గృహ నిర్మాణంలో అత్యుత్తమ ప్రతిభ కనబరుస్తూ ఏపీ రాష్ట్రం ఇతర రాష్ట్రాలకు ఆదర్శంగా నిలిచిందని వైఎస్సార్‌సీపీ జాతీయ ప్రధాన కార్యదర్శి, రాజ్యసభ సభ్యులు వి.విజయసాయిరెడ్డి పేర్కొన్నారు. శనివారం ఆయన ట్వీట్టర్ వేదికగా పలు అంశాలను వెల్లడించారు.



గృహ నిర్మాణంలో ఏపీ ప్రభుత్వ పనితీరును గుర్తించిన కేంద్ర ప్రభుత్వం ఏపీ గృహ నిర్మాణ శాఖకు కేంద్ర గృహ నిర్మాణ శాఖ మంత్రి హర్దీప్ సింగ్ చేతులమీదుగా అవార్డు అందించారని పేర్కొన్నారు. ఈ సందర్భంగా పేదలందరికీ సొంత ఇళ్ళు అందించాలని జగన్మోహన్‌రెడ్డి ప్రభుత్వం చేస్తున్న ఆయన ప్రశంసించారని వివరించారు. అత్యాధునిక టెక్నాలజీతో రాష్ట్రంలో జగనన్న కాలనీల నిర్మాణం జరుగుతోందని, గృహ నిర్మాణంలో ఇతర రాష్ట్రాలకు ఏపీ రోల్ మోడల్‌గా నిలుస్తుందని పేర్కొన్నారు. కేంద్ర హోంమంత్రి అమిత్‌షా ప్రధాని నరేంద్ర మోదీ సహకారంతో చేపట్టిన పటిష్టచర్యలు కారణంగా భారతదేశం ప్రస్తుతం ఎంతో సురక్షితంగా ఉందని విజయసాయిరెడ్డి అన్నారు. ఈ మేరకు శనివారం ఆయన పుట్టిన రోజు సందర్భంగా శుభాకాంక్షలు తెలుపుతూ ట్వీట్ చేశారు. కలియుగ దైవం శ్రీవెంకటేశ్వరుడి ఆశీస్సులతో కలకాలం ఆరోగ్యంగా ఉండాలని, దేశానికి మరిన్ని సేవలందించాలని కాంక్షిస్తున్నాని వివరించారు.

## వారాంతంలో కొండెక్కితే తప్పని నిరీక్షణ

**తిరుమల,అక్టోబర్ 22 ప్రభాతవార్తప్రతినిధి:** వారాంతం శని,ఆదివారాలు కలిసి రావడంతో ఏడుకొండల్లో భక్తుల రద్దీ శనివారం ఉదయానికి విపరీతంగా వుంది.ఉదయం 6గంటలకే వైకుంఠం 1,2క్యూకాంప్లెక్స్‌లలో కంపార్టుమెంట్లు నిండిపోయాయి. సర్వదర్శనానికి 10గంటలు సమయం కేటాయించగా సాయంత్రానికి ఈ రద్దీ పెరిగింది. పెరటాసి మాసం చివరి వారం కావడంతో తమిళభక్తులు తిరుమలకు చేరుకున్నారు. ఆది,సోమవారాలు వరకు ఈ రద్దీ కొనసాగనుంది. సాయంత్రం వరకు 52వేలమంది భక్తులకు సర్వదర్శనంలో మహాలఘు దర్శనం చేయించారు.

# రెవెన్యూ ఉద్యోగుల క్రీడాపోటీలు యధాతథం

## - సర్వే పరీక్షలు వాయిదాకు కమీషనర్‌కు వినతి ..

## డైరెక్ట్ విఆర్వోస్ అసోసియేషన్ వెల్లడి

**విజయవాడ, అక్టోబరు 22, ప్రభాతవార్త:** నవంబర్ 11 నుండి 13 వరకు ప్రభుత్వం ప్రకటించిన ప్రకారం 6వ రెవిన్యూ ఉద్యోగుల క్రీడలు సాంస్కృతిక కార్యక్రమాలు యధాతదంగా జరపాలని, గ్రేడ్-2 విఆర్వోలకు నిర్వహించాల్సిన సర్వే ట్రైనింగ్ ఫైనల్ పరీక్షను వాయిదా వేయాల్సిందిగా కమీషనర్‌కు మెమోరాండం సమర్పించామని, రెవిన్యూ ఆఫీసర్స్ అసోసియేషన్, గ్రేడ్-2 విఆర్వోస్ అసోసియేషన్ వెల్లడించారు. విజయవాడలో శనివారం అసోసియేషన్ నేతలు విజయవాడ ప్రెస్‌క్లబ్‌లో జరిగిన మీడియా సమావేశంలో మాట్లాడుతూ విఆర్‌డివో మరణిస్తే కారుణ్య నియామకాలకు సంబంధించి జీవో నెం.658ను బొప్పరాజు విశేష కృషి చేసి సాధించారని, అందుకు ఎంతో ఋణపడి ఉంటామన్నారు. ఏపి విఆర్‌వోస్ అసోసియేషన్ నేత రవీంద్రరాజు తమలో తమకు విభేదాలను సృష్టిస్తున్నారని, ఇటువంటి విధానాలు మానుకోవాలని అన్నారు. ఏపి ఆర్‌ఎస్‌ఎ అధ్యక్షులు బొప్పరాజు వెంకటేశ్వర్లు చిత్తశుద్ధితో చేస్తున్న కృషిలో తమ సమస్యలు నెరవేరుస్తారని ఘంటాపదంగా తెలిపారు. కార్యక్రమంలో ఏపి విఆర్వోస్ అసోసియేషన్, ఏపి డివిఆర్వోస్ అసోసియేషన్ ఏపి గ్రేడ్-2 విర్వోస్ అసోసియేషన్ రాష్ట్ర అధ్యక్షుడు ఆంజనేయ కుమార్, రాష్ట్ర నాయకులు రాముడు పాల్గొన్నారు.



మీడియా సమావేశంలో మాట్లాడుతున్న అసోసియేషన్ నేతలు

# రూ.4.25 కోట్లతో తెలుగు రాష్ట్రాల భారీ ప్రాజెక్టుల తుది సర్వే



**గుంతకల్లు రైల్వే, అక్టోబర్ 22 ప్రభాతవార్త:** ఉభయ తెలుగు రాష్ట్రాలలో చేపట్టనున్న రెండు భారీ రైల్వే ప్రాజెక్టులకు సంబంధించిన తుది స్థల సర్వే పనులను చేపట్టేందుకు రైల్వే శాఖ రూ.4.25 కోట్ల రూపాయల నిధులను మంజూరు చేసింది. ఈ ఏడాది ఆగస్టు 30న దక్షిణ మధ్య రైల్వే సంబంధిత అధికారులు, రైల్వే బోర్డుకు పంపిన ప్రతిపాదనల మేరకు రైల్వే శాఖ, తెలంగాణ రాష్ట్రంలోని సికింద్రా బాద్ రైల్వే డివిజన్‌పరిధజలోని డోర్నకల్-మిర్యాల గూడల మధ్య కొత్తగా నిర్మించనున్న 120 కిలోమీటర్ల నూతన రైలు మార్గం స్థలం తుది సర్వే పనులను చేపట్టేందుకు రూ.3కోట్లు, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రం రాయలసీమ ప్రాంతంలోని గుంతకల్లు రైల్వే డివిజన్ పరిధిలో ఉన్న పాకాల-కాట్పాడి సెక్షన్లలో చేపట్టనున్న 62.5 కిలోమీటర్ల డబ్లింగ్ రైలు మార్గానికి గాను రూ.1.25 కోట్ల రూపాయలు వెరసి మొత్తం రూ.4.25 కోట్ల రూపాయల నిధులను రైల్వే శాఖ మంజూరు చేసింది.

# గుంటూరు బాలుర కిడ్నాప్ సుఖాంతం

## కుటుంబ సభ్యులకు అప్పగించిన పోలీసులు

**గుంటూరు క్రైం, అక్టోబరు 22, ప్రభాతవార్త:** గుంటూరు జీజీహెచ్‌లో బాలుడి కిడ్నాప్ కేసును పోలీసులు ఛేధించారు. అలాగే గుంటూరు అరండల్‌పేట స్టేషన్ పరిధిలో కిడ్నాప్ అయిన మరొక బాలుడు కేసు కూడా పనిలోపనిగా కొలిక్కి వచ్చింది. ఇద్దరు బాలురను కిడ్నాప్ చేసింది ఒక్కరే. ఫలితంగా తీగలాగితే డొంక కదిలింది అనే చందాన రెండు కేసులకు సంబంధించిన గుట్టును పోలీసులు విప్పారు. కిడ్నాప్ సంఘటనకు సంబంధించి నలుగుర్ని శనివారం పోలీసులు అరెస్ట్ చేశారు. అరెస్ట్ వివరాలను జిల్లా ఎస్పీ అరిఫ్ హాఫీజ్ విలేకరులకు వివరించారు. ఆయన మాటల్లోనే... ఈనెల 20న గుంటూరు జీజీహెచ్‌లో వర్షిత్(6) అనే బాలుడు అపహరణకు గురైనాడు. బాధితుల నుంచి ఫిర్యాదు అందుకున్న కొత్తపేట పోలీసులు కేసు నమోదుచేసి దర్యాప్తు చేపట్టారు. దీనిలో భాగంగా సీసీ కెమెరాలను పరిశీలించారు. గుర్తుతెలియని మహిళ బాలుడ్ని కిడ్నాప్ చేసినట్లు గుర్తించారు. అలాగే గత నెల 23న అరండల్‌పేట స్టేషన్ పరిధిలో ప్రకాష్(4) అనే బాలుడు కూడా ఇదే తరహాలో అదృశ్యమైనాడు. జిల్లా ఎస్పీ ఆధ్వర్యంలో ప్రత్యేక బృందాలను ఏర్పాటుచేసి గాలింపు చర్యలు చేపట్టారు. గుంటూరు ఆర్టీసీ బస్టాండ్‌లో ఆ మహిళ బాలునితో కలసి బస్సు ఎక్కినట్లుగా గుర్తించారు. దాని ద్వారా ఏలూరు జిల్లా జీలుగుమిల్లి సమీపంలోని కనకాపురంలో ఇద్దరు బాలురను గుర్తించారు. ఇద్దరు చిన్నారులను కూడా నల్లపాడు రోడ్డు కొత్తకాలనీకి చెందిన తమ్మిశెట్టి నాగమ్మ అనే మహిళ అపహరించినట్లుగా పోలీసులు నిర్ధారించారు. ఆమెను అదుపులోకి తీసుకొని ప్రశ్నించగా తానే ఇద్దరిని అపహరించి తన బంధువులకు అమ్మినట్లు వివరించింది. బాలురను ఏలూరు జిల్లా జీలుగుమిల్లికి చెందిన ఇరువురు వ్యక్తులు కొనుగోలు చేసినట్లుగా పోలీసులు గుర్తించి వారిని అరెస్ట్ చేశారు. ఒక బాలుడ్ని రూ.20 వేలకు బత్తుల కళ్యాణరావు, మరొక బాలుడ్ని రూ.30వేలకు వేముల వెంకటరావు కొనుగోలు చేసినట్లు పోలీసుల దర్యాప్తులో తేలింది. కేసుకు సంబంధించి బాలురను కిడ్నాప్‌చేసిన నాగమ్మతో పాటుగా ఆమెకు సహకరించిన పల్లపు నాగరాజు కూడా పోలీసులు అరెస్ట్ చేశారు. నలుగురిని కోర్టులో హాజరుపరచనున్నట్లు ఎస్పీ వెల్లడించారు. కేసులో ప్రతిభ కనబరచిన డీఎస్పీ పి.శ్రీనివాసరావు, కొత్తపేట, అరండల్‌పేట సీఐలు శీలం శ్రీనివాసులురెడ్డి, రామనాయక్, ఎస్సైలు డి.ప్రవీణ్, ఎస్.రవీంద్ర, కానిస్టేబుళ్లు ఉదయ్‌చంద్, అశోక్, రాము, శ్రీకాంత్, ఏటీ కోర్ ఎసైౖ వెంకటకృష్ణ, హెడ్‌కానిస్టేబుల్ బాలాజీలను ఎస్పీ అభినందించి ప్రశంశాపత్రాలను అందించారు.


ఇద్దరు బాలురను తల్లులకు అప్పగించిన పోలీసులు . చిత్రంలో ఎస్పీ ఆరిఫ్ హాఫీజ్

# అభివృద్ధి వికేంద్రీకరణకు ప్రజా ఉద్యమం

## -ప్రత్యేకంగా సీమ హక్కుల సాధనకు నిరంతర పోరాటం - అభివృద్ధి, అధికార వికేంద్రీకరణ నూతన జెఎసి తీర్మానం - జెఏసి కన్వీనర్‌గా సీనియర్ న్యాయవాది ఆలూరు రామిరెడ్డి - నవంబర్ 16న శ్రీభాగ్ ఒప్పందం దినం సందర్భంగా అనంతపురంలో భారీ సదస్సుకు తీర్మాణం




**అనంతపురం, అక్టోబర్ 22 ప్రభాతవార్త బ్యూరో:** అభివృద్ధి, అధికార వికేంద్రీకరణ, రాయలసీమ హక్కుల సాధన కోసం, శ్రీభాగ్‌ఒడంబడికలోని అంశాల అమలుకు నిరంతరం పోరాటాలు చేస్తూ, పార్టీలకు అతీతంగా అన్ని వర్గాలతో ప్రజా ఉద్యమాలు నిర్మించేందుకు అభివృద్ధి వికేంద్రీకరణ సాధన సమితి నూతన జాయింట్ యాక్షన్ కమిటీ (జెఏసి) నిర్ణయించింది. శనివారం అనంతపురంలోని ఉపాధ్యాయ భవన్‌లో వివిధ సాంస్కృతిక సంఘాలు, స్వచ్చంద సంస్థలు, మేధావులు, కళాకారులు, విద్యా వంతులు, నిరుద్యోగులు, విద్యార్థులు, ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాలు, జర్నలిస్టుల సంఘాలు, రైతులు, కార్మిక సంఘాలతో అభివృద్ధి వికేంద్రీకరణ సాధన సమితి రాష్ట్ర అధ్యక్షులు కెవి.రమణ అధ్యక్షతన ఏర్పాటు చేసిన సమావేశంలో తొలి అడుగుగా ఉమ్మడి అనంతపురం జిల్లా జెఏసి ఆవిర్భావించింది. ఈ కమిటీని ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. ఈ సమావేశంలో రాయలసీమ హక్కులు, శ్రీభాగ్ ఒడంబడికలో అంశాలపై చర్చించి, వాటి సాధన కోసం కృషి చేయాలని వక్తలు ముక్తకంఠంతో నినదించారు. అభివృద్ధి వికేంద్రీకరణ, రాష్ట్ర నిత్య ప్రయోజనాల సాధన తక్షణ అవసరమని, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రంలో మూడు ప్రాంతాలను సమాన పరిపాలన వికేంద్రీకరణ, అభివృద్ధి ద్వారా న్యాయం చేయాల్సిన ఆవశ్యకతను సభ్యులందరూ తమ ప్రసంగాల్లో తెలియజేశారు. తరతరాలుగా రాయలసీమ వెనుకబడిన తనాన్ని అనుభవిస్తూనే ఉందని, పాలకులు స్వార్థ రాజకీయాలతో రాయలసీమ, ముఖ్యంగా అనంతపురం జిల్లా వంటి ప్రాంతాలను, రాష్ట్రంలో వెనుకబడిన ఏడు జిల్లాలను ప్రభుత్వాలు విస్మరిస్తున్నాయని వక్తలు ఆవేదన వ్యక్తం చేశారు. ఈ నేపథ్యంలో అధికార కేంద్రీకరణ జరగకుండా అభివృద్ధి వికేంద్రీకరణ అసాధ్యమని అభిప్రాయ పడ్డారు. రాయలసీమకు సంబంధించిన న్యాయమైన హక్కుల సాధన కోసం ఒక కార్యచరణ ప్రణాళికతో ముందుకు వెళ్లాలని, ఆ ఉద్యమం ప్రజా ఉద్యమంగా మార్చాలని సమావేశంలో తీర్మాణించడమైంది. శ్రీభాగ్ ఒడంబడిక జరిగి ఈ ఏడాది నవంబర్ 16నాటికి 85 సంవత్సరాలు పూర్తవుతున్న సందర్భంగా ఆ రోజు అనంతపురంలోని లలిత కళాపరిషత్‌లో భారీ సదస్సు ఏర్పాటు చేయాలని తీర్మానించారు. అలాగే రాజకీయ పార్టీలు, సంఘాలు, కులమతాలకు అతీతంగా ఉద్యమాన్ని నడపాలని నిర్ణయించారు.

## ప్రజాసమస్యల సత్వర పరిష్కారానికే గ్రామ, వార్డు సచివాలయాల ఏర్పాటు

### సిఎం చీఫ్ సెక్రటరీ కెఎస్ జవహర్‌రెడ్డి

**గుంటూరు, అక్టోబర్ 22, ప్రభాతవార్త ప్రతినిధి:** పెదకాకాని మండలం నంబూరు, దుగ్గిరాల మండలం చింతలపూడి గ్రామాల్లో గ్రామసచివాలయాలు,రైతుభరోసా కేంద్రాలను రాష్ట్ర ముఖ్యమంత్రి చీఫ్ సెక్రటరీ కెఎస్ జవహర్‌రెడ్డి, జిల్లా కలెక్టర్ఎం.వేణుగోపాల్‌రెడ్డి, సంయుక్త కలెక్టర్ జి.రాజకుమారితోకలిసి శనివారం ఉదయం పరిశీలించారు.మొదట కాకాని మండలం నంబూరులోని గ్రామ సచివాలయం1ను పరిశీలించారు. సచివాలయంలోప్రభుత్వ పథకాలకు సంబంధించి లబ్దిదారుల జాబితా, ప్రభుత్వ పథకాలుపోస్టర్లను పరిశీలించారు. సచివాలయం సిబ్బంది హాజరుపట్టికను పరిశీలించారు. హాజరైన సచివాలయ సిబ్బందితో జాబ్ చార్ట్ ప్రకారం వారు నిర్వహిస్తున్న విధులను అడిగి తెలుసుకున్నారు. ప్రజలకు వేగవంతంగా ప్రభుత్వ సేవలను అందించేందుకు గ్రామ, వార్డు సచివాలయాలు ఏర్పాటు చేయటం జరిగిందన్నారు. సచివాలయ సిబ్బంది కచ్చితంగా సమయ పాలన పాటించాలన్నారు. సచివాలయ సిబ్బందినూటికి నూరుశాతం పనిచేస్తున్న గ్రామపరిధిలోనే కచ్చితంగా నివాసం ఉండాలన్నారు. అపుడే ప్రజలకు అందుబాటులోఉండి వారి సమస్యలకు సత్వరమే పరిష్కరించేందుకు అవకాశం ఉంటుందన్నారు.. రెవెన్యూ అంశాలకు సంబంధించి గ్రీవెన్స్‌లు గత ఆరు మాసాల్లోఎన్ని వచ్చాయి వాటి పరిష్కారంపై తీసుకున్న చర్యలపై సమీక్షిస్తూ పిటిషన్ల పరిష్కారంలోబియాండ్ ఎస్ఎల్ఎ లోకి వెళ్లకుండా ఎప్పటికపుడు చర్యలు తీసుకోవాల్సి ఉందని తహశీల్దార్ రత్నంకు సూచించారు. అనంతరం రైతు భరోసా కేంద్రాన్ని పరిశీలించి అక్కడున్న రైతులతో జవహర్‌రెడ్డి మాట్లాడారు..ఈ క్రాప్ బుకింగ్‌ను తాము అందరూ చేసుకున్నట్టు రైతులు తెలిపారు. అనంతరం నంబూరులోని 3,4 సచివాలయాలను పరిశీలించారు. సచివాలయం వద్ద 104 సేవల కింద నిర్వహిస్తున్న వైద్యశిబిరాన్నిఆయన పరిశీలించారు.. రోగులతోమాట్లాడారు.. 104 సేవలను నిర్వహించి గ్రామీణ ప్రాంత ప్రజలకు వైద్యసదుపాయాలు అందించాలని డిఎంహెచ్ఒ డాక్టర్ సుమయాఖాన్‌కు సూచించారు.అనంతరం దుగ్గిరాల మండలం చింతలపూడి గ్రామ సచివాలయాన్ని జవహర్‌రెడ్డిపరిశీలించారు.. గ్రామంలో వైఎస్సార్ జగనన్న శాశ్వత భూహక్కు మరియు భూరక్ష పథకం కింద చింతలపూడి గ్రామంలోని 931.137 ఎకరాల భూముల్లోచేపట్టిన రీసర్వే పనులపై అధికారులతోస్పెషల్ చీఫ్ సెక్రటరీ సమీక్షించారు.

# బర్నబాస్ కుటుంబ సభ్యులకు ధూళిపాళ్ళ పరామర్శ

పొన్నూరు, అక్టోబరు 22,ప్రభాతవార్త: పట్టణానికి చెందిన బియ్యం వ్యాపారి బర్నబాస్ ఈ నెల 18వ తేదీ రాత్రి సుమారు 8.30గంటల ప్రాంతంలో కిడ్నాప్‌కు గురయ్యాడు. అప్పటి నుండి పోలీసులు బృందాలుగా విడిపోయి కిడ్నాప్‌కు గురైన బర్నబాస్ కోసం విపరీతంగా గాలిస్తున్నారు. మాజీ ఎమ్మెల్యే ధూళిపాళ్ళ నరేంద్రకుమార్ బర్నబాస్ ఇంటికి వెళ్ళి పరామర్శించారు. ఈ సందర్భంగా బర్నబాస్ భార్య, కుటుంబ సభ్యులు పోలీసులు ఈవిషయంలో సరిగ్గా పట్టించుకోవడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు. జిల్లా ఎస్పీ, ఉన్నతాధికారులను కలిసినప్పటికీ వారు ఇంకా సమయం కావాలని చెప్తున్నారని వివరించారు. పోలీసులు ఈ కేసు విషయంలో కావాలనే తాత్సారం చేస్తున్నారని నరేంద్రకుమార్‌కు చెప్పారు. తన భర్త లేని జీవితం నాకుందుకని కూడా బర్నబాస్ భార్య ఆవేదన వ్యక్తం చేసింది. ఇలాంటి సమయంలోనే ధైర్యంగా ఉండాలని నరేంద్రకుమార్ ధైర్యం చెప్పారు. బర్నబాస్ భార్య, కుమారుడు, కుమార్తెలు, కుటుంబ సభ్యులు నరేంద్ర ముందు కన్నీటి పర్యంతమయ్యారు. నరేంద్రకుమార్ వెంట మాదల వెంకటేశ్వరరావు, షేక్ బాజి, షేక్ ఫిరోజ్‌ఖాన్, అహ్మద్‌ఖాన్, చలమశెట్టి సీతారామయ్య తదితరులున్నారు.

# నామమాత్రంగా సామాజిక తనిఖీ

## రూ.41వేలు రికవరీ

**దుర్గి, అక్టోబర్ 22, ప్రభాతవార్త :** ఉపాధిహామి పథకం క్రింద దుర్గి మండలంలో చేపట్టిన పనులపై సామాజిక తనిఖీ జరిగింది. యస్ఆర్పీ లక్ష్మణ్‌రావు ఆధ్వర్యంలో 8 మంది డిఆర్పీలు జరిగిన పనులను క్షేత్రస్థాయిలో పరిశీలించి కొండను త్రవ్వి ఎలుకను పట్టిన సామెతగా రూ.41,24లు అవినీతి జరిగినట్లు శనివారం జరిగిన ప్రజావేదికలో వెల్లడించారు. 2020-21, 2021-22 ఆర్ధిక సంవత్సరంలో ఉపాధిహామి పథకం క్రింద 750 పనులకు గాను రూ.15,91,33,393లకు పనులు జరిగాయి. యస్ఆర్ఈజియస్ క్రింద 584 పనులకు రూ.11,61,98,918లు, పంచాయితీరాజ్‌శాఖ ద్వారా 146పనులకు రూ.4,28,78,877లు, సెర్ఫ్ క్రింద ఒక పనికి రూ.29,594లు, గృహనిర్మాణ పథకం క్రింద 22 పనులకు రూ.26,004లతో పనులు జరిగాయి. డ్వామా పీడి జోషఫ్‌కుమార్ ఆధ్వర్యంలో ప్రజావేదిక జరిగింది. ప్రజావేదికలో అధికారులు, యస్ఆర్ఈజియస్ సిబ్బంది తప్ప పాల్గొన్న ప్రజలను వ్రేళ్ళపై లెక్కించవచ్చు. సిబ్బంది రిజిస్టర్ల నిర్వహణ పారదర్శకంగా లేన్నట్లు గుర్తించి వారికి రూ.8వేలు పెనాల్టి విధించారు. మొక్కల పెంపకంలో చనిపోయిన మొక్కల స్థానంలో వేరే మొక్కను నాటాలని ఆదేశించారు. అటవీశాఖ ఆధ్వర్యంలో జరిగిన పనులకు ఆ శాఖ సరైన రికార్డులు చూపలేదని తనిఖీ బృందం వెల్లడించింది. కార్యక్రమంలో జిల్లా విజిలెన్స్ అధికారి విజయలక్ష్మీ, ఎపిడి సురేంద్రకుమార్, ఎంపిడిఒ గుప్తా, ఎంపిపి ఏచూరి సునీతాసాయిశంకర్, జెడ్పిటిసి శెట్టిపల్లి యలమంద, ఎపివో వెంకటేశ్వర్లు, పంచాయితీరాజ్ ఎఈ వెలుగొండారెడ్డి, యస్ఆర్ఈజియస్ సిబ్బంది, పాల్గొన్నారు.

# నేడు ఉచిత కంటి వైద్యశిబిరం

**గుంటూరు రూరల్, అక్టోబరు 22, ప్రభాతవార్త:** రోటరీ క్లబ్ ఆఫ్ గుంటూరు ఆధ్వర్యంలో ఆదివారం ఉచిత కంటి వైద్యశిబిరాన్ని నిర్వహిస్తున్నట్లు నిర్వాహకులు శనివారం ఒక ప్రకటనలో తెలిపారు. గుంటూరు రూరల్ మండలం గోర్లవారిపాలెంలో ఉదయం 8.30గంటలకు శిబిరం ప్రారంభమవుతుందని చెప్పారు. గుంటూరులోని సుదర్శిని హాస్పటల్ వైద్యులు డాక్టర్ గణేసుని రాజేష్ ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం జరుగుతుందని వారు వెల్లడించారు.

# రాయితో దాడిచేసిన ఇరువురిపై కేసు నమోదు

**గుంటూరు క్రైం, అక్టోబరు 22, ప్రభాతవార్త:** స్వల్పవివాదం నేపథ్యంలో చిమటా కుశాలబాబుపై రాయితో దాడికి పాల్పడిన సంఘటనకు సంబంధించి శనివారం నల్లపాడు పోలీసులు కేసు నమోదు చేశారు. పొత్తూరు చెందిన ఇతను శుక్రవారం రాత్రి జాతీయరహదారి సమీపంలోని హోటల్ వద్ద టీ తాగుతుండగా నాయుడుపేట గ్రామానికి చెందిన వీరాంజనేయులు అతనితో వాగ్వాదానికిదిగి దాడికి పాల్పడ్డాడు. బాధితుని ఫిర్యాదు మేరకు కేసు నమోదుచేసి దర్యాప్తుచేస్తున్నట్లు సీఐ బత్తుల శ్రీనివాసరావు తెలిపారు.

# దాడి సంఘటనపై కేసు నమోదు

**గుంటూరు క్రైం, అక్టోబరు 22, ప్రభాతవార్త:** గుంటూరు మండలం గోర్లవారిపాలెంకు చెందిన రాయపూడి జయప్రకాష్‌పై దాడికి పాల్పడిన ఆరుగురిపై శనివారం నల్లపాడుపోలీసులు కేసు నమోదు చేశారు. పోలీసుల కథనం మేరకు... గోర్లవారిపాలెంకు చెందిన ఇతను ఓబులనాయుడుపాలెం సమీపంలోని గుంటూరు స్పినింగ్ మిల్లులో సెక్యూరిటీగా పనిచేస్తుఉంటాడు. ఇతనికి ఇటీవల దాసరిపాలెంకు చెందిన సంయుక్త అనే యువతితో పరిచయం ఏర్పడింది. ఈనెల 21న జయప్రకాష్, సంయుక్తలు ఇద్దరూ ఎటోవెళ్లారని ఆమె తరపు బంధువులు జేకేసీ రోడ్డులోని మహాలక్ష్మి బార్ వద్దకు వచ్చారు. అక్కడే ఉన్న జయప్రకాష్‌ను చంపాలని కారుతో గుద్ది దాడికి పాల్పడ్డారు. బాధితునిఫిర్యాదు మేరకు దాడికి పాల్పడిన ఆరుగురిపై కేసు నమోదుచేసి దర్యాప్తుచేస్తున్నట్లు సీఐ బత్తుల శ్రీనివాసరావు తెలిపారు.

# 'అథ్లెటిక్ ట్రాక్ మాన్యువల్' ఆవిష్కరణ

**ఆచార్య నాగార్జున విశ్వవిద్యాలయం,అక్టోబరు22, ప్రభాతవార్త:** వర్సిటీలోని వ్యాయామ కళాశాల అసిస్టెంట్ ప్రొఫెసర్ డాక్టర్ బి.ఇన్నయ్య, పూర్వ పరిశోధకుడు డాక్టర్ సాతులూరి రాజులు సంయుక్తంగా రచించిన అథ్లెటిక్ ట్రాక్ మాన్యువల్ అనే పుస్తకాన్ని శనివారం వీసి ఆచార్య పి.రాజశేఖర్ ఆవిష్కరించారు.



ఈ సందర్భంగా వీసి మాట్లాడుతూ బోధన, పరిశోధన రంగాలతో పాటు ప్రచురణలలో కూడా అధ్యాపకులు తమ దృష్టిసారించడం అభినందనీయం అన్నారు. క్రీడా శాస్త్రాల విద్యార్థులకు, అథ్లెట్‌లకు, అథ్లెటిక్స్‌లో పాల్గొనే వారికి, వాటి ఏర్పాట్లు చేసేవారికి తెలుగులో రచించిన ఈ పుస్తకం చాలా ఉపయోగకరంగా ఉంటుందని రచయితలను అభినందించారు. రచయితలు మాట్లాడుతూ అథ్లెటిక్స్ ట్రాక్ రూపకల్పనకు సంబంధించిన సాంకేతిక వివరాలు ఈ పుస్తకంలో పొందుపర్చినట్లు పేర్కొన్నారు. ఈ సందర్భంలో రిజిస్ట్రార్ ప్రొఫెసర్ బండి కరుణ, వ్యాయామ విద్య డైరెక్టర్ ఆచార్య జాన్సన్, పూర్వ డైరెక్టర్ ఆచార్య వై.కిషోర్, యోగా కోఆర్డినేటర్ డాక్టర్ సూర్యనారాయణ, డాక్టర్ రామ్మోహనరావు, అసిస్టెంట్ ఇంజనీర్ కంకణాల సుబ్బారావు తదితరులు పాల్గొన్నారు.

# పర్యావరణం కాపాడాలంటూ దీక్ష

**దాచేపల్లి,అక్టోబర్ 22, ప్రభాతవార్త:** పర్యావరణం కాపాడాలంటూ కేసానపల్లి గ్రామానికి చెందిన నెల్లూరి చిన్నపేరయ్య అద్దంకి-నార్కెట్‌పల్లి రహదారి డివైడర్‌పై శుక్రవారం నుండదీక్ష చేపట్టడం జరిగింది.ఈ సందర్భంగా నెల్లూరి చిన్న పేరయ్య మాట్లాడుతూ మండలంలో అక్రమ మైనింగ్ ఆపాలని,అధిక వడ్డీలు ఆపాలని,గ్రామాలలో విచ్చల విడిగా వున్న బెల్టు షాపులను తీసివేయాలని,అక్రమ లేఅవుట్లపై చర్యలు తీసుకోవాలన్నారు.ఈ అక్రమ మైనింగ్ వలన పర్యావరణం పూర్తిగా దెబ్బతినే పరిస్తితులు వున్నాయని అక్రమ బెల్టుషాపులలో అధికరేట్లు వలన అనేకమంది ఆర్థికంగా దెబ్బతిని అనారోగ్యం పాలు అవుతున్నారని,అక్రమ లేఅవుట్‌లతో ప్రజలు ఇబ్బందులు పడుతున్నారని,కాల్ మనీ వేధింపులతో ప్రాణాలు కోల్పోతున్నారని అధికారులు వెంటనే చర్యలు తీసుకొని ప్రాణనష్టం జరుగకుండా పర్యావరణాన్ని కాపాడాలని అన్నారు.

# రూ.4లక్షల నిషేదిత గుట్కాలు పట్టివేత

**దాచేపల్లి,అక్టోబర్ 22, ప్రభాతవార్త:** పది లక్షల విలువచేసే నిషేదిత గుట్కాలను దాచేపల్లి పోలీసులు పట్టుకొని శనివారం పట్టుకోవడం జరిగింది.పట్టణ సిఐ బిలాలుద్దీన్ తెలిపిన వివరాల ప్రకారం హైదరాబాద్ నుండి నర్సరావుపేటకు లారీలో అక్రమంగా తరలిస్తున్నారనే సమాచారంతో నడికూడి ముగ్గుమిల్లుల వద్ద ఆగివున్న లారీని సోదాలు నిర్వహించగా 68 బస్తాలలో సుమారు 4లక్షల విలువ చేసే నిషేదిత గుట్కాలను గుర్తించడం జరిగిందని లారీని సీజ్‌చేసి కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నట్లు సిఐ బిలాలుద్దీన్ తెలిపారు.




# జిజిహెచ్‌లో చిన్నారికి అరుదైన శస్త్ర చికిత్స

**గుంటూరు మెడికల్, అక్టోబర్ 22, ప్రభాతవార్త :** గుంటూరు ప్రభుత్వ ఆస్పత్రి మరోసారి తన ఘనతను చాటుకుంది.న్యూరోసర్జరీ,ప్లాస్టిక్ సర్జరీ వైద్యులు సంయుక్తంగా శుక్రవారం 5 నెలల పసికందుకు అరుదైన శస్త్ర చికిత్సను విజయవంతంగా పూర్తిచేశారు.పసికందు ముక్కుపై ఉన్న పెద్ద కణితిని వైద్యులు తొలగించి సాధారణ ఆకృతికి తెచ్చారు.శనివారం ఆస్పత్రి సూపరింటెండెంట్ డాక్టర్ ప్రభావతి ప్లాస్టిక్ సర్జరీ హెచ్ఓడి డాక్టర్ సుమతి శంకర్,న్యూరో సర్జరీ ప్రొఫెసర్ డాక్టర్‌తో కలసి



సర్జరీకి ముందు,తర్వాత చిత్రాలు,కోలుకున్న చిన్నారితో డాక్టర్ సుమిత,డాక్టర్ ప్రభావతి

సర్జరీ వివరాలు వెల్లడించారు.పల్నాడు జిల్లా పిడుగురాళ్ళ మండలం బ్రాహ్మణపల్లి గ్రామానికి చెందిన గర్భిణీ బి.చైతన్య ప్రసూతి నిమిత్తం తెలంగాణా రాష్ట్రంలోని మిర్యాలగూడ ప్రభుత్వ ఆస్పత్రిలో మే 31వ తేదిన చేరారు.జూన్ 1వ తేదిన మగబిడ్డకు జన్మనిచ్చింది.ఆ తల్లి తన బిడ్డను చూడగానే ఒక్కసారిగా షాక్‌కు గురైంది.శిశువు ముక్కుపై పెద్ద కణితి ఏర్పడి చూడటానికి భయంకరంగా ఉండడంతో తల్లిదండ్రులు ఆందోళనకు గురైయ్యారు.దేవుడా...ఇలాంటి బిడ్డకు జన్మనిచ్చామా అని కుమిలిపోయారు.తల్లి చైతన్య బిడ్డను వెంటనే గుంటూరు ప్రభుత్వ ఆస్పత్రికి తీసుకొని వచ్చారు.ముందుగా న్యూరో సర్జరీ వైద్యులు పసికందును పరీక్షించారు.ముక్కుపై పెద్ద కణితి ఆకారంచూసి కవల పిల్లలుగా ఉన్నారని వైద్యులు గమనించారు.ఆ తర్వాత మెదడుకు సంబంధించిన వ్యాధి అనుకున్నారు.న్యూరో సర్జరీ వైద్యులు జూన్ మాసంలో ముక్కుపై ఉన్న అరుదైన కణితి శస్త్ర చికిత్స చేసి తొలగించారు.ఆ తర్వాత ఈ కేసును ప్లాస్టిక్ సర్జరీ విభాగానికి బదిలీ చేశారు.ఈ విభాగం హెచ్ఓడి డాక్టర్ సుమిత శంకర్ ముక్కుకు సర్జరీ చేసి యధాస్థితికి తీసుకొచ్చారు.ఈ నెల 21న ఎంతగానో శ్రమించి ప్లాస్టిక్ సర్జరీ విభాగ వైద్యులు శస్త్ర చికిత్స నిర్వహించి అందమైన ఆకృతిని తీసుకొని రాగలిగారు.ఈ సందర్భంగా డాక్టర్ ప్రభావతి మాట్లాడుతూ దేశంలోనే అరుదైన చికిత్స చేసిన న్యూరో సర్జరీ,ప్లాస్టిక్ సర్జరీ విభాగం,అనస్థీషియా వైద్యులకు అభినందనలు తెలిపారు.డాక్టర్ సుమిత శంకర్ మాట్లాడుతూ ఈ కేసును ఛాలెంజ్‌గా తీసుకొని విజయవంతం చేశామన్నారు.ఈలాంటి కేసులను ప్రైవేట్ ఆస్పత్రులు తీసుకోవడానికి ధైర్యం చేయవని ఆమె చెప్పారు.సర్జరీ అనంతరం బాలుడు ఆరోగ్యంగా ఉన్నట్లు డాక్టర్ వర్మ తెలిపారు.ఈ శస్త్ర చికిత్సలో డాక్టర్ కృతి,డాక్టర్ చంద్రలేఖ,న్యూరో సర్జరీ హెచ్ఓడి డాక్టర్ కెవివి ఎస్ఎన్ మూర్తి,డాక్టర్ జి.పెంచలయ్య,డాక్టర్ జి.సత్య,అనస్థీషియా విభాగం డాక్టర్ పోలయ్య,తదితరులు పాల్గొన్నారు.

# హిందూ ఫార్మశీలో ఆయుర్వేద దినోత్సవ వేడుకలు

**గుంటూరు విద్య, అక్టోబర్ 22, ప్రభాతవార్త :** స్థానిక అమరావతి రోడ్డులోని హిందూ ఫార్మసీ కళాశాల్లోని ఔషధ వృక్షశాస్త్రం శాఖ మరియు పూర్వవిద్యార్థుల సంఘం ధన్వంతరీ జన్మదినాన్ని పురస్కరించుకొని జాతీయ ఆయుర్వేద దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించినట్లు కళాశాల కమిటీ చైర్మన్ జూపూడి రంగరాజు,కరస్పాండెంట్ డాక్టర్ ఎస్.మధుసూధనరావు తెలిపారు. చైర్మన్ జూపూడి రంగరాజు అధ్యక్షత వహించి ముఖ్యఅతిధిగా విచ్చేసిన పొత్తూరు స్నిగ్ధ ఆయుర్వేద హాస్పటల్ చైర్మన్,ఫౌండర్,చీఫ్ ఫీజిషియన్ డాక్టర్ కెఎస్ఆర్ గోపాలన్,గౌరవ అతిధి డాక్టర్ చైతన్య ను సాదరంగా ఆహ్వానిస్తూ గుంటూరులో 1945లో ఏకాదండయ్య పంతులు ప్రారంభించిన ఆయుర్వేద హాస్పటల్ ను స్థాపించి చేసిన సేవలను గుర్తుచేశారు.కరస్పాండెంట్ డాక్టర్ ఎస్ మధుసూదనరావు మాట్లాడుతూ గత 10ఏండ్లనుండి ప్రధానమంత్రి నరేంద్ర మోడీ నాయకత్వంలో ఆయుర్వేద రంగాన్ని ప్రోత్సహిస్తూ స్థాపించిన వివిధ పరిశోధనా సంస్థలను గురించి వివరించారు.ముఖ్యఅతిధి డాక్టర్ కె.ఎస్.ఆర్ గోపాలన్ మాట్లాడుతూ ఫార్మసీ నిపుణులు ఆయుర్వేద ఔషధాలను పరిశ్రమలను ప్రారంభించి విదేశాలకు ఎగుమతి చేయాలన్నారు.కార్యక్రమంలో ప్రిన్సిపాల్ డాక్టర ఎం.వి.నాగభూషణం,వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ కొండా రవికుమార్,ఓఎస్డి డాక్టర్ పి.సీతారామయ్య,ఫార్మాకాగ్నసీ విభాగాధిపతి డాక్టర్ ఎం.రామయ్య, అధ్యాపకులు ఎస్ సరళ,యు.నీరజ కామాక్షి మరియు అధ్యాపకులు విద్యార్థులు పాల్గొన్నారు.

# మహిళలపై అఘాయిత్యాల నివారణపై విద్యార్థులకు అవగాహన

**గుంటూరు మెడికల్, అక్టోబర్ 22, ప్రభాతవార్త :** నేటి సమాజంలో మహిళలపై నానాటికి అఘాయిత్యాలు పెరిగిపోతున్నాయని ఈ క్రమంలో వాటి నివారణకు ప్రతిఒక్కరూ భాగస్వాములు కావాలని డాక్టర్ షమా సులానా పేర్కొన్నారు.ఫాగ్సి,అధ్యక్షురాలు డాక్టర్ శాంతకుమారి



విద్యార్థినులతో మాట్లాడుతున్న డాక్టర్ షమా సుల్తానా

మార్గదర్శనంలో హోప్‌విన్ హాస్పటల్ ఆధ్వర్యంలో శనివారం స్థానిక సెయింట్ జోసెఫ్ హాస్పటల్లో విద్యార్థినులకు ధీర ఆఫ్ లైన్ సర్టిఫికేట్ క్యాంపైన్ నిర వ్రహించారు.ఈ సందర్భంగా జిజిహెచ్ సూపరింటెండెంట్ డాక్టర్ ప్రభావతి మాట్లాడుతూ ఆడపిల్లలు స్వీయరక్షణ,భావప్రకటనను అలవర్చుకోవాలని తెలిపారు.డాక్టర్ వెంకటేశ్వరరావు,డాక్టర్ శనక్కాయల ఉమా శంకర్,డాక్టర్ రాజ్యలక్ష్మి,డాక్టర్ రమ్యా, స్వాతి తదితరులు పాల్గొన్నారు.

# 'బాణసంచా కాల్చటంలో జాగ్రత్తగా ఉండాలి'


**గుంటూరు కల్చరల్, అక్టోబర్ 22, ప్రభాతవార్త :**



దీపావళికి టపాకాయలు కాల్చటం సరదాగానే ఉంటుంది కానీ అజాగ్రత్తగా ఉంటే కళ్ళుపోయే ప్రమాదం ఉందని శంకర కంటి ఆస్పత్రి కన్సల్‌టెంట్ డాక్టర్ కె.అనురాధ అన్నారు.గతేడాది దీపావళి సందర్భంగా 14మంది కంటి ఆస్పత్రి పాలైయ్యారని తెలిపారు.అందులో సగం మందికి కంటిచూపు పూర్తిగా తగ్గిపోయిందన్నారు.కాబట్టి టపాకాయలు కాల్చేటప్పుడు తప్పనిసరిగా జాగ్రత్తలు పాటించాలన్నారు.మరి ముఖ్యంగా చిచ్చుబుడ్లు,బాంబులు,తారాజువ్వలు వెలిగించేటప్పుడు దూరంగా ఉండి వెలిగించాలన్నారు.పెద్దల పర్యవేక్షణలో మాత్రమే పిల్లలు బాణాసంచ కాల్చాలని,అందరికీ శుభ దీపావళి,సురక్షిత దీపావళి ఇంద్రియానం నయనం ప్రధానం అన్నారు.

# 'జనసేన కార్యాలయంపై దాడిని ఖండించాలి'

**పెదకాకాని,అక్టోబర్22.ప్రభాతవార్త:** పెదకాకాని సెంటర్‌లో గల జనసేన కార్యాలయంనందు పెదకాకానిజనసేన మండల అధ్యక్షుడు వీరెళ్ల వెంకటేశ్వరరావు ఆధ్వర్యంలో ప్రతిక విలేఖరుల సమావేశంజరిగింది.ఈ సమావేశంలో శ్రీకాకుళం జిల్లా.టెక్కలి జనసేన కార్యాలయంపై వై.సి.పి నాయకులు చేసిన్న దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం అని.ప్రజలందరూ ఇలాంటి సంఘటనలు ఖండించాలని.ఈ సంఘటనలు ప్రజస్వామ్యానికి మాయని మచ్చలాంటిదాని తెలిపారు.మీకు అధికారం ఇచ్చింది ప్రజల సమస్యల్ని పరిష్కరించడానికి కానీ ఇలాంటి దాడులు చేయాటానికి కాదన్నారు . మండల జనసేన ఉపాధ్యక్షులు వరికుంట ఏసయ్య,పరకండ్ల శేషయ్య,సీనియర్ నాయకులు బండారుఅప్పారావు,తడవర్తి అప్పారావు,బండారు శ్రీనివాసు,పెదకాకాని జనసేన అధ్యక్షుడు శ్రీనివాసు,ఽకొప్పరావూరు జనసేన అధ్యక్షుడు పాండు,గోళ్లమూడి అధ్యక్షుడు శ్రీనివాసు,ఉపాధ్యక్షుడు కృష్ణమూర్తితదితరులు పాల్గొన్నారు.



# గృహ నిర్మాణాలపై లబ్ధిదారులకు అవగాహన కలిగించాలి

**కొల్లిపర,అక్టోబరు 23 ప్రభాతవార్త:** గృహ నిర్మాణాలపై జగనన్నకాలనీల్లోని ప్రతి ఒక్క లబ్ధిదారునికి అవగాహన కల్పిస్తూ గృహాలు నిర్మించుకునేవిధంగా అధికారులు కృషి చేయాలని ఎంపిడిఓ శ్రీనివాసులు అన్నారు.శనివారం స్థానిక మండల పరిషత్ కార్యాలయంలో సచివాలయ సిబ్బందితో అధికారులు సమీక్షా సమావేశం నిర్వహించి గృహ నిర్మాణాలపై సూచనలు,సలహాలు ఇచ్చారు.. ఈ సందర్భంగా శ్రీనివాసులు మాట్లాడుతూ గ్రామాల్లో పారిశుద్ధ్యంపై ప్రత్యేక దృష్టి పెట్టాలన్నారు.కార్యక్రమంలో ఈఓపిఆర్‌డి సమతావాణి,పరిపాలనా అధికారి చంద్రమోహన్,సీనియర్ అసిస్టెంటు భీమవరపు మధుసూధనరెడ్డి తదితరులు పాల్గొన్నారు.



# టపాసులు కాల్చేటప్పుడు జాగత్తలు తీసుకోవాలి

**కొల్లిపర,అక్టోబరు 23 ప్రభాతవార్త:** టపాసులు కాల్చేటప్పుడు తగిన జాగత్రలు తీసుకుంటూ ప్రతి ఒక్కరూ ఆనందమైన దీపావళి జరుపుకోవాలని ప్రధానోపాధ్యాయురాలు దీపలత అన్నారు.మండల పరిధిలోని మున్నంగి ప్రాథమిక పాఠశాలలో ఉపాధ్యాయులు దీపావళి వేడుకలు నిర్వహించారు.విద్యార్థులు టపాసులు కాల్చేటప్పుడు తీసుకోవలసిన జాగత్రల గురించి వివరించారు.ఈ సందర్భంగా దీపలత మాట్లాడుతూ టపాసులు కాల్చేటప్పుడు కాటన్ దుస్తులు ధరించాలన్నారు.కార్యక్రమంలో ఉపాధ్యాయులు రాము,భార్గవి తదితరులు పాల్గొన్నారు.



# ఆరోగ్యశ్రీ పథకం పేదల పాలిట వరం

**కొల్లిపర,అక్టోబరు 23 ప్రభాతవార్త:** దివంగత నేత..మాజీ ముఖ్యమంత్రి డాక్టర్ వైఎస్.రాజశేఖర్‌రెడ్డి ప్రతి ఒక్క పేదవాడికి మెరుగైన అందించాలనే సంకల్పంతో నాడు ఆరోగ్యశ్రీ పథకానికి రూపకల్పన చేసారని...తండ్రి ఆశయాన్ని అనుచరిస్తూ వైద్య రంగానికి ముఖ్యమంత్రి వైఎస్.జగన్మోహన్‌రెడ్డి కోట్లాది రూపాయలు ఖర్చు చేస్తూ పేదలకు మేలు చేస్తున్నారని ఎమ్మెల్యే అన్నాబత్తుని శివకుమార్



సమావేశంలో మాట్లాడుతున్న ఎమ్మెల్యే శివకుమార్

పేర్కొన్నారు.మండల కేంద్రం కొల్లిపరలో వైఎస్సార్ క్లినిక్స్‌ను జెడ్‌పిచైర్మన్ హెనీక్రిస్టినా,స్థానిక నేతలతో కలసి ప్రారంభించారు.ఈ సందర్భంగా శివకుమార్ మాట్లాడుతూ పేద ప్రజలు అనారోగ్యానికి గురైతే అధిక మొత్తంలో ఖర్చు చేయాల్సిన పరిస్థితి ఏర్పడిందని..ఆ పరిస్థితి నుండి వారిని ఆరోగ్యశ్రీ పథకం ఎంతో ఆదుకుంటుందన్నారు.నాడు నేడు ద్వారా ప్రభుత్వ వైద్యశాలలు మరింత అభివృద్ధి చేస్తున్నట్లు చెప్పారు.కొల్లిపరలో రూ.8.50 కోట్లతో 30 పడకల హాస్పిటల్‌ను నూతనంగా నిర్మిస్తున్నట్లు తెలియజేసారు.జెడ్పీ చైర్పర్సన్ హెనీ క్రిస్టినా మాట్లాడుతూ గ్రామ స్థాయిలో వైఎస్సార్ క్లినిక్స్ ద్వారా 12 రకాల సేవలు అందుతాయని,పేద ప్రజలు ఈ అవకాశాన్ని సద్వినియోగించుకోవాలన్నారు.కార్యక్రమంలో గ్రామమ సర్పంచ్ పిల్లి రాధిక,ఎంపీడీఓ పి.శ్రీనివాసులు తహశీల్దార్ జి.నాంచారయ్య,మండల వైద్యాధికారి లక్ష్మీసుధ,ఉప సర్పంచ్ అవుతు కృష్ణారెడ్డి,మాజీ ఎంపీటీసీ భీమవరపు సంజీవరెడ్డి,అవుతు పోతిరెడ్డి,భీమవరపు శివకోటిరెడ్డి,వివిధ గ్రామాల సర్పంచ్‌లు,ఎంపీటీసీ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# పరిసరాలు పరిశుభ్రతగా ఉండేవిధంగా చూచుకోవాలి

**కొల్లిపర,అక్టోబరు 23 ప్రభాతవార్త:** ప్రతి ఒక్కరూ పరిసరాలు పరిశుభ్రత ఉండేవిధంగా చూచుకోవాలని ఎంపీడీఓ పి.శ్రీనివాసులు అన్నారు.మండల కేంద్రం కొల్లిపరలో ఎంపిడిఓ శ్రీనివాసులు,వైద్యాధికారులు గ్రామంలో ప్రజలకు మురుగునీటి నిల్వల గురించి అవగాహన కలిగించారు.ఈ సందర్భంగా శ్రీనివాసులు మాట్లాడుతూ మురుగునీరు నిల్వ ఉంటే మలేరియా..డెంగ్యూ లాంటి వ్యాధులు వచ్చే అవకాశం ఉందన్నారు.మండల వైద్యాధికారి లక్ష్మీసుధ మాట్లాడుతూ మురుగునీరు నిల్వ ఉంటే అక్కడ మడ్డి ఆయిల్‌గానీ తీసేసిన వంట నూనెను పిచికారీ చేయాలని,అప్పుడే దోమల లార్వాలను నిర్వీర్యం చేయవచ్చన్నారు.కార్యక్రమంలో ఆరోగ్య విస్తరణాధికారులు అందె బాలచంద్రమౌళి,రాజయ్య,కమ్యునిటీ హెల్త్ అధికారి స్వరూపరాణి తదితరులు పాల్గొన్నారు.

# విధుల్లో అలసత్వం వహించే అంగన్‌వాడీలపై కఠినచర్యలు

**కొల్లూరు,అక్టోబరు 23 ప్రభాతవార్త:** అంగన్‌వాడీ కేంద్రాలలోని లబ్ధిదారులైన గర్భవతులు,బాలింతలు పిల్లలకు పౌష్టికాహార పదార్థాలను సక్రమంగా అందించాలని అమృతలూరు ప్రాజెక్టు ఐసిడిఎస్ అధికారిని



విజయలక్ష్మి తెలిపారు.మండల పరిధిలోని తాడిగిరిపాడు అంగన్‌వాడీ కేంద్రాన్ని ఆమె ఆకస్మికంగా తనిఖీ చేసారు.ఈ సందర్భంగా సిడిపిఓ విజయలక్ష్మి మాట్లాడుతూ అంగన్‌వాడీ కేంద్రంలో మౌళిక సదుపాయాలు మెరుగుపర్చుకోవాలన్నారు.గ్రామంలోని ప్రజా ప్రతినిధులు గ్రామస్తుల ద్వారా నిధులు సేకరించి కేంద్రాన్ని అభివృద్ధి చేయాలన్నారు.కార్యక్రమంలో కొల్లూరు సెక్టార్ సూపర్‌వైజర్ విజయలక్ష్మి,అంగన్‌వాడీ కార్యకర్త ఝాన్సి,గర్భవతులు,బాలింతలు తదితరులు పాల్గొన్నారు.

# పేదరోగులకు డయాలసిస్ కేంద్రం ఎంతో ఉపయుక్తం

**గుంటూరు మెడికల్, అక్టోబర్ 22, ప్రభాతవార్త :** కిడ్ని వ్యాధుల చికిత్స ఖరీదవుతున్న నేటి రోజుల్లో వైద్యఖర్చులు వెచ్చించలేని నిరుపేదలకు గ్రాన్యూల్స్ ఇండియా సంస్థ నేతృత్వంలో సెయింట్ జోసెఫ్ హాస్పటల్లో డయాలసిస్ కేంద్రం ఏర్పాటు చేయడం పేదలకు ఎంతో ఉపయుక్తమని ఎల్.వి.ప్రసాద్ కంటి హాస్పటల్ వ్యవస్థాపకుడు డాక్టర్ జి.ఎన్.రావు పేర్కొన్నారు. ఆరోగ్య రంగానికి ప్రభుత్వ రంగం నుంచి నిధుల కేటాయింపు తగ్గిపోయాయన్నారు. పేదల ఆరోగ్య పరిరక్షణ గురించి ఆలోచించే స్వచ్ఛంధ సంస్థలు ముందుకు రావడం శుభపరిణామమన్నారు.డాక్టర్ చిగురుపాటి కృష్ణప్రసాద్ మాట్లాడుతూ తన తండ్రి డాక్టర్ చిగురుపాటి నాగేశ్వరరావు పేరుతో డయాలసిస్ కేంద్రం ఏర్పాటుచేశామన్నారు.గ్రాన్యూల్స్ ఇండియా లిమిటెడ్ డైరెక్టర్ చిగురుపాటి ఉమాదేవి,రోటరీ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ డెక్కన్ సంయుక్తంగా డయాలసిస్ కేంద్రం ఏర్పాటులో భాగసా్వములవ్వడం అభినందనీయమన్నారు.



# పాక్‌తో పోరుకు టీమిండియా రెడీ



## ఆనలుగురే జట్టులో కీలకం

**మెల్‌బోర్న్:** టి20 ప్రపంచకప్‌లో ఏజట్టు ఆడనట్లుగా సిరీస్‌లతో టీమిండియా బిజీగా గడిపింది. తుదిజట్టుపై పట్టుసాధించేందుకు అనేక మంది ప్లేయర్లను కూడా టీమిండియా ఆడించింది. చివరికి టి20 ప్రపంచకప్‌జట్టుపై ఒక అంచనాకు వచ్చింది. ఆస్ట్రేలియాలో జరిగే టి20 ప్రపంచకప్ కోసం ద్రావిడ్ పర్యవేక్షణలోని టీమిండియా ఈ ఏడాది తొలినాళ్లనుంచే సిద్ధం అవుతోంది. రవీంద్ర జడేజా, బుమ్రాలు గాయాలతో మెగా టోర్నీకి దూరంకావడం కొంత ఇబ్బందిపెట్టినా రిజర్వు బెంచ్ బలంగా ఉండటంతో ఆసమస్య పెద్దదికా కుండా నియంత్రించింది. జడేజాస్థానంలో అక్షర్ పటేల్ జట్టులోకి రాగా బుమ్రా స్థానంలో మహ్మద్ షమీ టి20 ప్రపంచకప్‌లోకి వచ్చాడు.

ఇక తన తొలిపోరును భారత్ ఆదివారం పాకిస్థాన్‌తో తలపడుతోంది. గత ఏడాది టి20లో పాక్‌చేతిలో ఓడిన భారత్‌ప్రతీకారంతో రగలిపోతోంది. అయితే టీమ్‌లో నలుగురు ప్లేయర్లు కీలకం కానున్నారు. మొదట సూర్యకుమార్‌యాదవ్ ప్రస్తుతం సూపర్‌ఫామ్‌లో ఉన్నాడు. మిడిల్ ఓవర్స్‌లో 200కిపైగాస్ట్రైకిరేట్‌తో బ్యాటింగ్‌చేయడం సూర్య స్పెషాలిటీ. టి20 ప్రపంచకప్‌లో సూర్యకుమార్‌పాత్ర చాలా ఎక్కువ ఉంటుంది. సూర్య తర్వాత దినేశ్‌కార్తీక్ టి20 ప్రపంచకప్‌లో ముఖ్య పాత్రపోషించే అవకాశం ఉంది. ఫినిషర్‌రోల్‌తో పాటు వికెట్‌కీపర్‌గా కార్తీక్ తుదిజట్టులో ఆడటం ఖాయం చివరిలో తక్కువ బంతుల్లో కీలకమైన పరుగులను రాబట్టడంలో దినేశ్‌కార్తీక్ సక్సెస్ అవుతున్నాడు. ఆతడి అనుభవంకూడా జట్టుకు అక్కరకు వస్తోంది.

జడేజా గాయంతో అనూహ్యంగా జట్టులోకి వచ్చిన అక్షర్‌పటేల్ ఆస్ట్రేలియాతోజరిగిన టి20 సిరీస్‌తో తనను తాను నిరూపించుకున్నాడు. ఆతడి బంతులను ఎదుర్కొనడం రైట్ హ్యాండర్స్‌కు సవాల్‌గా మారింది. టర్న్ వితౌట్ టర్న్‌తో బౌలింగ్ చేయడంలో అక్షర్‌దిట్ట. పవర్‌ప్లేతో పాటు డెత్ ఓవర్లలో కూడా బౌలింగ్‌చేయడం అక్షర్‌ప్రత్యేకత.

ఇక బుమ్రా లేకపోవడంతో జట్టులోకి వచ్చిన మహ్మదషమీ గురించి ప్రత్యేకించి చెప్పనవసరం లేదు. టి20 ప్రపంచకప్‌కి భారత్ జట్టు కెప్టెన్ రోహిత్‌శర్మ, వైస్‌గా కెఎల్‌రాహుల్, విరాట్‌కోహ్లీ, సూర్యకుమార్ యాదవ్, దీపక్‌హుడా, రిషబ్‌పంత్ కీపర్‌గా ఉంటాడు. దినేశ్‌కార్తీక్ రెండో కీపర్‌గా ఉంటే హార్థిక్ పాండ్య, రవిచంద్రన్ అశ్విన్, యుజ్వేంద్రచాహల్, అక్షర్‌పటేల్, భువనేశ్వర్ కుమార్, హర్షల్‌పటేల్, అర్షదీప్‌సింగ్, మహ్మద్ షమీలు జట్టుసభ్యులుగా ఉంటారు. భారత కాలమానంప్రకారం మధ్యాహ్నం 1.30 గంటలకు మ్యాచ్‌ప్రారంభం అవుతుంది. ఈ మ్యాచ్‌కు సంబంధించి టీమిండియా బ్యాటింగ్ బలంగా ఉంటే పాకిస్థాన్ బౌలింగ్ భయపెట్టేదిగా ఉంది. గాయంతో ఆసియాకప్‌కు దూరం అయిన షాహీన్ ఆఫ్రిది కోలుకుని మళ్లీ జట్టులోకి వచ్చాడు. పాకిస్థాన్ పేస్ త్రయం షాహీన్ ఆఫ్రిది, నసీంషా, హారిస్ రవూఫలు టీమిండియా బ్యాటింగ్‌కు సవాల్‌గా మారతారని అంచనా. కొత్త బంతితో ఆఫ్రిది నసీంలు చెలరేగే అవకాశం ఉంది. మిడిల్ ఓవర్లతోపాటు డెత్ ఓవర్లలో రవూఫ్ కీలకం అవుతున్నాడు. వీరిని ఎదుర్కొంటే టీమిండియా భారీ స్కోరు నమోదు చేయడం ఖాయం.



# ఆసీస్‌కు కివీస్ షాక్

## 89 పరుగుల తేడాతో ఆసీస్ జట్టు ఓటమి

**బ్రిస్బేన్:** టి20 ప్రపంచకప్‌లో డిఫెండింగ్ ఛాంపియన్ ఆస్ట్రేలియాక్ షాక్ తగిలింది. సూపర్12 తొలిమ్యాచ్ ఓటమి షాక్ ఇచ్చింది. అన్నివిభాగాల్లో రాణించిన న్యూజిలాండ్ 89 పరుగుల తేడాతో ఆస్ట్రేలియా జట్టుపై విజయం సాధించింది. తొలుత బ్యాటింగ్‌చేసిన కివీస్ జట్టు మూడు వికెట్ల నష్టానికి 200 పరుగులుచేయగా లక్ష్యఛేదనలో ఆసీస్ 17.1 ఓవర్లలో 111 పరుగులకే కుప్పకూలింది. గ్లెన్ మాక్స్‌వెల్ 28 టాప్‌స్కోరర్‌గా నిలిచాడు. ప్యాట్ కమిన్స్ 21, ఆరోన్‌ఫించ్‌మూడు, మిచెల్‌మార్ష్ 13, టిమ్‌డేవిడ్ 11, డేవిడ్ వార్నర్ ఐదు, మార్కస్ స్టొయినిస్ ఏడు, మిచెల్‌స్టార్క్ నాలుగుపరుగులుచేసారు. కివీస్‌బౌలర్లలో టిమ్‌సౌథీ మూడు, మిచెల్‌సాంట్నర్ మూడు,ట్రెంట్ బౌల్ట్ రెండు, ఐష్ సోధి, లాకీ ఫెర్గుసన్‌లు చెరో వికెట్‌తీసారు. ఈ విజయంతో కివీస్‌గ్రూప్‌వన్‌లో రెండు పాయింట్లతోమంచి నెట్ రన్‌రేట్‌సాధించింది. ఈమ్యాచ్‌లో కివీస్ బౌలర్లు చెలరేగిపోయారు. ఓపెనర్ ఫిన్ అలెన్ 16 బంతుల్లో ఐదుఫోర్లు మూడు సిక్స్‌లతో 42 పరుగులుచేసాడు. అలెన్ ఔట్ తర్వాత క్రీజులోకి వచ్చిన కెప్టెన్ విలియమ్సన్ 23తోకలిసి డేవిడ్‌కాన్వే 92 పరుగులుచేసారు. వీరిద్దరూ కలిసి 69 పరుగుల భాగస్వామ్యం తెచ్చారు. అయితే విలియమ్సన్‌తోపాటు గ్లెన్‌ఫిలిప్స్ 12 ఔట్ కావడంతో పరుగులవేగం తగ్గిందని భావించినా ఆల్‌రౌండర్ నీషమ్ 26 పరుగులకే నాటౌట్‌గా నిలిచాడు. 13 బంతుల్లో రెండు సిక్స్‌లు దూకుడుగా బ్యాటింగ్‌చేసాడు. దీనితో జట్టుస్కోరు 200 మార్క్‌ను తాకింది. ఆసీస్‌బౌలర్లలో హేజిల్‌వుడ్‌రెండు, జంపా ఒక వికెట్‌తీసారు.

# అఫ్ఘాన్‌పై ఇంగ్లండ్ ఘన విజయం

## ఐదు వికెట్ల తేడాతో అఫ్ఘాన్ ఓటమి



**పెర్త్:** టి20 ప్రపంచకప్‌లో భాగంగా పెర్త్‌లోజరిగిన సూపర్12 మ్యాచ్‌లో అఫ్ఘనిస్తాన్‌పై ఇంగ్లండ్ ఐదు వికెట్ల తేడాతో విజయం సాధించింది. టాస్‌గెలిచిన ఇంగ్లండ్ పీల్డింగ్ ఎంచుకుంది. బ్యాటింగ్‌కు దిగిన అఫ్ఘన్ ఆటగాళ్లు ఇంగ్లీష్ బౌలర్లను ఎదుర్కొ నడంలో ఇబ్బందిపడ్డారు. దీనితో 19.4 ఓవర్లలో 112పరుగులకు అఫ్ఘన్ ఆలౌట్ అయింది. ఓపెనర్లు హజ్రతుల్లా జజాయ్, రహ్మ నుల్లా గుర్బాజ్ తక్కువ పరుగులకే ఔట్ అయ్యారు. హజ్రతుల్లా జజాయ్ ఏడు పరుగులుచేయగా ఆతడిని స్టోక్స్ ఔట్‌చేసాడు. పది పరుగులుచేసిన రహ్మనుల్లా గుర్బాజ్ మార్క్‌వుడ్ బౌలింగ్‌లో పెవిలియన్‌చేరాడు. తర్వాత వచ్చిన ఇబ్రహీం జద్రాన్, ఉస్మాన్‌ఘనీ జట్టును ఆదుకునే యత్నంచేసారు. 32 బంతుల్లో ఒకసిక్స్ మూడుఫోర్లతో 32పరుగులుచేసిన జద్రాన్ సామ్‌కరన్‌బౌలింగ్‌లో మొయిన్ ఆలికి క్యాచౌట్ అయ్యాడు. తర్వాత వచ్చిన నజీబుల్లా జద్రాన్ 13పరుగులకే వెనుదిరిగాడు. కెప్టెన్ మహ్మద్‌నబీ కేవలం మూడుపరుగులేచేసి నిరాశపరిచాడు. ఉస్మాన్‌ఘనీ, అజ్మతుల్లా ఒమర్జాయ్‌తోకలిసి ఇన్నింగ్స్ చక్కబెట్టే ప్రయత్నంచేసాడు. వేగంగా ఆడేక్రమంలో ఒమర్జాయ్ ఎనిమిద ఇపరుగులకే ఔట్ అయ్యాడు. తర్వాత వచ్చిన రషీద్‌ఖాన్‌డక్‌ఔట్ అయ్యాడు. ముజీబ్ ఉర్ రెహమాన్‌కూడా డకౌట్ కావడంతో ఉస్మాన్‌ఘనీ మాత్రం కొనసాగాడు. 29 బంతుల్లో 30 పరుగులుచేసి సామ్‌కరన్ బౌలింగ్‌లో పెవిలియన్‌కు చేరాడు. తర్వాతవచ్చిన ఫారూకీ సామక్‌రన్‌కు బౌలింగ్‌లోనే క్యాచౌట్ అయ్యాడు. 113 పరుగుల లక్ష్యంతో బరిలోకి దిగిన ఇంగ్లండ్ 18.1 ఓవర్లలో లక్ష్యం ఛేదించింది. ఓపెనర్లు జోస్ బట్లర్ 18 పరుగులుచేసి ఔట్ కాగా మరో ఓపెనర్ హెల్స్19 పరుగులకు పెవిలియన్‌చేరాడు. డేవిడ్‌మలాన్ 18 పరుగులుచేయగా బెన్‌స్టోక్స్ రెండు పరుగులకే పెవిలియన్‌చేరాడు. బ్రూక్‌కూడా రెండుపరుగులకే ఔట్ అయ్యాడు. లివింగ్‌స్టోన్ మొయిన్ ఆలీతోకలిసి జట్టుకు విజయం అందించాడు.

# డెన్మార్క్ ఓపెన్‌లో ముగిసిన భారత్ పోరు



**ఓడెన్స్(డెన్మార్క్):** డెన్మార్క్ ఓపెన్ బ్యాడ్మింటన్ టోర్నీలో భారత్ పోరు ముగిసింది. పురుషుల సింగిల్స్ క్వార్టర్‌ఫైనల్‌లో కామన్‌వెల్త్‌గేమ్స్ స్వర్ణపతక విజేత లక్ష్యసేన్ జపాన్‌కు చెందిన కొడాయ్ నరవోకా చేతిలో 17:21, 12:21 తేడాతో వరుససెట్లతో ఓటమి పాలయ్యాడు. ఇక పురుషుల డబుల్స్ క్వార్టర్‌ఫైనల్‌లో చిరాగ్‌శెట్టి సాత్విక్ సాయిరాజ్‌రాంకీరెడ్డిజోడీ డిఫెండింగ్ వరల్డ్ ఛాంపియన్స్ మలేషియాకు చెందినారోన్ చియా సోవేయ్‌ఇక్ చేతిలో 16:21, 19:21 తేడాతో ఓటమి పాలయి టోర్నీనుంచి నిష్క్రమించారు.వీరి ఓటమితో ఈటోర్నీలో భారత్ పోరాటం ముగిసింది. టోర్నీలో భారత షట్లర్లు హెచ్‌ఎస్ ప్రణయ్, కిడాంబి శ్రీకాంత్, సైనా నెహ్వాల్‌ప్రిలిమినరీ దశలో ఓటమి పాలయ్యారు.

# టిమ్‌సౌథీ అరుదైన రికార్డు



**పెర్త్:** టి20 ప్రపంచకప్‌లో న్యూజిలాండ్ బౌలర్ టిమ్ సౌథీ అరుదైన రికార్డుసాధించాడు. అంతర్జాతీయ టి20ల్లో అత్యధిక వికెట్లు తీసిన బౌలర్‌గా సౌథీ రికార్డుసాధించాడు. మ్యాచ్‌లో డేవిడ్ వార్నర్ వికెట్‌తీసి సౌథీ ఈ ఘనత నమోదుచేసాడు. ఇప్పటివరకూ 101 మ్యాచ్‌లు ఆడి 123 వికెట్లు తీసాడు. అంతకులముందు టి20ల్లో బంగ్లాదేశ్ కెప్టెన్ షకీబ్ అల్‌హసన్ పేరిట ఉంది. షకీబ్ ఇప్పటివరకూ 104 మ్యాచ్‌ల్లో 122 వికెట్లు తీసాడు. ఈమ్యాచ్‌లో మొదట బ్యాటింగ్‌చేసిన కివీస్ 201 పరుగులుచేసింది. ఈమ్యాచ్‌లో మొదట బ్యాటింగ్‌చేసిన న్యూజిలాండ్ 201 పరుగులుచేసింది. ఓపెనర్ డేవిడ్‌కాన్వే 92 పరుగులుచేసి నాటౌట్‌గా నిలిచాడు. ఫిన్ అలెన్ 16 బంతుల్లో ఐదుఫోర్లు మూడుసిక్స్‌లుసాధించాడు. న్యూజిలాండ్‌నిర్ణీత 20 ఓవర్లలో మూడు వికెట్ల నష్టానికి 200 పరుగులుచేసింది. తర్వాత ఆసీస్‌పై టిమ్‌సౌథీ సాధించిన వికెట్లు ఆసీస్ బ్యాటర్లకు దడపుట్టించాయనడంలో సందేహంలేదు.

# చెన్నై, నాథ్‌ద్వారాలో జియో 5జి సేవలు

**చెన్నై, అక్టోబరు 22:** ప్రముఖ టెలికం కంపెనీ రిలయన్స్ జియో దేశంలోని మరో రెండు నగరాల్లో 5జి పైలట్ బీటా ట్రయల్ సేవలను ప్రారంభించింది. రాజస్థాన్‌లోని నథాద్వారాతో పాటు, చెన్నైలోనూ 5జి డేటా సేవలను శనివారం నుంచి అందులోకి తీసుకొచ్చినట్లు జియో చైర్మన్ ఆకాశ్ అంబానీ శనివారం తెలిపారు. అలాగే దేశంలో 5జి వైఫై సేవలను తొలి సారిగా నథా ద్వారా నుంచి ప్రారంభించారు. అంతకు ముందు ఇక్కడి శ్రీనాథ్‌జీ ఆలయాన్ని ఆయన సందర్శించారు. 5జితో కూడిన వైఫై సేవలను దేశంలో తొలిసారి నథాద్వారా నుంచి ప్రారంభి స్తున్నట్లు ఆకాశ్ అంబానీ తెలిపారు. ఇప్పటికే ఢిల్లీ, ముంబై, కోల్‌కతా, వారణాశిలో 5జి బీటా ట్రయల్స్ అందుబాటులోకి రాగా, శనివారం నుంచి చెన్నై, నథాద్వారాలో కూడా అందుబాటులోకి తీసుకొచ్చినట్లు తెలిపారు. త్వరలోనే దేశవ్యాప్తంగా జియో ట్రూ 5జి సేవలను ప్రారంభిస్తామని వెల్లడించారు. రిలయన్స్ జియో చైర్మన్‌గా బాధ్యతలు చేపట్టిన తర్వాత ఆ హోదాలో తొలి ప్రకటన ఇదే కావడం విశేషం. జియో 5జి సేవలను మరింత విస్తరించడానికి కంపెనీ, అధిక సామర్థ్యంతో 5జి మాసివ్ ఎంఐఎంఒ యాంటెనాలు, వివిధ ఫ్రీక్వెన్సీ బ్యాండ్‌లు, నోకియా బేస్ స్టేషన్లకు సపోర్ట్ ఇవ్వడానికి నోకియాతో ఒప్పందం చేసుకుంది. అలాగే దేశంలో రేడియో యాక్సెస్ నెట్‌వర్క్ విస్తరణ కోసం జియో, ఎరిక్సన్ కంపెనీతో కూడా ఒప్పందం కుదుర్చుకుంది.




# వొడాఫోన్ ఐడియాకు ఊరట

**ముంబై, అక్టోబరు 22:** రిలయన్స్ జియో ఆరంగేట్రం నుంచి వరుస కష్టనష్టాలను ఎదుర్కొని నిలబడేందుకు ప్రయత్నిస్తోంది టెలికం దిగ్గజం వొడాఫోన్ ఐడియా. వేల కోట్లు నష్టాలు వస్తున్నా వెనకడుగు వేయకుండా కంపెనీని నిలబెట్టుకునేందుకు చర్యలు చేపట్టింది. ఇందులో భాగంగా కేంద్ర ప్రభుత్వానికి చెల్లించాల్సిన బకాయిల భారాన్ని తగ్గించుకునేందుకు తాజాగా సెబి అనుమతించింది. 1.92 బిలియన్ డాలర్ల బకాయిల భారాన్ని తగ్గించుకునేందుకు అవకాశం కల్పించింది. కేంద్రానికి ఉన్న బకాయిలను ఈక్విటీగా మార్చుకునేందుకు కేపిటల్ మార్కెట్ రెగ్యులేటర్ ఆమోదం తెలిపినట్లు ప్రభుత్వ వర్గాలు వెల్లడించాయి. అప్పుల ఊబిలో కూరుకుపోయిన టెలికం కంపెనీల కోసం ఒక రెస్క్యూ ప్యాకేజీని గత సంవత్సరం భారత ప్రభుత్వం ఆమోదించింది. ఇది ప్రభుత్వానికి చెల్లించాల్సిన వాయిదా వేసిన సర్దుబాటు చేయబడిన స్థూల ఆదాయంపై వడ్డీని ఈక్విటీగా మార్చడానికి వీలు కల్పించింది. ఈ ప్యాకేజ్ దివాళా అంచున ఉన్న వొడాఫోన్ ఐడియా కంపెనీకి బెయిలౌట్‌గా భావించవచ్చు. కేంద్ర ప్రభుత్వం ఫైనాన్షియల్ ఇన్వెస్టర్‌గా రావాలన్న ప్రతిపాదనను సెబి ఆమోదం పొందింది. ఈ విషయం టెలికం మంత్రిత్వ శాఖకు తెలియజేయబడింది. ఈ కన్వర్షన్ తర్వాత వొడాఫోన్‌లో ప్రభుత్వ వాటా 30శాతం కంటే ఎక్కువగా ఉండనుంది. కంపెనీలో కేంద్ర ప్రభుత్వం అతిపెద్ద వాటాదారుగా అవతరించనుంది. కంపెనీ తిరిగి గాడిన పడిన తర్వాత ప్రభుత్వం తన వాటాలను విక్రయిస్తుందని ఒక అధికారి వెల్లడించారు. ప్రభుత్వ నిర్ణయానికి అనుమతి లభించడంతో వొడాఫోన్ ఐడియా ఇన్వెస్టర్లలో కొత్త ఉత్సాహం నెలకొంది. చాలా మంది రిటైలర్లు ఈ పెన్నీ స్టాక్‌లో భారీగా పెట్టుబడులు పెట్టారు. అయితే కంపెనీని కాపాడేందుకు కేంద్రం సహకరించడంతో వారి పెట్టుబడి విలువ రానున్న కాలంలో మరింత పెరుగుతుందని వారు భావిస్తున్నారు.



# ఫండ్స్‌కు రిటైల్ ఇన్వెస్టర్ల మద్దతు

**న్యూఢిల్లీ, అక్టోబరు 22:** మ్యూచువల్ ఫండ్స్ పథకా ల్లో సిస్టమ్యాటిక్ ఇన్వెస్ట్ మెంట్ ప్లాన్ (సిప్) రూపంలో పెట్టుబడులు పెట్టే విషయంలో రిటైల్ ఇన్వెస్టర్లు ఎంతో పరిణతి చూపిస్తున్నారు. ఇటీవలి కాలంలో మార్కెట్లలో అస్థిరతలతో సంబంధం లేకుండా ప్రతి నెలా నికర సిప్ పెట్టుబడులు క్రమంగా పెరుగుతూ ఉండడం దీన్నే సూచిస్తోంది. గత నాలుగు నెలలుగా నెలవారీ సిప్ పెట్టుబడుల రాక రూ.12వేల కోట్లకుపైనే నమోదవుతోంది. ఆగస్టులో సిప్ పెట్టుబడులు అత్యధికంగా రూ.12,693 కోట్లకు చేరాయి. ఒక నెలలో ఇదే గరిష్ట సిప్ పెట్టుబడులు ఇవి. ఈ యేడాది మే నెలకు రూ.12,286 కోట్లు, జూన్‌లో రూ.12,276 కోట్లు, జులైలో రూ.12,140 కోట్ల చొప్పున సిప్ ద్వారా మ్యూచువల్ ఫండ్స్ పథకాల్లో పెట్టుబడులు వచ్చాయి. ఈ యేడాది ఏప్రిల్‌లో వచ్చిన పెట్టుబడులు రూ.11,863 కోట్లుగా ఉన్నాయి. ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మొదటి ఐదు నెలల్లో సిప్ పెట్టుబడులు రూ.61,258 కోట్లకు చేరాయి. ఇక గత ఆర్థిక సంవత్సరం మొత్తం మీద సిప్ పెట్టుబడులు రూ.1.24 లక్షల కోట్లుగా ఉన్నాయి. సిప్ ద్వారా ప్రతి నెలా పెట్టుబడులు పెట్టడంవల్ల మార్కెట్ల ర్యాలీల్లో పాల్గొనొచ్చు. అదే సమయంలో మార్కెట్లలో కరెక్షన్ల సమయంలోనూ కొనుగోలుకు అవకాశం లభిస్తుంది. ఏకమొత్తంలో పెట్టుబడికి ఈ వెసులుబాటు ఉండదు. అందుకని సిప్ రూట్‌లో పెట్టుబడుల వల్ల దీర్ఘకాలంలో అస్థిరతలను సులభంగా అధిగమించి రాబడులు పొందేందుకు వీలుంటుంది. ఈ వెసులుబాటే సిప్‌కు ఆదరణ పెంచుతోంది. వేతన జీవులు ప్రతినెలా క్రమం తప్పకుండా సిప్ పెట్టుబడులకు ప్రాధాన్యం ఇస్తున్నారు. సిప్ అన్నది పొదుపు అలవాటును ప్రోత్సహిస్తుందని నిపుణులు చెబుతున్నారు. మొత్తం మ్యూచువల్ ఫండ్స్ సంస్థల నిర్వహణలోని సిప్ ఆస్తులు 2022 మార్చి చివరికి రూ.5.76 లక్షల కోట్లుగా ఉంటే, ఆగస్టు చివరికి రూ.6.4 లక్షల కోట్లకు వృద్ధి చెందాయి. వార్షికంగా సిప్ ఆస్తులు 30శాతం మేర పెరిగాయి. మ్యూచువల్ ఫండ్స్ సంస్థల నిర్వహణ ఆస్తుల వృద్ధి కంటే ఇది రెండు రెట్లు అధికంగా ఉంది. మ్యూచువల్ ఫండ్స్‌సంస్థల వద్ద నమోదైన మొత్తం సిప్ ఖాతాలు ఆగస్టు చివరికి 5.71 కోట్లుగా ఉన్నాయి. మ్యూచువల్ ఫండ్స్‌సంస్థలు ప్రధానంగా సిప్ పెట్టుబడులపైనే ఆధారపడి ఉన్నాయంటే అతిశయోక్తి కాదు. ఎందుకంటే 43 మ్యూచువల్ ఫండ్స్ సంస్థలు ఉమ్మడిగా ప్రస్తుత ఆర్థిక సంవత్సరం మొదటి ఐదు నెలల్లో రూ.64,935 కోట్ల ఈక్విటీ పెట్టుబడులను ఆకర్షించగా, ఇందులో రూ.61,258 కోట్లు సిప్ రూపంలో రావడం దీన్నే తెలియచేస్తోంది., వచ్చే 18-24 నెలల్లో సిప్ ద్వారా ప్రతినెలా వచ్చే పెట్టుబడులు 20 వేల కోట్ల రూపాయలకు చేరతాయని భావిస్తున్నట్లు మార్కెట్ నిపుణులు వెల్లడించారు.




# బిగాస్ నుండి డి15 ఎలక్ట్రిక్ స్కూటర్

**ముంబై, అక్టోబరు 22:** బిగాస్ నుంచి డి15 ఎలక్ట్రిక్‌స్కూటర్‌ను మార్కెట్లోకి తీసుకు వచ్చింది. సుదూర ప్రయాణానికి ఇది సరైనదిగా కంపెనీ చెబుతోంది. బిజి డి15 యొక్క ప్రతి భాగం 100శాతం భారతదేశం కోసం తయారు చేయబడింది. ఇది మా మొదటి ఇన్ సెగ్మెంట్ అని, 16 అంగుళాల పెద్దఅలాయ్ వీల్స్, 115 కిలోమీటర్ల రేంజ్, విశాలమైన 77 సెంటీ మీటర్ల సీట్, 20 బ్యాటరీ సేఫ్టీ ఫీచర్లు మరియు అదనపు కంఫర్ట్, సేఫ్టీ కొరకు ఇండస్ట్రీ లీడింగ్ గ్రౌండ్ క్లియరెన్స్‌తో పాటుగా, అదనంగా కోల్ ఓవర్ సెన్సార్, డిస్టెన్స్ టు ఎంప్టీ, సైడ్ స్టాండ్ సెన్సార్, లింప్ హోమ్ ఫీచర్‌లు వంటి ఈ స్కూటర్‌లో ఉన్నాయని కంపెనీ వెల్లడించింది.

# వాణిజ్యం

# అదానీ రూ.82 వేల కోట్ల రుణ సమీకరణ !

**న్యూఢిల్లీ, అక్టోబరు 22:** ఆసియా కుబేరుడు గౌతమ్ అదానీ నేతృత్వంలోని అదానీ గ్రూప్ వచ్చేయేడాది కాలంలో 10 బిలియన్ డాలర్ల కొత్త రుణాలు తీసుకునే యోచనలో ఉన్నట్లు తెలిసింది. ఇప్పటికే తీసుకున్న అప్పులను తిరిగి చెల్లించడంతో పాటు కొత్త ప్రాజెక్టులకు కావాల్సిన నిధులకు వీటిని ఉపయోగించుకోనున్నట్లు తెలుస్తోంది. విదేశీ కరెన్సీ రుణం, గ్రీన్‌బాండ్ల ద్వారా కొత్త రుణాలను సమీకరించనున్నట్లు విశ్వసనీయ వర్గాలను ఉటంకిస్తూ బ్లూమ్‌బర్గ్ తెలిపింది. 10 బిలియన్ డాలర్లలో 6 బిలియన్ డాలర్లకు ఇప్పటికే ఉన్న రుణాలను పునర్‌వ్యవస్థీకరించేందుకు అదానీ గ్రూప్ ఉపయోగించుకోనుంది. ఫలితంగా ప్రస్తుతం ఉన్న అధిక వడ్డీ రుణాలన్నీ తీరిపోతాయి. కొత్తగా తీసుకోబోయే రుణాలు తక్కువ వడ్డీరేటుకే సమకూర్చుకోనున్నట్లు సమాచారం. దీంతో సంస్థకు వాయిదాల చెల్లింపుల భారం తగ్గనుంది. మార్కెట్ పరిస్థితులకు అనుగుణంగా రుణ సమీకరణలో మార్పులు ఉండొచ్చని సమాచారం. మిగిలిన నాలుగు బిలియన్‌డాలర్లను కంపెనీ విస్తరణ, కొనుగోళ్లకు వినియోగించనున్నారు. సంస్థ ఇప్పటికే కొన్ని కంపె నీల నుంచి ఈక్విటీ పెట్టుబ డులు సమీకరణకు ఒప్పందం కుదుర్చుకొంది.

# సిఎల్ఎస్ఎస్ కస్టమర్ల సంఖ్య 3.13 లక్షలు




**ముంబై, అక్టోబరు 22:** క్రెడిట్ లింక్డ్ సబ్సిడీ స్కీమ్ (సిఎల్ఎస్ఎస్) వినియోగదార్ల సంఖ్య 3.13 లక్షలు దాటిందని గృహ రుణ రంగ సంస్థ హెచ్‌డిఎఫ్‌సి ప్రకటించింది. ప్రధాన మంత్రి అవాస యోజన (పిఎంఎవై) పథకం ప్రారంభమైన నాటి నుంచి ఇప్పటి వరకు సిఎల్ఎస్ఎస్ కస్టమర్లు 67వేల కోట్ల రూపాయల రుణాలను అందుకున్నట్లు సంస్థ ఎండి రేణు సూద్ కర్నాడ్ వెల్లడించారు. ప్రభుత్వం ఈ పథకం కింద సబ్సిడీ రూపంలో 48,250 కోట్ల రూపాయలు సమకూర్చింది. ఇందులో హెచ్‌డిఎఫ్‌సి కస్టమర్లు 15శాతానికిపైగా వాటాతో రూ.7,200 కోట్లు అందుకున్నారు. 92 శాతానికిపైగా కొత్త రుణ దరఖాస్తులు డిజిటల్ మార్గాల ద్వారా వచ్చాయి. మహమ్మారికి ముందు ఇది 20శాతం కంటే తక్కువగా ఉంది. గుజరాత్ నుంచి అత్యధిక వినియోగదార్లు ఉన్నారు. సిఎల్ఎస్ఎస్ కింద ఉత్తమ పనితీరు కనబర్చిన గృహ రుణ సంస్థగా అవార్డు పొందాం అని వివరించారు.

# రికార్డుస్థాయిలో బైక్‌లు, కార్ల విక్రయాలు !

**న్యూఢిల్లీ, అక్టోబరు 22:** దీపావళి సందర్భంగా జరుపుకునే ధనత్రయోదశికి బైక్‌లు, కార్ల విక్రయాలు రికార్డుస్థాయిలో జరుగుతాయని ఆటోమొబైల్ డీలర్లు అంచనా వేస్తున్నారు. కరోనా మహమ్మారి తగ్గిన తర్వాత కొనుగోళ్లు పూర్తిస్థాయిలో పుంజుకున్నాయి. గతేడాదితో పోలిస్తే ఈ పండుగ సీజన్‌లో రిటైల్‌విక్రయాల్లో కనీసం 40శాతం వృద్ధిని అంచనా వేస్తున్నట్లు ఫెడరేషన్ ఆఫ్ ఆటోమొబైల్ డీలర్స్ అసోసియేషన్ (ఎఫ్ఎడిఎ) ప్రెసిడెంట్ మనీష్ రాజ్ సింఘానియా తెలిపారు. పట్టణ, సెమీ అర్బన్, గ్రామీణ ప్రాంతాల నుంచి వస్తున్న బలమైన డిమాండ్‌తో ద్విచక్ర వాహన విభాగంలో అమ్మకాలు పెరిగాయని తెలిపారు. దేశవ్యాప్తంగా ఇప్పటి వరకు కస్టమర్ల నుంచి 7-8 లక్షల యూనిట్ల బుకింగ్‌లు వచ్చాయి. ఈ పండుగ సీజన్‌లో దాదాపు 2 లక్షల వాహనాల యూని ట్లు రిటైల్ అవుతాయని ఎఫ్ఎడిఎ అంచనా వేస్తున్నట్లు సింఘానియా తెలిపారు. దేశవ్యాప్తంగా ఆటో మొబైల్ రిటైల్ అమ్మకాలు సెప్టెంబర్‌లో 11 శాతం పెరిగాయి. ప్యాసింజర్ వాహనాల టోకు అమ్మకాలు యేడాది క్రితంతో పోలిస్తే గత యేడాది 92శాతం పెరిగి 3,07,389 యూనిట్లకు చేరుకున్నాయి.



Printed and Published by Gireesh Sanghi, CMD and Managing Editor on behalf of AGA Publications Ltd., and printed at Sy No.658/A , NH-5, Ankireddy Palem, Guntur Dist-522005. Ph:2355939, 2512322(0863), 9848812526. RNI No : APTEL / 2004 / 13725, Editor : *Damerla Sai Baba, Postal Licence/AP/Vj/GTR/57/08-10 *Responsible for selection of News under the PRBAct. Regd.: No.H/SD/337/12-14